విశాలాంధ్ర
చందావివరాలు

	విజయవాడలో	పోస్టుద్వారా
సంవత్సరానికి	రు. 44_00	రు. 58_00
6 నెలలకు	22_00	29_00
3 నెలలకు	11_25	14_50
నెలకు	3_75	5_00

దిన పత్రిక 12 పై; ఆదివారం సంచిక 15 పై.

VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

703407

సంపుటి 20 సంచిక 249
విజయవాడ 17-12-70 గురువారం
6 పేజీలు 12 పై.

కమల్ కాటుక
KAMAL PRODUCTS BOMBAY
కమల్ ప్రొడక్ట్స్

ప్రగతిశీల చర్యల అమలుకు రాజ్యాంగ సవరణ

రాజ్యసభలో శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానం

న్యూఢిల్లీ, డిసెంబరు 16

రాజభరణాల రద్దువంటి ప్రగతిశీల చర్యలు అమలు పరచేందుకు అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించగలమని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు రాజ్యసభలో చెప్పారు

సుప్రీంకోర్టు తీర్పుపై కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై చర్చ సందర్భంగా ముల్కా గోవిందరెడ్డి ప్రశ్నకు సమాధానం చెబుతూ పై విషయం చెప్పారు.

ప్రగతిశీల చర్యల అమలుకు రాజ్యాంగం అవరోధాలు కల్పిస్తున్నదృష్ట్యా దానిని సవరించ కూడదని శ్రీ ముల్కా గోవిందరెడ్డి అడిగారు.

ఏదీ శాశ్వతం కాదనీ కాలానుగుణ్యంగా మనం మారుతుండాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

మాజీ రాజాల గుర్తింపు రద్దు చెల్లనేరదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వం ఎప్పటికి ఒక నిర్ణయం తీసుకుంటుందన్న విషయాన్ని చెప్పలేనని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి తెలియజేశారు.

సావధాన తీర్మానంపై సిండికేట్ సభ్యుడు శ్రీ మహావీర్ త్యాగి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ప్రధాని పై విషయాన్ని తెలియజేశారు.

సుప్రీంకోర్టు తీర్పు సుదీర్ఘంగా వున్నదని, తీర్పు ప్రతి నేటి ఉదయం ప్రభుత్వానికి అందిందని ప్రధాని తెలియజేశారు. అందువేత కొంత నిర్ణయాన్ని తెలియజేయడం కష్టమని ప్రధాని అన్నారు.

శ్రీ మిశ్రా ఆరోపించిన విధంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రభుత్వానికి అవరోధంగా వున్నదనిగాని, లేక తీర్పు ప్రభుత్వానికి ఓటమి వంటిదనిగాని తాను భావించడం లేదని ప్రధాని అన్నారు.

దేశ పురోగతికి, సాంఘిక ఆర్థిక అసమానతలను తొలగించటానికి ప్రభుత్వం అమలు జరిపే ప్రతి ప్రగతిశీల చర్యను ప్రతిఘటించే [illegible] ప్రభుత్వం ముందుగానే పూహించిందని, [illegible] ప్రధాని ప్రకటించారు. తాము విజేతగా భావించుకుంటున్న ప్రతిపక్షసభ్యులు (సిండికేట్, జనసంఘ, స్వతంత్రపార్టీలు) తీర్పు [illegible] ఎందుకు [illegible] ఆశ్చర్యంగానుంటుందని అన్నారు.

తీర్పుకు సంబంధించిన అన్ని అంశాలను పరిశీలించి తరువాత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు.

[illegible] శ్రీ మిశ్రా [illegible] ప్రధాని [illegible] సభలో [illegible].

స్వాతంత్ర్య పోరాటంలో [illegible] ప్రజలు చేసిన త్యాగాలు మాజీ రాజాల వేసంతో [illegible] అన్నారు.

రాజ్యాంగం ఎవరికై ఉద్దేశించబడింది అన్నదే ప్రస్తుత ప్రశ్న అని అన్నారు.

దేశంలోని ప్రజల బీదరికాలను సుఖమయం చేయటానికి చట్టాలను రూపొందించటం జరిగిందని, ప్రభుత్వ యంత్రాంగం సక్రమంగా పనిచేయటానికి ఎలాగా రాజ్యాంగాన్ని రూపొందించటం జరిగిందని చెప్పారు.

రాజ్యాంగాన్ని, చట్టాన్ని మార్చవచ్చునని [illegible] తెలిపారు. [illegible] ప్రజల హక్కుల కోసం [illegible] చాలు.

సావధాన తీర్మానాన్ని పరిశీలించే విషయాన్ని గురించి సిండికేట్ సభ్యులు శ్రీయుతులు త్యాగి, యస్. ఎన్. మిశ్రా [illegible] అభ్యంతరాలను తెలియజేశారు. సిండికేట్, స్వతంత్ర, జనసంఘ సభ్యుల [illegible] తెలియజేయటంతో గందరగోళం [illegible] తీర్మానంపై చర్చ ప్రారంభమైంది.

హోం శాఖ సహాయమంత్రి శ్రీ ఆర్. ఎన్. మీర్ధా ఒక ప్రకటన చేస్తూ రాజభరణాల రద్దు [illegible]

(మిగతా 2 వ పేజీలో)

భవిష్యత్ కార్యక్రమం; ఢిల్లీలో వూహాగానాలు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

1972 కు ముందుగానే మధ్యంతర ఎన్నికలకు వెళ్ళక పోయినప్పటికీ, శ్రీమతి ఇందిరాగాంధి ప్రభుత్వం రాజభరణాల రద్దుకు అవసరమైన చట్టాన్ని రూపొందించ వచ్చునీ, దీనితో బాటు మరికొన్ని ప్రగతిశీల చర్యలను కూడా చేపట్ట వచ్చునని, సుప్రీం కోర్టు తీర్పు అనంతరం పరిణామాలను గూర్చి ఊహాగానాల్లో ఒక వర్గం భావిస్తున్నది.

మాజీ రాజాల కేసుపై సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఢిల్లీ రాజకీయ వర్గాలు అనేక రకాల ఊహాగానాలు చేస్తున్నాయి.

కొందరు మధ్యంతర ఎన్నికలు తప్పక జరగవచ్చుని భావిస్తున్నారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల ఏర్పడిన పరిణామాలు శ్రీమతి గాంధీని మధ్యంతర ఎన్నికలకు [illegible] వారి భావన. లేకపోయినట్లయితే కాంగ్రెసు పార్టీని, శ్రీమతి గాంధి ప్రభుత్వాన్ని మరో దెబ్బ తీయడానికి ప్రతిపక్షాలలోని అభివృద్ధి నిరోధక మితవాద పార్టీలకు అవకాశం లభించగలదని వారు భావిస్తున్నారు. అదిగాక మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసుకు మెజారిటీ లభిస్తే ఆ తరువాత సోషలిస్టు ప్రగతిశీల చర్యలతో ముందుకు సాగటానికి పూర్తి అవకాశం [illegible] భావిస్తున్నారు.

[illegible] కొత్త తీర్పు ప్రభుత్వానికి [illegible] కల్పించలేదు. ప్రస్తుత [illegible] ఏర్పడి [illegible] ఊహించింది. ప్రభుత్వ [illegible] అమలు జరపటానికి ఏ పథానం [illegible]. అదే విషయం [illegible] ఇస్తూనే వుంది.

[illegible] మాజీరాజాల ప్రత్యేక [illegible] రద్దుకు సంబంధించిన ప్రభుత్వ [illegible] ఏ చట్టానైనా [illegible] వుమోపేసంలో [illegible] అనే విషయమై [illegible] నిర్ణయం [illegible] వుంది.

మంత్రివర్గ సమావేశం వెంటనే జర [illegible] కోర్టుతీర్పు పూర్తి పాఠం [illegible] అందుకోవటం వల్ల ప్రభుత్వ న్యాయవాదులు తీర్పులోని అంశాలను [illegible] పరిశీలిస్తున్నందువలన [illegible] మంత్రివర్గ సమావేశం [illegible] సుప్రీంకోర్టు తీర్పువల్ల ఏర్పడిన పరిస్థితిని గూర్చి [illegible] వ్యవహారాల కమిటీ సమా

(మిగతా 2వ పేజీలో)

'సుప్రీంకోర్టు అనుచిత వ్యాఖ్య'

న్యూఢిల్లీ, డిసెంబరు 16

"కోర్టులైతే కొన్ని నిర్ణీత గంటల్లోనే పనిచేస్తాయి. కానీ ప్రభుత్వాలు అలా కాదు. అవి నిర్విరామంగా పని చేస్తాయి" అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు రాజ్యసభలో వ్యాఖ్యానించారు.

మాజీ రాజాల గుర్తింపు రద్దు ఉత్తర్వును 'అర్ధరాత్రి ఉత్తర్వు'గా సుప్రీంకోర్టు తీర్పులో ప్రస్తావించిన విషయాన్ని శ్రీ [illegible] నేడు రాజ్యసభలో ప్రస్తావించిన సందర్భంలో ప్రధాని పై విధంగా వ్యాఖ్యానించారు.

సుప్రీంకోర్టు లాంటి ఉన్నత స్థానంలోఉన్న వ్యక్తులు అలాంటి వ్యాఖ్యానాలు చేయడం సముచితం కాదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్ష ఫీజు రద్దు

కేరళ ప్రభుత్వ నిర్ణయం

తిరువనంతపురం, డిసెంబరు 16

ఈ సంవత్సరం నుంచి యస్. యస్. యల్. సి. పరీక్ష ఫీజును రద్దు చేయడానికి కేరళ ప్రభుత్వం నిర్ణయించింది.

పరీక్షఫీజును రద్దు చేయడం మూలంగా ప్రభుత్వం రు. 30 లక్షల నష్టపోతుందని కేరళ విద్యామంత్రి శ్రీ మహమ్మద్ కోయా నేడిక్కడ విలేకరులతో అన్నారు.

ఇప్పుడు ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్ష ఫీజును రద్దు చేయడంతో కేరళ విద్యార్థులందరికీ [illegible] పొందే అవకాశాలు లభించాయి. ఏవో కొన్ని స్పెషల్ ఫీజులు మాత్రం చెల్లించుకోవలసి వుంటుంది.

మున్సబ్ కోర్టుల అధికార పరిమితి హెచ్చింపుకై పరిశీలన

హైదరాబాదు, డిసెంబరు 16

మున్సబ్‌కోర్టుల విచారణకు సంబంధించి అధికార పరిమితిని 5 వేల రూపాయలనుండి 10వేల రూపాయలకు పెంచాలనే ప్రతిపాదన ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఈ విషయాన్ని నేటి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తెలియజేశారు.

కొవ్వూరు, తిరువతివంటి ముఖ్య పట్టణాలలో సబ్‌కోర్టులు ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్‌లు ప్రజలు డిమాండ్ చేస్తున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. అయితే ఎక్కువ సంఖ్యలో సబ్‌కోర్టులను తెరవటానికి హైకోర్టు సుముఖంగాలేదని తెలియ వచ్చింది.

రాజ్యాంగసవరణకై 21న ప్రదర్శనలు

ఎ. ఐ. టి. యు. సి. పిలుపు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

మాజీరాజాల గుర్తింపును రద్దుచేస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వును సుప్రీంకోర్టు కొట్టివేసినదృష్ట్యా, రాజ్యాంగాన్ని సవరించాలని డిమాండ్ చేస్తూ రాజధానిలో ఈ నెల 21 వ తేదీన పారిశ్రామిక కార్మికులు ప్రదర్శనలు జరపవలసిందిగా అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ నేడు పిలుపు నిచ్చింది.

ప్రగతిశీల చర్యల అమలుకు ఏమాత్రం అవరోధం కలగకుండా వుండేందుకుగాను రాజ్యాంగాన్ని సవరించుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధానికి మెమొరాండం కూడా సమర్పిస్తారని నేడు విడుదలచేసిన పత్రికా ప్రకటనలో ఎ. ఐ. టి. యు. సి. తెలియచేసింది.

ఈ ప్రదర్శనలో పాల్గొనవలసిందిగా ఇతర కార్మిక సంస్థలకు కూడా ఎ. ఐ. టి. యు. సి. విజ్ఞప్తి చేసింది.

మాజీ రాజాల గుర్తింపు రద్దు చేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సు చెల్లనేరదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు, రాజ్యాంగాన్ని తక్షణమే సవరించాల్సిన ఆవశ్యకతను మరో సారి రుజువు చేస్తున్నదని ఎ. ఐ. టి. యు. సి. వ్యాఖ్యానించింది.

ప్రస్తుతమున్న రాజ్యాంగం, ప్రత్యేక సౌకర్యాలుగల కొద్దిమంది ప్రయోజనాలను మాత్రమే కాపాడేదిగా వున్నదని, ఇందుకొరకై హక్కు అటువంటి ప్రాథమిక హక్కును గ్యారంటీలేదని ఎ. ఐ. టి. యు. సి. పేర్కొంది.

రాష్ట్రంలో ఉక్కు కొరత

ముఖ్యమంత్రి ఒప్పుకోలు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 16

ఆంధ్రప్రదేశ్‌లో ఇనుము, ఉక్కు సరఫరా పరిస్థితిని గూర్చి రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నదని నేడు శాసనసభలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ వర్ధ వేమయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఇనుము-ఉక్కు సరఫరాలో కొరత ఏర్పడిందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ సమస్యనుగూర్చి వివిధ స్థాయిలలో చర్చించటం జరిగిందని, దానిపై జాయింట్ ప్లాంట్ కమిటీ 7131 మెట్రిక్ టన్నుల ఇనుము, ఉక్కు సరఫరా చేయటానికి ప్రాధాన్యం ఇచ్చిందని ముఖ్యమంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు, ఇనుము సరఫరాల కొరతకు గల కారణాలను ఆయన వివరించారు.

1967 లో కేంద్ర ప్రభుత్వం ఉక్కుపై కంట్రోలును రద్దు పర్చిందని. రాష్ట్ర ప్రభుత్వానికి అవసరమైనపుడు కొంత కోటాను కేటాయించటం జరిగేదని ఆయన చెప్పారు. ఈ కోటా చాలా తక్కువగా వుండటమే గాక, వివిధ ప్రయోజనాల ఉక్కు వాడకం పెరగటంవల్ల ఆ యిచ్చిన కోటాను గూడ సక్రమంగా వినియోగించ లేకపోయినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. ఈ కారణాలన్నిటివల్లా రాష్ట్రంలో ఉక్కు కొరత ఏర్పడిందని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ [illegible] ఆంధ్రప్రదేశ్‌లో [illegible] వినియోగం [illegible] పెరుగుతున్నదని, [illegible] అనేకం ఏర్పాటు చేయటం [illegible] ఉక్కుకొరతగా [illegible] చేయాలని ఆయన సూచించారు.

రాష్ట్రసంక్షేమనిధి నిర్వహణపై ప్రభుత్వ విచారణ : శాసనసభలో మంత్రి హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, డిసెంబరు 16

ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి నిర్వహణలో అవకతవకలు ఉన్నాయని వివిధ వర్గాలనుండి వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదులు, విమర్శల దృష్ట్యా ఈ నిధి నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి విచారణ జరుపుతుందని హోంమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనసభలో ప్రకటించారు.

శ్రీయుతులు సి హెచ్. రాజేశ్వరరావు రత్నసభాపతి, ఆర్. సత్యనారాయణరాజు పాపిరెడ్డి, సి. వి. కె. రావు, మాణిక్యరావు, మరి పదిమంది ప్రతిపక్ష సభ్యులు నోటీసు ఇచ్చిన సావధాన తీర్మానానికి సమాధానం చెప్తూ హోంమంత్రి పై ప్రకటన చేశారు.

ఈ పద్ధతిలోనే ఈసంస్థ నిర్వహణ కొనసాగటం అనుమతించబడదని, ఒక ఐ.ఎ.ఎస్. అధికారిని ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధికి అధిపతిగా నియమించటం జరుగుతుందని హోంమంత్రి చెప్పారు.

ఈ సంస్థ పరిస్థితిని [illegible] కూడా అక్కడి [illegible] హోంమంత్రి చెప్పారు. కాబట్టి ఈ సంస్థ నిర్వహణను గూర్చి రాష్ట్ర దర్యాప్తు జరపడం అవసరమని ఆయన అన్నారు.

ఈ సంస్థపై విచారణ అనంతరం నిర్వహణలో అవకతవకలు, దుర్వినియోగం జరిగినా లేదా [illegible] బాధ్యులైన వ్యక్తులపై తీవ్ర చర్య తీసుకోవటం జరుగుతుందని హోంమంత్రి హామీ యిచ్చారు.

ఈ సంవత్సరంగా సావధాన తీర్మానంపై అంతకు ముందు ప్రతిపక్ష సభ్యులు ప్రసంగిస్తూ, ఆంధ్రప్రదేశ్ సంక్షేమనిధి గౌరవ కార్యదర్శి శ్రీ శాకూర్ వి. హరిప్రసాద్ పెద్ద మోసగాడని, ఆయన ప్రభుత్వాన్ని దోపిడీ చేస్తున్నారని విమర్శించారు.

శ్రీ హరిప్రసాద్ తాను లబ్ధిచేసుకోవటం కోసం జిల్లా అధికారులందర్నీ కూడా బాగా వినియోగించుకుంటున్నారని విమర్శించారు.

శ్రీ శాకూర్ వి. హరిప్రసాద్‌కు ఒక ముద్రణాలయం, ఐశ్వర్యబిల్డింగ్ ఏజన్సీ, ఒక పత్రిక ఉన్నాయి. ఇటువంటి 20 సంస్థలకు ఆయనే అధిపతిగా ఉంటున్నారు-అని సభ్యులు తెలిపారు. శ్రీ హరిప్రసాద్ హైదరాబాదు ప్రాంతం"ధర్మతేజ" అని ఒక సభ్యుడు వర్ణించారు.

ఇతర రాష్ట్రాలలో రాష్ట్ర ప్రభుత్వాలే లాటరీలను నిర్వహిస్తుండగా, మనరాష్ట్రంలో ఈ పెద్దమనిషి లాటరీలు నిర్వహించటానికి ప్రభుత్వం ఎందుకు అనుమతించిందని ఒక సభ్యుడు నిలదీసి ప్రశ్నించారు.

కాంగ్రెసువారిలో సభ్యులుగావున్నవారిలో కొందరు ఈ పెద్దమనిషిని ప్రత్యేకంగా అభిమానిస్తున్నారని ఒక సభ్యుడు విమర్శించారు.

[illegible] ప్రింటింగ్ ప్రెస్‌తోనే లాటరీ టిక్కెట్లను అచ్చువేయించుకొని ఈ పెద్ద మనిషి లక్షల [illegible] ఇంతకాలం

(మిగతా 2 వ పేజీలో

తెలంగాణా అభివృద్ధి ద్వారా రాష్ట్ర సమైక్యతా పరిరక్షణ

ప్రదేశ్ యువజన సమాఖ్య ఐదవ మహాసభ డిమాండ్: మూడువేల మందితో బ్రహ్మాండమయిన ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబరు 16

వెనుకబడిన ప్రాంతమైన తెలంగాణాకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రత్యేక శ్రద్ధతో ఆ ప్రాంతాన్ని అభివృద్ధిపరచి, తద్వారా ఆంధ్రప్రదేశ్ సమైక్యతను సంరక్షించాలని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండుచేస్తూ నేడిక్కడ ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య 5వ మహాసభ సుదీర్ఘ కరతాళధ్వనుల మధ్య ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

ప్రత్యేక తెలంగాణా ఆందోళన తన్ను విజయానికి కారణం ఇతర కాంగ్రెస్ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న పాలకవర్గం తప్పులు సంభవమేనని ఈ మహాసభ పేర్కొన్నది.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి సత్వరమే చర్యలు తీసుకుంటూ, తెలంగాణా విషయంలో ప్రత్యేకశ్రద్ధతో అధికారిక వనరులు కల్పించి అభివృద్ధిపరచి తద్వారా తెలుగు ప్రజల సమైక్యతను కాపాడాలని యీ మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

నల్గొండ జిల్లాకు చెందిన శ్రీ ప్రభాకర్, శ్రీ రఘునాథ్ హైదరాబాదుకు చెందిన శ్రీ గుజ్జు [illegible] తీర్మానాన్ని [illegible] చింది.

కార్యదర్శి నివేదిక ఆమోదం

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య 5వ మహాసభ శ్రీ కె. ప్రతాపరెడ్డి. ప్రవేశ పెట్టిన కార్యదర్శి నివేదికను సుదీర్ఘ చర్చల అనంతరం, దీర్ఘ కరతాళధ్వనుల మధ్య సభ ఆమోదించింది.

1971 ఆగస్టు నెలాఖరుకు సభ్యత్వము ఒక లక్ష రెండువేలకు పెంచాలని, వివిధ జిల్లాల వారిగా కోటాలు తీసుకొన్నారు.

కార్యదర్శి నివేదికపై వివిధ జిల్లాలకు చెందిన 35 మంది ప్రతినిధులు చర్చలో పాల్గొన్న తరువాత వారు చేసిన సూచనలను ఆమోదిస్తూ దర్శకు కార్యదర్శి జవాబిచ్చిన తరువాత ఏకగ్రీవముగా ఆమోదించింది.

చర్చలో పాల్గొన్న ప్రతినిధులు అభివృద్ధి నిరోధక శక్తుల ప్రాంతీయతత్వ, మతతత్వ శక్తుల ప్రమాదాన్ని నొక్కిచెప్పారు.

భావి కార్యక్రమం

నిరుద్యోగ సమస్యలకు వ్యతిరేకముగా విద్యార్థుల [illegible] దిశపై ఐక్యమైన ఉద్యమాలను నడపాలని, అందుకై కలసి వచ్చే అన్ని శక్తులను, వ్యక్తులను కలుపుకొని ముందుకు పోవాలని భావి కార్యక్రమం రూపొందించుకొంటున్నది.

రాజకీయ అవగాహన - పాఠశాలలు

[illegible] రాష్ట్ర పాఠశాల, 6 జిల్లా పాఠశాలలు, మే, జూన్ నెలలో జరపాలని కార్యక్రమం రూపొందించబడింది.

సేవాదళ ఆవశ్యకత

ఆర్. యస్. యస్., 'శామిరేశమిల్లాస్' లాంటి అభివృద్ధి నిరోధక, మతోన్మాద

(మిగతా2వ పేజీలో)

నూతన రాజ్యాంగ నిర్మాణ సభ ఏర్పాటుకై డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 16

ప్రగతిశీల చర్యల అమలుకు రాజ్యాంగాన్ని సవరించాలని అంటూ అవసరమైతే [illegible] సర్వసభ్య సమావేశంలో శ్రీయుతు [illegible] చేశారు.

రాజభరణాల రద్దు ఆర్డినెన్సును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై [illegible] చెల్లుతూ రాజ్యాంగాన్ని సవరించవలెనని [illegible] గుర్తుచేశారు.

సుప్రీంకోర్టు తీర్పు న్యాయ వ్యవస్థలో కొత్త సమస్యను, సంక్షోభాన్ని సృష్టించిందని వారు అభిప్రాయ పడ్డారు. రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు వున్నదని. నూతన రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేసే అవసరం లేదని శ్రీ ఆర్. డి. [illegible] అభిప్రాయ పడ్డారు.

పేద ప్రజానీకం నిమిత్తం తీసుకొనే చర్యలకు రాజ్యాంగం అడ్డంకిగా వున్నదని [illegible] సామాజిక పరివర్తనం అవసరమని శ్రీ సహానా అన్నారు.

రాజ్యాంగంలో మౌలికమైన మార్పులు చేయాలని [illegible] అన్నారు.

రాజభరణాల సమస్యను ప్రత్యేకంగా చర్చించేందుకు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం, సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని శ్రీయుతులు [illegible], [illegible] సహా [illegible] నేటి సమావేశానికి ప్రధాని హాజరుకాలేదు.

విదేశీ గుత్తసంస్థకు ముఖ్యమంత్రి కితాబు

హైదరాబాదు, డిసెంబరు 16

పొగాకు వ్యాపారంలో విదేశీ గుత్త సంస్థ అయిన ఐ. ఎల్. టి. డి. కంపెనీని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వెనకేసుకొచ్చి ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్‌పై దాడి చేశారు.

నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ పాటిబండ్ల గోపాల కృష్ణయ్య సావధాన తీర్మానంపై ముఖ్యమంత్రి సమాధానమిస్తూ పై విధంగా చేశారు.

గుత్తసంస్థ అయిన ఐ.ఎల్.టి.డి. కంపెనీ పొగాకు వ్యవసాయదారుల ప్రయోజనాలను కాపాడుతున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

కాంగ్రెస్ పి.ఎస్.పి. కార్యదర్శి [illegible] అయిన శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ విధంగా మాట్లాడటం [illegible] ఆశ్చర్యం కల్గించింది.

[illegible] ఎ. ఐ. సి. సి. అనేక తీర్మానాలను గావించిన విషయం వారికి తెలియనిదా?)

ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్‌పై ముఖ్యమంత్రి దాడి చేస్తూ "ఎస్. టి. సి. ఏ విధంగా పనిచేస్తున్నదో మాకు తెలుసు. ఇటీవలి సంవత్సరాలలో గుంటూరు జిల్లా లోని పొగాకు నిల్వలను కొనుగోలు చేయుటలో తన విధులను నిర్వర్తించటంలో ఎస్. టి. సి. విఫలమైందని చెప్పారు.

అంతకు ముందు తాను ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై శ్రీ పాటిబండ్ల గోపాల కృష్ణయ్య మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో పొగాకు వ్యాపారంలో ఈ గుత్త సంస్థవల్ల పెరుగుతున్న ప్రమాదాన్నిగురించి హెచ్చరించారు. ఈ గుత్తసంస్థ పెరుగుదలను నిరోధించి ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ను ఈ రంగంలో ప్రోత్సహించాలని ఆయన అన్నారు.

ధాన్యం, వడ్డీ వ్యాపారుల దోపిడీ

అరికట్టుటకు చర్యలు తీసుకోవాలని శాసనమండలిలో శ్రీ కృష్ణారావు విజ్ఞప్తి

హైదరాబాదు, డిసెంబరు 16

నాగు, వడ్డీ వ్యాపారం, ధాన్య వ్యాపారం రాష్ట్రంలో అన్ని ప్రాంతాలలో విస్తృతంగా జరుగుతున్నది. ఈ వ్యాపారులు ధాన్యం యిచ్చిన ఒకటి లేదా రెండు నెలల్లోనే రెట్టింపుగా ధాన్యాన్ని వడ్డీక్రింద తీసుకుంటున్నారు. ఈ వ్యాపారాన్ని వెంటనే ప్రభుత్వం అరికట్టాలని కమ్యూనిస్టు పక్ష నాయకులు శ్రీ వై. వి. కృష్ణారావు నేటి శాసన మండలి ప్రశ్నోత్తర సమయంలో అన్నారు.

నాగు, వడ్డీ వ్యాపారం భూస్వాములు అన్ని ప్రాంతాలలో విస్తృతంగా చేస్తున్న దృష్ట్యా ప్రభుత్వంతరఫున గ్రెయిన్ బ్యాంకులు ఏర్పాటుచేస్తే దానికి నష్టం ఎందువల్ల వస్తుందో సాకల్యంగా వివరించి మంచి ప్రాతిపదికపై [illegible] రాష్ట్రంలో వున్ననాగు, వడ్డీవ్యాపారం నిర్మూలించాలని శ్రీయుతులు బి. [illegible] ప్రధాన ప్రశ్నపై శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ అన్నారు.

ముఖ్యమంత్రి తరఫున వివాద శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు సమాధానమిస్తూ తమకు 15 జిల్లాలలోని సమాచారం వున్నదని. భూస్వాములు నాగు, వడ్డీ వ్యాపారాల [illegible] లేదని [illegible] గుంటూరు, ప్రకాశం, మహబూబ్‌నగర్, వరంగల్, [illegible] జిల్లాల [illegible] సేకరిస్తున్నామన్నారు.

నాగు వ్యాపారం చేయటానికి [illegible] లైసెన్సు [illegible] లైసెన్స్ [illegible].

విద్యుత్ వాడకం నిబంధనలపై ప్రశ్న

వ్యవసాయదారుల నుండి కనీస చార్జీలు తీసుకోకుండా, పెట్టుబడిపై 12½ శాతం గిట్టుబాటు ఇస్తే సంవత్సరాంతంలో రావాలనే విద్యుత్‌బోర్డు నిర్ణయాన్ని సవరించి ఇంకా కొంతకాలం ఎక్కువ సంవత్సరాలు పాటిస్తే 12½ శాతం గిట్టుబాటు అనే నిబంధనపై సడలింపుగా తొలగించవచ్చు. అలానే వివిధ లిఫ్టు ఇర్రిగేషన్లకు వేరు వేరు చార్జీలు, వివిధ ప్రాంతాలకు వేరు వేరుగా రూపొందించే అవకాశముందా? అన్న శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు విద్యుత్ శాఖమంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు 12½ శాతం గిట్టుబాటును సడలించే అవకాశం లేదని, విద్యుత్ బోర్డు అదనపు భారం వేసే ఉద్దేశం లేదని అగ్నిష్టే నష్టం వస్తుందని అన్నారు.

గిరిజన పంచాయితీలు

గ్రామ పంచాయతీల సర్పంచులుగా ఎన్నుకోబడటానికి తప్పనిసరిగా గిరిజనుల కొరకు వుండదని దీనిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి నేడు శాసనమండలిలో అన్నారు.

శ్రీమతి [illegible] ప్రశ్నకు సమాధానమిస్తూ గిరిజన గ్రామ పంచాయితీలకు ఆ గ్రామ పంచాయితీ సభ్యులు సర్పంచును ఎన్నుకోవాలని 1964 సంవత్సరపు పంచాయితీ చట్టంలో వున్నది అయితే అటువంటి గిరిజన పంచాయితీలు, గిరిజనేతరులు ఎక్కువగా వున్నందువల్ల సర్పంచ్‌గా గిరిజనులు ఎన్నిక కావటం లేదని మంత్రి అన్నారు.

మున్సిపల్ టీచర్ల 'కోర్కెల దినం'

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, డిసెంబరు 15

మున్సిపాలిటీలకు విద్యా గ్రాంటును పూర్తిగా ప్రభుత్వమే ఇవ్వాలని, ఆడిటర్ గ్రాంట్లను వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని మొత్తం 8 కోర్కెల సాధనకై రాష్ట్ర వ్యాపితంగా ప్రదేశ్ టీచర్స్ యూనియన్, ప్రదేశ్ ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ (రిజిష్టర్డు) సంయుక్తంగా ఇచ్చిన పిలుపు ననుసరించి ఈ రోజు సాయంత్రం పట్టణంలోని సెకండరీ, ఎలిమెంటరీ టీచర్స్ 'కోర్కెల దినం' జరిపారు.

ఈరోజు 'ఉపాధ్యాయుల కోర్కెల దినం' అనే బ్యాడ్జీలు ధరించి పాఠశాలలకు హాజరయ్యారు.

సాయంత్రం గాంధీజీ మున్సిపల్ హైస్కూలు నుండి ఉపాధ్యాయుల ప్రదర్శన జరిగింది.

ప్రదర్శనలో అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

తమ కోర్కెల నినాదాలుగల ప్లేకార్డులు చేబూని నినాదాలు ఇస్తూ ప్రదర్శన మున్సిపల్ ఆఫీసుకు చేరింది.

మున్సిపల్ ఆఫీసు ఆవరణలో జరిగిన సభకు సిటీ టీచర్స్ గిల్డు అధ్యక్షులు శ్రీ కె. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

సిటీటీచర్స్‌గిల్డు కార్యదర్శి శ్రీ ఎస్. వెంకట్రామయ్య, ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ తరపున శ్రీ కొడాలి ఆదిశేషయ్య ఉపాధ్యాయుల కోర్కెలను వివరిస్తూ ప్రసంగించారు.

నగర మున్సిపల్ కౌన్సిలర్ శ్రీ తంసాని వెంకటరత్నం ఉపాధ్యాయుల కోర్కెలను బలపరుస్తూ మాట్లాడారు. మున్సిపల్ ఇన్‌చార్జి కార్యదర్శి శ్రీ సి. సాంబశివరావు, ఆఫీసు మేనేజరు శ్రీ చిన్నస్వామి మున్సిపాలిటీ ఆర్థిక పరిస్థితి, ప్రభుత్వంనుండి రావాల్సిన గ్రాంటు, తదితర విషయాలను తెలియచేశారు.

తరువాత ఉపాధ్యాయసంఘాల తరపున కోర్కెల పత్రాన్ని మున్సిపల్ ఇన్‌చార్జి స్పెషలాఫీసరు వైస్ చైర్మనులకు అందజేశారు.

ఏలూరులో

ఏలూరు, డిసెంబరు 15

ఉపాధ్యాయుల కోర్కెల దినం సందర్భంగా స్థానిక ఉపాధ్యాయులు రెండు వందల మంది పైగా శ్రీ టి. సూర్యనారాయణమూర్తి, శ్రీ డి. నారాయణమూర్తి, [illegible] మున్సిపల్ ఆఫీసులో మెమోరాండాన్ని సమర్పించారు.

గాంధీ జాతీయ విద్యాలయం వరకు ఊరేగింపు జరిపి, అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీ బి. సుందర్ సభకు అధ్యక్షత వహించారు. ప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ బి. వి. సుబ్బయ్య మాట్లాడుతూ కోర్కెల దినం ప్రాముఖ్యతను వివరించారు.

పట్టణ టీచర్సు గిల్డు అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ గుంటూరు సూర్యనారాయణమూర్తి శ్రీ నోరి రామశర్మ స్థానిక ఉపాధ్యాయుల సమస్యలను గూర్చి ప్రసంగించారు.

శ్రీ కృష్ణావతారం, శ్రీ అత్తలూరి సర్వేశ్వరరావు, శ్రీ డి. కామేశ్వరరావు శ్రీ పి. శ్రీరామమూర్తి ఉపాధ్యాయుల కోర్కెలను బలపరుస్తూ మాట్లాడారు. వైస్ ఛైర్మన్ ప్రసంగిస్తూ ఉపాధ్యాయుల డిమాండ్లను పూర్తిగా బలపరుస్తూ కౌన్సిల్ తీర్మానం చేయగలదని, తమకు సాధ్యమైన సహాయం చేయగలమని హామీ యిచ్చారు.

కోర్కెల సాధనకు పట్టణ ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎ. భాస్కరరావు తీర్మానాన్ని ప్రతిపాదించగా, సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. ప్రెసిడెంట్ వందన సమర్పణతో సభ ముగిసింది

సరిహద్దు వివాదంపై ముఖ్యమంత్రుల సమావేశం

న్యూఢిల్లీ, డిసెంబరు 15

సరిహద్దు వివాదంపై ఆ రెండు రాష్ట్రాల మధ్య ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని రూపొందించేందుకు మైసూరు - మహారాష్ట్ర కేరళ ముఖ్యమంత్రుల సమావేశాన్ని ఏర్పాటు చేయవలసిందిగా నేడు పార్లమెంటులో సి.పి.ఎం. సభ్యులు శ్రీ ముల్కా గోవిందరెడ్డి ప్రధాన మంత్రిని కోరారు.

సరిహద్దు సమస్యపై కేంద్రం మహాజన్ కమీషన్ నివేదికను అమలు పరచకపోవడం వలన అనేక విధాల ఇబ్బందులు జరిగాయని శ్రీ రెడ్డి అన్నారు. మన రాష్ట్రం ఒత్తిడికి కేంద్రం లొంగరాదన్నారు.

ప్రాంతీయ భాషల్లో బోధన

నాల్గవ పంచవర్ష ప్రణాళిక ముగిసేనాటికి అనేక యూనివర్సిటీలు బోధనాభాషగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టడం జరుగుతుందని రాజ్యసభలో విద్యాశాఖ మంత్రి శ్రీ రావు తెలియజేశారు.

నావల్‌కిశోర్ ప్రశ్నకు సమాధానమిస్తూ వివిధ అంగాలపై ప్రాంతీయ భాషలో అవసరమైన పుస్తకాలు నాల్గవ ప్రణాళిక ముగిసేనాటికి లభిస్తాయని శ్రీ రావు తెలియజేశారు.

శాసన సభ వాయిదా

నాగపూర్, డిసెంబరు 15

తీవ్రమైన గందరగోళ పరిస్థితుల మధ్య మహారాష్ట్ర శాసన సభను స్పీకర్ రేపు ఉదయానికి వాయిదా వేశారు.

మహారాష్ట్ర - మైసూరు సరిహద్దు వివాదంపై ప్రభుత్వ, ప్రతిపక్ష సభ్యులు ఆమోదయోగ్యమైన తీర్మానాన్ని రూపొందించేందుకు వీలుగా సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

ఎయిర్ ఇండియా, ఎయిర్ లైన్సు సిబ్బంది సమ్మె

బొంబాయి, డిసెంబరు 15

ఎయిర్ ఇండియా, ఇండియన్ ఎయిర్ లైన్సు సిబ్బంది నేటి అర్ధరాత్రినుండి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

విమానాలను భారత వైమానిక దళానికి చెందిన పైలెట్లు నడుపుతున్నందుకు నిరసనగా సమ్మెను ప్రారంభించారు.

రెండు కార్పొరేషన్ల ఉద్యోగులకు చెందిన 7 యూనియన్లు సమ్మెకు పిలుపు ఇచ్చాయి.

సమ్మెను విరమింపజేయటానికి ఎయిర్ ఇండియా ఛైర్మన్ శ్రీ జె. ఆర్. డి. టాటా చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

పైలెట్ల ఆందోళన కొనసాగుతున్నప్పటికీ భారత వైమానిక దళానికి చెందిన పైలెట్ల సహకారంతో ఇండియన్ ఎయిర్‌లైన్సు నేడు అనేక విమాన సర్వీసులను నిర్వహించింది

సత్తెనపల్లి జూనియర్ కళాశాల విద్యార్థుల సమ్మె

సత్తెనపల్లి, డిసెంబరు 15

సత్తెనపల్లి జూనియర్ కళాశాల విద్యార్థులు నేటి నుండి సమ్మె ప్రారంభించారు. జూలై నుండి కళాశాలలో ఫిజిక్స్, కెమిస్ట్రీ లెక్చరర్లు లేనందుకు తమ నిరసన తెలుపుతూ విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

విద్యార్థులు ఈరోజు ఉదయం పట్టణంలో ప్రదర్శన జరిపారు. కళాశాలగేటు వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడింది.

కళాశాలలో లెక్చరర్లు వసతులు సరిగాలేవు. అంతేగాక విద్యార్థులు కూర్చొనటానికి సరైన వసతి లేదు.

కళాశాలలో 440 మంది విద్యార్థులు వున్నారు. తమ సమస్యలను తెల్పుతూ, వెంటనే పరిష్కరించాలని కోరుతూ విద్యార్థులు ముఖ్యమంత్రికి, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యకు టెలిగ్రాములు యిచ్చారు.

పట్టణంలో క్రొత్తగా నెలకొల్పబడిన కాలేజీ కళాశాలపట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి ప్రజలు తీవ్ర అసంతృప్తిని ప్రకటించుచున్నారు

ప్రధానికి మైసూరు ముఖ్యమంత్రి లేఖ

బెంగుళూరు, డిసెంబరు 15

మైసూరు-మహారాష్ట్ర, మైసూరు-కేరళ సరిహద్దు వివాదానికి సంబంధించి ఇదివరకు ఇచ్చిన వాగ్దానానికి వ్యతిరేకంగా ఎలాంటి చర్యలూ తీసుకోవద్దని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీకి మైసూర్ ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్ర పాటిల్ నేడు ఒక ఉత్తరం వ్రాసినట్లు తెలిసింది.

మహాజన్ కమీషన్ నివేదికను అమలు పరిచే [illegible] నడిస్తే కేంద్రం యిచ్చిన వాగ్దానం, చెప్పినమాటల్లో మైసూరు ప్రజలకు నమ్మకం పోతుందని ఆయన అన్నారు.

తాము పార్లమెంటు సర్వాధికారాన్ని ప్రశ్నించడంలేదన్న విషయాన్ని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

టెండరు నోటీసు

ఈ క్రింది ఐటమ్ముల సప్లయికై ఎ. పి. యస్. ఆర్. టి. సి. టెండర్లు 1 నుండి 3 వరకు గల ఐటమ్ములకు పర్చేజ్ ఆఫీసరు (జనరల్) ఎ. పి. యస్. ఆర్. టి. సి. ముషీరాబాదు, హైదరాబాదు-20 వారిచే మిగిలిన ఐటమ్ములకు పర్చేజ్ ఆఫీసరు (స్పేర్సు) ఎ. పి. యస్. ఆర్. టి. సి. ముషీరాబాద్ హైదరాబాదు-20 వారిచే ఆ యా ఐటమ్ముల ఎదురుగా చూపబడిన తేదీలలో తీసుకొనబడును.

వరుస నెంబరు	వివరం	యూనిట్	సుమారు పరిమాణం	ముగింపు తేది
1.	బూంగు ఉన్నె వస్త్రం	మీటర్లు	19,000	19—1—1971
2.	కండక్టర్లకు తోలు సంచులు	నెంబర్లు	4,200	20—1—1971
3.	వెనుకభాగం కనబడే కాన్వెక్స్ తరహా అద్దము ఈ అద్దము చతురస్రాకారంలో ఉండి పెద్ద బాల్ సాకెట్ కదలిక కలిగి ఉండాలి	నెంబర్లు	1,800	21—1—1971
4.	కామెట్టు బస్‌లు దాని పరికరాలకు ఉపయోగించే ఎక్స్‌పాండర్ అడ్జస్టర్ యూనిట్లు	అందజేయబడు లిస్టు ప్రకారం		19—1—1971
5.	మోటార్ వైండ్‌స్క్రీన్ వైపర్ ఆరమ్స్. మరియు 24v బ్లేడులు	నెంబర్లు	800	20—1—1971
6.	మోటార్ వైండ్‌స్క్రీన్ వైపర్ ఆరమ్స్. మరియు 12 v బ్లేడులు	నెంబర్లు	540	21—1—1971

పూర్తి వివరాలతోవున్న బ్లాంకు టెండరు ఫారముల కొరకు ఒక్కొక్క ఐటమునకు రు. 5/- (అయిదు రూపాయలు) నగదుగాగాని లేదా మనియార్డరు ద్వారాగాని చెల్లించి నెంబరు 1 నుండి 3 వరకు గల ఐటమ్ములకు పర్చేజ్ ఆఫీసరు (జనరల్) వారినుండి మరియు యితర ఐటమ్ములకు పర్చేజ్ ఆఫీసరు (స్పేర్సు) వారినుండి టెండర్లు పొందవచ్చును. టెండరుదార్లు ఎర్నెస్టు మనీ క్రింది చీఫ్ అకౌంట్సు ఆఫీసరు, ఎ. పి. యస్. ఆర్. టి. సి. ముషీరాబాద్, హైదరాబాదు-20 వారికి రు. 1,000-00 నగదుగా గాని లేదా డిమాండ్ డ్రాఫ్టు ద్వారాగాని చెల్లించాలి. ఈ మొత్తము మరల తిరిగి యిచ్చివేయబడుతుంది. ఎర్నెస్టు మనీ డిపాజిట్ ఒక్కొక్క టెండరుకు జతపరచి పంపాలి అట్లు పంపకపోయినచో టెండర్లు అంగీకరించబడవు.

టెండర్లు పైన వివరిణాలలో తెలియపరచిన ఆ యా తేదీలలో గం|| 14-30 ని|| తీసుకొనబడి గం|| 15-00 లకు తెరువబడును.

జనరల్ మేనేజర్
ముషీరాబాద్,
హైదరాబాదు-20.

ఊహాగానాలు

(1 వ పేజీ తరువాయి)

వేళంగాని, కేంద్ర మంత్రివర్గ సమావేశం గాని నిన్ననే జరగాల్సివుంది. తీర్పుకు సంబంధించి పూర్తి వివరాలు అందగానే మంత్రి వర్గ సమావేశాన్ని ప్రధాని ఏర్పాటు చేస్తారు.

నాథ్‌పాయ్ బిల్లుకు ప్రాధాన్యత

రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులకు సంబంధించిన విభాగాన్ని సవరించటానికి పార్లమెంటుకు హక్కు పునరుద్ధరించవలెనని డిమాండ్ చేస్తూ శ్రీ నాథ్‌పాయ్ ప్రవేశపెట్టిన బిల్లుకు ఇప్పుడు ప్రాధాన్యం ఏర్పడిందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

ఆ బిల్లు ప్రస్తుతం లోకసభ ముందున్నది.

అర్జున్ అరోరా సూచన

కాంగ్రెస్ పార్టీలో వామపక్ష వర్గానికి చెందిన శ్రీ అర్జున్ అరోరా, శ్రీ నాథ్‌పాయ్ బిల్లును తక్షణం ఆమోదించాలని నిన్న సూచించారు.

రాజ్యాంగంలో ప్రాథమిక హక్కుల విభాగం నుండి ఆస్తికి సంబంధించిన క్లాజును వేరుచేసి రాజభరణాలను రద్దు చేసేందుకు వీలుకల్పించే శ్రీ నాథ్‌పాయ్ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశంలోనే ఆమోదించాలని ఆయన సూచించారు.

మెజారిటీ సమస్య:

లిమాయే బిల్లు

పై విధంగా నాథ్‌పాయి [illegible] ఇప్పుడు రాజ్యాంగ సవరణకు సభలో నిర్దిష్టమైన మెజారిటీ అవసరమౌతుంది.

ఇలా పూర్తిగా రాజ్యాంగాన్ని సవరించే బిల్లుకు అన్ని దశలలోను మూడింట రెండు వంతుల మెజారిటీవుండాలి అనే నిబంధనను సవరించవలెనని శ్రీ మధులిమాయే ప్రవేశపెట్టిన బిల్లు ఒకటి వుంది.

శ్రీ లిమాయే బిల్లును లోకసభ నియమించిన కమిటీ ఆమోదించింది.

ఓటింగ్ విధానాన్ని మార్చివేస్తూ బిల్లు చివరిదశలో మాత్రమే మూడింట రెండు వంతుల మెజారిటీ వుంటే సరిపోతుందని అంగీకరించడం జరిగింది.

ఈ కమిటీ సమావేశం నేడు జరగాల్సి వుంది. సమావేశంలో కమిటీ, నివేదికకు వచ్చిన సవరణలను పరిశీలిస్తున్నది. కమిటీ నివేదికను లోకసభ ఆమోదానికై ప్రవేశపెడతారు. బహుశా యిది యీ వారంలోనే జరగవచ్చు

లిమాయే తీర్మానం ?

ఇలా ఉండగా ప్రస్తుత పార్లమెంటు సమావేశం ఆఖరిరోజున లోకసభను రద్దు చేయాల్సిందిగాను 1971 మార్చి మొదటి వారంలో ఎన్నికలను ఉత్తర్వు చేయాలని రాష్ట్రపతికి సిఫార్సు చేయాల్సిందిగా కోరే ఒక తీర్మానానికి శ్రీ మధులిమాయే నోటీసు ఇచ్చినట్లు తెలియవచ్చింది.

ప్రస్తుత లోకసభ ప్రజాభిప్రాయానికి ప్రాతినిధ్యం వహించడంలేదని, అదీగాక మధ్యంతర ఎన్నికలు జరుగుతాయని బయట వస్తున్న పుకార్లు సభా కార్యకలాపాలపై దుష్ప్రభావాలు కల్గిస్తున్నాయని శ్రీ లిమాయే తన నోటీసులో పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ప్రస్తుత సమావేశకాలాన్ని పొడిగించైనా సరే సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలను చేపట్టాలని నిన్న లోక్‌సభలో మెజారిటీ సభ్యులు డిమాండ్ చేసిన విషయం పాఠకులకు విదితమే.

ఈనెల 18 వ తేదీన లోకసభ ప్రస్తుత సమావేశాలు ముగియవలసి ఉంది.

ప్రభుత్వానికి ఇందుకుకొంత సమయం కావాల్సివస్తే ఆ విధంగా తీసుకోవటం మంచిదని, ఎందుకంటే ప్రభుత్వం చేపట్టే ఏ చర్యకైనా ఇప్పుడు రాష్ట్రపతి ఉత్తర్వుకు సుప్రీంకోర్టులో పట్టిన గతే పట్టకుండా చూసుకోవాలని కొందరు సభ్యులు సూచించారు.

సంక్షేమ నిధి

(1 వ పేజీ తరువాయి)

గణించుకున్నారని సభ్యులు విమర్శించారు.

పత్రికలకు అడ్వర్టయిజ్‌మెంట్‌లు ఇవ్వటానికి తన స్వంత అడ్వర్టయిజ్‌మెంట్ ఏజన్సీద్వారా కమిషన్ల రూపంలో కూడా ఆయన చాలా డబ్బు సంపాదించారని సభ్యులు తెలిపారు.

శాసనమండలిలో

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధిపై సభ్యులు ఆరోపించినవిధంగా ఉన్నాయని దర్యాప్తులో వెల్లడైతే, ఆ సంక్షేమనిధి గౌరవ కార్యదర్శి పైన, ఇతర బాధ్యులపైన తక్షణమే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేటి శాసనమండలిలో స్వల్పవ్యవధి చర్చకు సమాధానమిస్తూ హోంమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు.

మంత్రి తమ సమాధానాన్ని కొనసాగిస్తూ ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ ఫండ్ (సంక్షేమ నిధి)ను ఒక ప్రైవేట్ వ్యక్తి చేతుల్లో వుంచకుండా [illegible] ఆఫీసును వేయాలని, వెల్ఫేర్ నిధిని ముఖ్యంగా కొన్ని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని నిర్వహించే సంస్థను ప్రభుత్వ అధీనంలోకి తెచ్చుకోవాలని మంత్రి మండలి అభిప్రాయపడిందని తెలిపారు. ప్రస్తుతం సంక్షేమ నిధి ఆడిట్ రిపోర్టులు సరిగా లేని కారణంగా లోకల్ ఫండ్ ఆడిట్‌ద్వారా పరిశీలన చేయించాలని మంత్రిమండలి నిర్ణయించింది. ప్రభుత్వ ఉద్యోగులే టిక్కెట్లు అమ్ముతున్నారన్న ఆరోపణపై విచారణ జరిపిస్తామని కూడా మంత్రి హామీ యిచ్చారు.

అంతకుముందు స్వల్పకాల చర్చను ప్రారంభిస్తూ, [illegible] టిక్కెట్లు ముద్రించటం జరుగుతున్నదని, ఒక్కొక్క సమయంలో అమ్ముడుగాక మిగిలిపోయిన టిక్కెట్లకు ప్రైజులు వస్తున్నాయని, ఆ ధనం ఎవరికి చేరుతున్నది? అమ్ముడుకాక మిగిలిపోయిన టిక్కెట్లు ఎవరి స్వాధీనంలో ఉంటాయి? ప్రస్తుత గౌరవ కార్యదర్శి పూర్వాపరాలు ఏమిటి? మిగిలిన అనేక సంస్థలకు, వ్యాపార ప్రకటనల సంస్థకూ ఆయనకూ గల సంబంధం ఏమిటి? అనే ఈ విషయాలపై అనేక పత్రికలు అనేక విధాలుగా వ్రాయడం జరిగింది. ఆ విషయాలపై ప్రభుత్వం విచారణ జరిపిందా అని జనసంఘ్ సభ్యుడు శ్రీ వి. రామారావు తీవ్రంగా ప్రశ్నించారు.

లక్షల కొద్ది రూపాయల టిక్కెట్లు ఇతర రాష్ట్రాలలో ఎందుకు ఇవ్వడం జరుగుతుంది? అందుకు బాధ్యులపై ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

[illegible] కాంగ్రెసు లీడర్ శ్రీ [illegible] మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ ఫండ్ లాటరీ టిక్కెట్లు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో అమ్మకం జరుగుతున్నదని; రాఫెల్ పంపకం ఆడిట్ చేయడానికి వెల్ఫేర్ [illegible] ఎంతో అవసరమని అన్నారు.

కేవలం రాఫెల్ [illegible] టిక్కెట్లు ఎందుకు మిగిలిపోవలసి వచ్చిందని ఆయన అన్నారు.

తర్వాత శ్రీ రోశయ్య, నాగభూషణం, రాజగోపాల ప్రభృతులు కూడా చర్చలో పాల్గొన్నారు.

కలకత్తా, డిసెంబరు 16

హౌరా దగ్గర పోలీసు స్థావరం కేంద్రంపై నక్సలైట్లు దాడిచేసిన సందర్భంగా గతరాత్రి పోలీసులు కాల్పులు జరిపారు. కాల్పులలో ఎవరూ గాయపడలేదు.

సిండికేటుకు యుగల్ కిశోర్ రాజీనామా

రాజస్థాన్ సిండికేటు ప్రధాన కార్యదర్శి

జైపూర్, డిసెంబరు 15

జనసంఘ్, స్వతంత్ర పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని సిండికేట్ మహాసభ ఆమోదించిన తీర్మానానికి నిరసనగా రాజస్థాన్ సిండికేటు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ యుగల్‌కిశోర్ చతుర్వేది పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు.

జైపూర్‌లోనిపార్టీ ఆఫీసుకార్యకలాపాలు తనకు అసంతృప్తిగా వున్నందువల్ల ప్రధాన కార్యదర్శిపదవికి ఇంతకుముందే రాజీనామా పత్రం ఆయన సమర్పించారు.

సూరత్ జిల్లాలో 440 మంది కాంగ్రెస్‌లో చేరిక

సూరత్, డిసెంబరు 15

సూరత్ జిల్లాలో వెనుకబడిన జాతులకు చెందిన శాసన సభ్యులు శ్రీ షేర్‌సింగ్, యస్. బాపనతోసహా 440 మంది సిండికేట్ కార్యకర్తలు నేడు అధికార కాంగ్రెసులో చేరాయి.

నేడిక్కడ జరిగిన సూరత్ జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ సమావేశానికి సిండికేటుకు నిన్న రాజీనామా చేసిన జిల్లా పంచాయతీ అధ్యక్షులు శ్రీ జీనాభాయ్ దార్జి అధ్యక్షత వహించారు.

సూరత్‌జిల్లాలోని పార్లమెంటరీ నియోజక వర్గంనుండి శ్రీ మురార్జీ దేశాయ్, శాసనసభ నియోజకవర్గంనుండి గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్రదేశాయ్ ఎన్నికైన విషయం విశాలాంధ్ర పాఠకులకు విదితమే.

సిండికేట్ ప్రాథమిక సభ్యత్వానికి జస్వంత్ మెహతా రాజీనామా

అహమ్మదాబాద్, డిసెంబరు 16

గుజరాత్ మాజీ ఆర్థిక మంత్రి జస్వంత్ మెహతా నేడుసిండికేట్ ప్రాథమికసభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ఈ విషయాన్ని పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

రాజకీయ స్వాతంత్ర్యాన్ని కాపాడటానికే తాను సిండికేటుకు రాజీనామా యిస్తున్నానని అన్నారు.

ప్రస్తుతం తన సహచరులు కోరినట్లుగా ఇండిపెండెంటుగా వ్యవహరిస్తానని అన్నారు.

శ్రీ మనూభాయ్ షా తొలగింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 16

కేంద్ర వాణిజ్య శాఖ మాజీ మంత్రి శ్రీ మనూభాయ్ షాను సిండికేటు ప్రాథమిక సభ్యత్వం నుండి 6 సంవత్సరాలపాటు పార్టీ అధ్యక్షులు శ్రీ నిజలింగప్ప తొలగించినట్లు ప్రధాన కార్యదర్శి మిశ్రా నేటి రాత్రి ప్రకటించారు.

హిందూ మహాసముద్రంలో అమెరికా, బ్రిటన్‌ల కేంద్రం

—బి.బి.సి. ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 16

బ్రిటన్. అమెరికా దేశాలు సంయుక్తంగా త్వరలోనే హిందూ మహాసముద్రంలో ఒక వార్తా ప్రసార కేంద్రాన్ని నెలకొల్ప బోతున్నాయని బి. బి. సి. ప్రకటించింది

హిందూ మహాసముద్రంలో డీగో గార్సియా దీవిలో ఆ ఉభయ దేశాలు వార్తా ప్రసార కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నాయి. మూడేళ్ళలోనే వార్తా ప్రసార కేంద్ర నిర్మాణం పూర్తి అవుతుంది. ఈ కేంద్రం ఏర్పాటయ్యే స్థలం భారతదేశానికి 1000 మైళ్ళ దూరంలో ఉంటుంది.

హిందూ మహాసముద్రంలో సోవియట్ యూనియన్ స్థావరాలు నెలకొల్పుతున్నదని మన దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులు, అమెరికా ఏజంట్లు గోలపెట్టిన విషయం పాఠకులకు విదితమే

బెంగాల్లో ఎన్నికల సర్దుబాట్లు

8 పార్టీల నిర్ణయం

కలకత్తా, డిసెంబరు 16

కాంగ్రెసు పార్టీతో ఎన్నికల పొత్తుగాని, సర్దుబాట్లుగాని చేసుకోకూడదని పశ్చిమ బెంగాల్ 8 పార్టీల ఐక్యసంఘటన నిన్న నిర్ణయించింది.

8 పార్టీల ప్రతినిధి, ఫార్వర్డ్‌బ్లాక్ కార్యదర్శి నిర్మల్‌బోస పత్రికలవారితో మాట్లాడుతూ కాంగ్రెస్, సిండికేట్, మార్క్సిస్టులు, అభివృద్ధి నిరోధక పార్టీలతో పోరాడాలని 8 పార్టీలు ఏకగ్రీవంగా నిర్ణయించాయని ఆయన అన్నారు.

బంద్‌కు సన్నాహాలు

ప్రస్తుతం సమ్మెచేస్తున్న 30000 మంది జ్యూట్ కార్మికులకు సంఘీభావంగా పశ్చిమ బెంగాల్ అంతటా ఒక రోజు సార్వత్రిక సమ్మె, హర్తాళ్ జరపాలని జ్యూట్ పరిశ్రమలోని కార్మిక సంస్థలు సన్నాహాలు చేస్తున్నాయి.

సి. ఐ. టి. యు ప్రధాన కార్యదర్శి మనోరంజన్‌రాయ్ ఒక ప్రకటన చేస్తూ బెంగాల్ బంద్ పిలుపును బలపరిచారు.

పంజాబు మంత్రి ప్రకటనపై కేంద్ర ప్రభుత్వం పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబరు 16

వచ్చే జనాభా లెక్కల సేకరణలో తన మాతృభాష హిందీ అని చెప్పిన వ్యక్తి 6 నెలల జైలులో వుండవలసి ఉంటుందని పంజాబు డిప్యూటీ మంత్రి చేసిన ప్రకటన ఎంతవరకు నిజమో పంజాబ్ ప్రభుత్వం నుండి తెలుసుకోవలసివుందని నేడు లోక్‌సభలో శ్రీ రామ్‌గోపాల్ షల్వాలే ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిస్తూ హోంశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ తెలియచేశారు.

పంజాబు డిప్యూటీ మంత్రి ప్రకటించినట్లు పత్రికలలో వచ్చిన వార్తను ప్రస్తావిస్తూ శ్రీ షల్వాలే పంపిన వర్తమానం ప్రధానికి అందిందని శ్రీ పంత్ చెప్పారు.

ప్రతి వ్యక్తికి తన మాతృభాషను ప్రకటించుకునే హక్కువుంది. ఈ విషయంలో ఎవరూ జోక్యం చేసుకునే ప్రశ్న లేదని శ్రీ పంత్ ప్రకటించారు.

ఇద్దరు నక్సలైట్లు అరెస్టు

వరంగల్, డిసెంబరు 16

శ్రీ సాంబమూర్తి అనే పేరుగల నక్సలైట్‌ను హనుమకొండ వద్దను, మధ్యప్రదేశ్‌కు చెందిన మరో నక్సలైట్‌ను కరీంనగర్ జిల్లా కొత్తపల్లి వద్దను ఈ నెల 6 వ తేదీన పోలీసులు అరెస్టు చేశారు.

ప్రస్తుతం ఆ ఇద్దరినీ పెద్దపల్లి పోలీసు స్టేషన్‌లో ఉంచారు.

వరంగల్ జిల్లాలో కమ్యూనిస్టు కార్యకర్తల అరెస్టు

విడుదలకు గోపాలరావు డిమాండ్

వరంగల్, డిసెంబరు 16

వరంగల్ జిల్లా [illegible] తాలూకా వందిసంపుల గ్రామానికి చెందిన కమ్యూనిస్టు కార్యకర్తలు శ్రీయుతులు వెంకటేశ్వరరావు, వెంకటరెడ్డి, రమణారెడ్డి, శ్రీహరి, వేణునాయక్‌లను ఈనెల 12 వ తేదీన పోలీసులు అరెస్టుచేసి చిన్న కోర్టుముందు హాజరుపరచారు. తర్వాత వారిని వరంగల్ సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు పంపారు.

గత జూలై మాసంలో వందిసంపుల గ్రామంలో జరిగిన ఒక హత్యతో వీరికి సంబంధమున్నదన్న ఆరోపణతో వీరిని పోలీసులు అరెస్టు చేశారు.

పై కమ్యూనిస్టు కార్యకర్తలకు ఆ హత్యతో ఎలాంటి సంబంధం లేదని, కాబట్టి వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వరంగల్‌జిల్లా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి శ్రీ కొండపల్లి గోపాలరావు నేడొక ప్రకటన కావించారు.

రాజ్యాంగ సవరణ

(1 వ పేజీ తరువాయి)

బిల్లుకు లోకసభ ఆమోదం, తరువాత రాష్ట్రపతి ఉత్తర్వు, సుప్రీమ్ కోర్టు తీర్పు మొదలగు విషయాలను వివరించారు. సుప్రీమ్ కోర్టు తీర్పును పరిశీలించటానికి ప్రభుత్వానికి కొంతకాలం పడుతుందని చెప్పారు. రాజభరణాలను రద్దు చేయాలన్న విధానానికి ప్రభుత్వం కట్టుబడి వున్నదని అన్నారు.

రాజభరణాల రద్దు సమస్యపై సభలో రెండుసార్లు చర్చ జరగరాదన్నది శ్రీయుతులు త్యాగి, మిశ్రాల మొదటి అభ్యంతరం. సుప్రీమ్ కోర్టు తీర్పును పరిశీలించటానికి సభ్యులకు సమయం లేదని అందుచేత చర్చ జరగరాదన్నది వారిరెండవ అభ్యంతరం.

ఈ సందర్భంలో సభాధ్యక్షులు శ్రీ థిల్లన్ జోక్యం చేసుకొని సావధాన తీర్మానాన్ని అనుమతించాలా లేదా అనే విషయంలో [illegible] అన్నారు. తీర్పుపై ప్రభుత్వ వైఖరిని తెలుసుకోవాలని సభ్యులు అభిప్రాయపడుతున్నారని, అందుచేత సావధాన తీర్మానానికి అనుమతి యిచ్చానని చెప్పారు.

శ్రీ మిశ్రా, సభాపతి మధ్య కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది.

యస్. యస్. పి. సభ్యులు శ్రీ బి. మధుర్ హరి మాట్లాడుతూ ఒక విషయాన్ని సభలో ఎన్నిసార్లయినా చర్చించవచ్చునని అన్నారు. చిన్నకార్ల ప్రాజెక్టు విషయాన్ని సోదాహరణంగా పేర్కొన్నారు.

సావధానతీర్మానంపై కాంగ్రెసు సభ్యులు శ్రీ ఎ. జి. కులకర్ణి మాట్లాడుతూ మాజీ రాజులతో ఎలాంటి చర్చలు జరిపేది లేదని ప్రభుత్వం హామీ యివ్వాలని అన్నారు.

సభ్యుల సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని శ్రీ మిర్ధా తెలియజేశారు.

ఆస్తి హక్కును ప్రభుత్వం వ్యతిరేకం కాదని, అయితే సామాజిక లక్ష్యాలకు అనుగుణంగా ఆస్తిపై కొంత పరిమితి వుండాలని భావిస్తున్నామని చెప్పారు.

సిండికేటు నాయకులు శ్రీ యస్. యస్. మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వం ఓటమిని సగౌరవంగా అంగీకరిస్తుందా అని ప్రశ్నించగా కాంగ్రెసు సభ్యులు తీవ్రంగా అభ్యంతరం తెలియచేశారు. మాజీరాజులు దేశానికి గణనీయమైన సేవ చేశారని శ్రీ మిశ్రా అనగానే కాంగ్రెసు, వామపక్ష పార్టీల సభ్యులు సిగ్గు సిగ్గు అని కేకలు వేశారు.

మాజీరాజుల గుర్తింపు రద్దుచేస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీమ్ కోర్టు యిచ్చిన తీర్పు తీవ్రమైన పరిణామాలకు దారితీసేదిగా వున్నదని కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా రాజ్యసభలో తీర్మానంపై ప్రసంగిస్తూ తెలియజేశారు. ఇలాంటి శాసనాలను చేసే పార్లమెంటు హక్కును, ప్రజలకు గల హక్కులను సుప్రీంకోర్టు తిరస్కరించిందనే విషయాన్ని [illegible] ప్రత్యేకంగా గుర్తించుకోవాలని హెచ్చరించారు.

రాజ్యాంగాన్ని సవరించే విషయంపై ఒక నిర్ణయం చేసేందుకు జాప్యం ఎందుకని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సిండికేటు ముక్కలు చెక్కలైపోతున్న తరుణంలో, రాజ్యాంగ సవరణ బిల్లును సులభంగా పార్లమెంటుచే ఆమోదింపచేయవచ్చునని అన్నారు. పార్లమెంటు ప్రస్తుత సమావేశంలోనే రాజ్యాంగ సవరణ బిల్లు తేవాలని డిమాండ్ చేశారు.

రాజభరణాల అనుభవంగా కొంతమంది న్యాయమూర్తుల అభివర్ణించినదృష్ట్యా గోలక్‌నాథ కేసును పునఃపరిశీలించాలని అన్నారు.

ప్రాథమిక హక్కుల జాబితానుండి ఆస్తిహక్కును తొలగించాలని లోకసభలో సి. యస్. పి. సభ్యుడు ప్రవేశపెట్టిన బిల్లును ప్రస్తుత సమావేశంలోనే ఆమోదించాలని డిమాండ్ చేశారు.

తొందరపడి ఎన్నికలను జరపవద్దని ప్రభుత్వానికి సూచించారు. కొత్తగా ప్రవేశపెట్టే రాజ్యాంగ సవరణబిల్లును పార్లమెంటు ఆమోదించకపోయినట్లయితే దాన్ని ఎన్నికల సమస్యగా తీసుకోవచ్చునని అన్నారు. పార్లమెంటు ఉభయసభల సమావేశం ఏర్పాటు విషయం గురించి కూడా ఆలోచించవచ్చని అన్నారు.

రాజభరణాల సమస్య రాజకీయపరమైనది. రాజ్యాంగపరమైనది. పార్లమెంటు సార్వభౌమత్వానికి సంబంధించినదని చెప్పారు.

శ్రీ మిర్ధా మాట్లాడుతూ శ్రీ గుప్తా సూచనలన్నిటినీ పరిశీలించటం జరుగుతుందని అన్నారు.

సంజీవరెడ్డిపై రహస్య కరపత్రం

అచూకీ తెలియనిస్థితి

న్యూఢిల్లీ, డిసెంబరు 16

రాష్ట్రపతి ఎన్నికల సందర్భంగా శ్రీ ఎన్. సంజీవరెడ్డిని దూషిస్తూ వెలువడిన కరపత్రం, దీనిని ప్రచురించిన, [illegible] నేరస్థుల ఆచూకీ కూడా అంతుపట్టలేదని నేడు లోక్‌సభలో హోంశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ కె. సి. పంత్, శ్రీ అబ్దుల్ ఘనీదార్ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

యువజన మహాసభ

(1 వ పేజీ తరువాయి)

సంస్థలు కలహిస్తున్నాయని, వారుచేసే దాడులను ప్రతిఘటించటము అవసరమని అందుచేత తాలూకా జిల్లా స్థాయిలో 'సేవాదళాల'ను. సుశిక్షితులైన వెయ్యిమంది సభ్యులతో ఏర్పాటుచేయాలని, అందుకు శిబిరాలను ఏర్పాటు చేయాలని కార్యక్రమము తీసుకున్నారు.

సాంస్కృతిక శిక్షణా శిబిరం

సాంస్కృతిక రంగము యువజన సమాఖ్యకు వెన్నెముక వంటిదని, ఆ రంగంలో విప్లవాత్మకమార్పులుతీసుకురావాలని అందుకు ప్రథమ కర్తవ్యముగా 1971 అక్టోబరు లోగా 15 రోజుల సాంస్కృతిక శిక్షణా శిబిరాన్ని నిర్వహించి, కనీసం 60 మంది కైనా శిక్షణ యిచ్చే కార్యక్రమాన్ని యీ మహాసభ రూపొందించుకుంది.

అఖిల భారత యువజన సమాఖ్య 4 వ మహాసభ తీర్మానము ప్రకారము మన రాష్ట్రములో కూడా గ్రామీణ యువకులు, కార్మిక యువజనులు యువ మహిళా విభాగము అని 3 విభాగాలను, అన్ని స్థాయిలలోను ఏర్పాటుచేయాలని తీర్మానించారు.

స్థానికంగా జరిగే అవినీతి, అస్పృశ్యతలకు వ్యతిరేకంగా పోరాడాలని, రాత్రి పాఠశాలల కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని, వయోజన విద్యను గ్రంథాలయాలను, నడపాలని, అలాగే సాంఘిక దురాచారాలకు, మూఢ విశ్వాసాలకు వ్యతిరేకముగా యువకులు నడుము బిగించి పోరాడాలని, కార్యక్రమము తీసుకున్నారు.

మాస పత్రిక

యువజన సమాఖ్య కార్యక్రమాల ప్రచారము చాలా అవసరమని, రాష్ట్రములో ఒకమూల జరిగే యువజన సమాఖ్య కార్యక్రమాలు, రాష్ట్రమంతా తెలియాలని, అందుచేత యువజన సమాఖ్య ఒక మాస పత్రికను తీసుకు రావాలని, ముందుగా 5 వేల చందాలు పూర్తిచేసి పత్రికను ప్రారంభించాలని తీర్మానించారు. కార్యదర్శినివేదికపై చర్చలో పాల్గొన్న ప్రతినిధులు అందరూ మాసపత్రిక ఆవశ్యకతను బలపరిచారు. ఎన్ని ఇబ్బందులను ఎదుర్కొని అయినా పత్రికను ప్రారంభించాలని సభ్యులంతా కోరారు.

పై కార్యక్రమాలు విజయవంతం కావాలంటే ఆర్థికంగా మన సంఘం బాగా పడాలి. మనల్ని అన్నిటికంటే బాధించే, వేధించే సమస్య ఆర్థిక సమస్య [illegible] కార్యాలయ [illegible] తీర్చుకోవడము సాధ్యము [illegible]. ఈ పరిస్థితులన్నీ అధిగమించాలి, ముందు మన కార్యక్రమాలని [illegible] విస్తృతం చేయాలి.

వైజ్ఞానిక కార్యక్రమాలద్వారా నిధి వసూళ్ళు చేసుకోవాలి. సామూహిక వసూళ్ళ ద్వారా కూడా కొంత డబ్బును వసూలు చేయాలి. దీనికి ప్రతి జిల్లాలో ఒక వారం రోజులు నిధి వసూళ్ళ కార్యక్రమము నిర్వహించాలి.

ఆ సందర్భములో వైజ్ఞానిక కార్యక్రమం ద్వారా, ఇంటింటికివెళ్ళి ప్రతి వ్యక్తిని కలిసి వసూళ్ళు చేయాలి.

ఆ రకముగా చేయగలిగితే జిల్లాకేంద్రాలు, రాష్ట్ర కేంద్రము ఆర్థిక బాధలనుండి విముక్తి పొందగలవు.

ప్రదర్శన

హైదరాబాద్, డిసెంబర్ 16

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య 4 వ మహాసభ ముగింపు సందర్భముగా నేటి సాయంత్రం 6 గంటలకు 3 వేల మంది యువతీ యువకులతో నగర ముఖ్య వీధుల గుండా బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు. సుశిక్షితులైన వాలంటీర్లు, యువజనసమాఖ్య పతాకాలను చేబూని, ముందు నాయకత్వం వహించగా, రాష్ట్ర నలుమూలల నుండి ఎన్నిక ప్రతినిధులు నగరములోని కార్మికులు నినాదాలు వ్రాసిన 'ప్లేకార్డులను', యువజన సమాఖ్య పతాకాలను, బేనర్లను, చేతబట్టి ఎంతో క్రమశిక్షణతో నినాదాలిస్తూ వీధుల్లో వెళుతుంటే చూపరులకు ఆశ్చర్యం కలిగించేలా నడిచారు.

ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య వర్ధిల్లాలి, 18 సంవత్సరముల యువతీ, యువకులకు 'ఓటు' హక్కు యివ్వాలని, రాజభరణాలను రద్దు కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు [illegible], ఆంధ్రప్రదేశ్ [illegible] నిరుద్యోగులకు ఇవ్వాలని, పని హక్కును ప్రాథమిక హక్కుల జాబితాలో చేర్చాలని నినాదాలు చేస్తూ నడిచారు.

ఊరేగింపు హైదర్‌గూడా నుంచి, హిమాయత్ నగర్, నారాయణ గూడా, సుల్తాన్ బజార్, కోఠీ, అబిడ్స్, బషీర్ బాగ్ మీదుగా తిరిగి హైదర్‌గూడాకు వచ్చింది.

వెరైటీ రంగులతో యువజన జెండాలను, నినాదాలు వ్రాసిన అట్టలను ప్రతి ఒక్కరూ పట్టుకొన్నారు.

జిల్లా, తాలూకాలను తెలియజేసే కట్టౌట్లతో ముందున్న బ్యానర్లు, వాటి వెనుక ఆయా జిల్లా, తాలూకాలకు చెందిన ప్రతినిధులు దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ నడిచారు.

దారిపొడుగునా రోడ్డు కిరువైపులా స్త్రీలు పురుషులు, బాలురు, బాలికలు ఉద్యోగులు కార్మికులు, రిక్షాలలో రోడ్డుమీద నిలబడి ఎంతో ఉత్సాహముగా ఈ మహాప్రదర్శనను తిలకించారు.

రాజకీయ ఖైదీల పట్ల ప్రభుత్వ వైఖరి

శాసనమండలిలో శ్రీ వై. వి. కృష్ణారావు నిశిత విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 15

రాజమండ్రి, విశాఖపట్నం జైళ్లలో రాజకీయ ఖైదీలను సామాన్య ఖైదీలను ఒకే దృష్టితో చూడటం జరిగింది. జైళ్లలో ఖైదీల సంఖ్య వుండవలసిన పరిమితం కన్నా రెండు మూడు రెట్లు ఎక్కువగా వుండటం జరిగింది. అందువల్ల జైళ్లల్లో ఆరోగ్యానికి భంగకరంగా వున్నదని, శాసనమండలిలో కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నోత్తరాల సమయంలో నేడు విమర్శించారు.

అంతకుముందు శ్రీ కృష్ణారావు ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధాన మిస్తూ ప్రస్తుతం రాజమండ్రి జైలులో వుండవలసిన 1212 ఖైదీలకు బదులు 1382 మందిని వుండడం జరిగిందన్నారు. విశాఖపట్నం జైలులో వుండవలసిన 782 మందికి బదులు 439 మందిని వుంచటం జరిగిందన్నారు. ఏవో కొన్ని సందర్భాలలో మాత్రమే ఎక్కువమందిని వుంచటం జరుగుతున్నదని, అప్పటికీ కొంతమంది ఖైదీలను వేరే ప్రదేశాలకు తరలించటం జరిగిందన్నారు. ముఖ్యంగా భూ ఆక్రమణ ఉద్యమ సమయంలో పరిమితి సంఖ్యకన్నా ఎక్కువ మందిని జైళ్ళలో వుంచటం జరిగిందన్నారు.

శ్రీ కృష్ణారావు అనుబంధ ప్రశ్నవేస్తూ ఒక సత్యాగ్రహంలో పాల్గొన్నందువల్ల తాను 15 రోజులు రాజమండ్రి జైలులో వుండటం సంభవించిందని, ఆ సమయంలో యిద్దరికి కేటాయించబడిన సెల్‌లో ఐదు మందిని వుంచటం జరిగిందన్నారు.

అందువల్ల జైలులో వున్నవారు రాత్రిళ్ళలో కదలటానికిగూడ ఖాళీలేని పరిస్థితులు వున్నవని, ఈ విషయమై జైలు సూపరింటెండెంటును ప్రశ్నించగా అందుకు తమ నిస్సహాయతను వెల్లడించారు. ఈ జైలు బ్రిటిషువారి హయాంలో 600 మందికి కేటాయించబడింది. మన ప్రభుత్వము 1200 మందికి పెంచింది. అందుకనుగుణంగా వసతులు పెంచటం జరగలేదు. వసతులు పెంచే యోచన ప్రభుత్వానికి వున్నాదాయని ప్రశ్నించారు. అంతేకాక జైల్లో ప్రభుత్వంచే ఆమోదింపబడిన దినపత్రికలలో "విశాలాంధ్ర" కూడ వున్నది. అయితే జైలు అధికారులు పత్రికలను ఇతరులకివ్వటంలేదు. కనీసం జైల్లో వున్నవారి స్వంత ఖర్చుమీదనైనా పత్రిక తెప్పించుకోవటానికి అనుమతించాలని అన్నారు.

రాజకీయ బాధితులు పూర్వమునుంచి అరెస్టు అయి జైలులోకి వెళితే వారిని ఖైదీలను కలిపివుంచటము జరుగుతున్నది. ఈ విషయమై తాము జైలు సూపరింటెండెంట్‌తో మాట్లాడితే అది ప్రభుత్వ విధానం అంతే నన్నారు. ఇకముందు మంది అయినా రాజకీయ బాధితులు, సత్యాగ్రహులను వేరేవుంచే ఏర్పాట్లు చేయాలని శ్రీ కృష్ణారావు కోరారు.

ఖైదీలపై అధికారుల ప్రవర్తన ఏమీ మారలేదని, ఖైదీలపట్ల అధికారుల ప్రవర్తనలో మార్పులు చాల అవసరం అని శ్రీ కృష్ణారావు అన్నారు.

శ్రీ బాపనయ్య అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ నక్సలైట్ రాజకీయంగా పోరాడితే పోరాడవచ్చు కాని వీరందరూ దోపిడీ హత్యలలో పాల్గొన్నారు. కనుక మామూలు ఖైదీలగానే పరిగణించవలసి వుంటుందని, దినపత్రికలు జైళ్లల్లో అందరికి అందుతున్నాయో లేదో విచారిస్తానన్నారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి.

రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్‌పై ఫిర్యాదులు ప్రభుత్వానికి ఏమి అందలేదు. సూపరింటెండెంట్ ఖైదీల ఎడల దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఇదివరకే చేయటం జరిగింది. ఈ విషయాలలో ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు స్వయంగా విచారిస్తున్నారని విచారణ కొనసాగుతూ వున్నదని శ్రీ వై. వి. కృష్ణారావు ప్రశ్నకు నేడు శాసన మండలిలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమాధానమిచ్చారు.

ఆంధ్ర - ఒరిస్సాల వివాదం

కొన్ని గ్రామాల స్వాధీనం విషయమై ఆంధ్ర, ఒరిస్సా రాష్ట్రాల మధ్య వివాదం గలదని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శాసనమండలి ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ కె. రోశయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ వివాదం యింకా పరిష్కరింపబడలేదన్నారు, ఈ సమస్య ప్రస్తుతం సుప్రీంకోర్టు పరిశీలనలో వున్న దన్నారు.

కప్పల ఎగుమతి

1969-70 లో మన రాష్ట్రంనుండి కప్పలను మద్రాసుకు ఎగుమతి చేయటం జరిగిందని వాణిజ్య శాఖమంత్రి శ్రీ అంకినీడు ప్రసాదరావు రాష్ట్రశాసనమండలిలో చెప్పారు.

కప్పలను, కప్పలకాళ్ళను ఎగుమతి చేస్తున్నందువలన నష్టాలను లెక్కించలేమన్నారు. 1969 లో రు. 18,19,975 విలువగల కప్పలను, కప్పలకాళ్ళను ఎగుమతి చేయటం జరిగిందన్నారు. 1970 లో రు. 19,43,648 విలువ గల కప్పలను, కప్పల కాళ్ళను ఎగుమతి చేయటం జరిగిందన్నారు.

కప్పల ఎగుమతి ప్రధానంగా మద్రాసుకు జరుగుతున్నదని, బొంబాయికి కూడ కొంత జరుగుతున్నదన్నారు.

హైదరాబాద్, సికింద్రాబాద్, దుగ్గిరాల, నవి, విజయవాడ, కడప, కాకినాడ, రేపల్లె, బాపట్ల, వేటపాలెం, నిడుబ్రోలు, తెనాలి, ఒంగోలు, సూర్యారెడ్డిపాలెం, ఉంగుటూరు, కరవది అమ్మనబ్రోలు, నరసరావుపేట, ఏలూరు, వేమూరు, చీరాల, పిడుగురాళ్ళ, గుంటూరు, చినగంజాం నుండి కప్పలను ఎగుమతి చేయటం జరుగుతున్నదన్నారు.

గుంటూరు జిల్లా దుగ్గిరాల నుండి ప్రతిదినం బ్రతికివున్న కప్పల కాళ్ళను కోసివేసి ఎగుమతి చేయటం జరుగుతున్నదని, యీ క్రూరమైన చర్యను నిలిపేందుకు ప్రభుత్వం చర్య ఏమి తీసుకుంటుందా అని సభ్యుడు ప్రశ్నించగా, దుగ్గిరాల నుండి జరుగుతున్న ఎగుమతుల గూర్చి మత్స్యశాఖ జాగ్రత్తగానే వున్నదని మంత్రి సమాధానమిచ్చారు.

ఎగుమతుల అభివృద్ధి మండలి ఈ విషయాన్ని గూర్చి మత్స్యశాఖతో సంప్రదించగా, కప్పలను చంపటంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

దుగ్గిరాలలో యీ కార్యక్రమం పూర్తిగా నిలిపివేయబడిందని, అందువలన ప్రభుత్వం జోక్యం చేసుకొనే ప్రశ్న లేదని మంత్రి చెప్పారు.

శ్రీమతి పుణ్యవతి మృతికి సంతాపం

విజయవాడ తాలూకా మహిళాసంఘంచే

విజయవాడ, డిసెంబరు 11

విజయవాడ తాలూకా మహిళాసంఘ కార్యదర్శిగాను, కృష్ణాజిల్లాలో మహిళా ఉద్యమాభివృద్ధికి తీవ్రకృషిచేసిన శ్రీమతి మద్దుకూరి పుణ్యవతి మృతికి విజయవాడ తాలూకా మహిళాసంఘం తీవ్రసంతాపాన్ని ప్రకటించింది.

గోల్డ్ మెడల్ కృతి సమర్పణ

విజయవాడ, డిసెంబరు 16

విజయవాడ విద్యాధరపురంలో నాగార్జున సాంస్కృతిక సమ్మేళన ఆధ్వర్యాన అఖిల క్లినిక్ భవనంలో శ్రీ మైత్రేయ రాసిన "గోల్డ్ మెడల్" నవల కృతి సమర్పణ సభ జరిగింది.

రచయిత శ్రీ మైత్రేయ, డాక్టర్ శర్మ, శ్రీమతి అఖిల శర్మలకు "గోల్డ్ మెడల్" నవలను అంకితం చేశారు.

డాక్టర్ శర్మ శ్రీ మైత్రేయను దుశ్శాలువతో సత్కరించారు.

ఈనాటి రచయితలందరూ సమాజాన్ని ముందుకు తీసుకు వెళ్ళేటటువంటి ఉన్నత స్థాయిగల నవలలు వ్రాయాలని డాక్టర్ శర్మ కోరారు.

ప్రముఖ రచయిత శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య, శ్రీ సీతారాజు వెంకటేశ్వరరావు, శ్రీ చిట్టినాయి కృతికర్త - కృతిభర్తలను గురించి ప్రసంగించారు.

సభానంతరం అల్పాహారవిందు జరిగింది. శ్రీ రామకృష్ణ, కుమారి ఉష శర్మల నాట్య ప్రదర్శనం ఇచ్చారు.

సుప్రీంకోర్టు తీర్పుపై విభ్రాంతి

ప్రదేశ్ యువజన మహాసభ తీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 15

మాజీ రాజాల గుర్తింపు రద్దు ఉత్తర్వును కొట్టివేస్తూ నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు విభ్రాంతి కలిగిస్తున్నదని ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య 6 వ మహాసభ వెలిబుచ్చుతూ సుప్రీంకోర్టు తీర్పుపై వ్యాఖ్యానించింది.

సుప్రీంకోర్టు తీర్పు, ప్రజాభిప్రాయానికి పూర్తి వ్యతిరేకంగా వుందని, ప్రజాతంత్ర వ్యవస్థగా కాలం దోషం పట్టిన మాజీరాజుల హక్కుని సమర్థించడానికి ప్రయత్నించే దురాశాయత్నం. గుత్త వర్గాలకు ఈ తీర్పు వుపయోగపడుతుందని ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య నేడిచ్చట ఆమోదించిన తీర్మానం పేర్కొన్నది.

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు ప్రతిపాదించిన ఆ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

మాజీరాజాల గుర్తింపు రద్దుచేయడానికి ప్రభుత్వం వెంటనే తగుచర్యలు తీసుకోవాలని, ఆ ప్రయత్నానికి యువజన సమాఖ్య తన సంపూర్ణ సహాయ సహకారాలను అందచేస్తుందని ఆ తీర్మానం డిమాండ్ చేసింది.

స్వార్థపర వర్గాలకు మరో అవకాశాన్ని కలిగించకుండా, పార్లమెంటుకు పూర్తి అధికారాలను కల్పించేందుకు ప్రభుత్వం వెంటనే రాజ్యాంగ సవరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా యువజన సమాఖ్య తీర్మానం హెచ్చరించింది.

పైలట్లపై పిటిషన్

బొంబాయి హైకోర్టు అనుమతి

బొంబాయి, డిసెంబరు 15

ఇండియన్ ఎయిర్ లైన్స్ పైలట్లకు వ్యతిరేకంగా దాఖలు చేయబడిన రిట్ పిటిషన్‌ను బొంబాయి హైకోర్టు నేడు అనుమతించింది.

30 వేల మంది జౌళి కార్మికుల ప్రదర్శన

అహమ్మదాబాద్‌లో

అహమ్మదాబాద్, డిసెంబరు 16

అహమ్మదాబాద్‌లో ఈనెల 7 వ తేదీన 30 వేల మంది జౌళి కార్మికులు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

ఈ ప్రదర్శన ఐక్య కార్యాచరణ సమన్వయ కమిటీ ఆధ్వర్యాన జరిగింది. ఎ.ఐ.టి.యు.సి., సి.ఐ.టి.యు., హెచ్. యం. యస్. భాగస్వాములుగావున్నవి. వివిధ కార్మికవాడల నుంచి బయలుదేరిన ప్రదర్శనలు ఒకటిగా కలిసి పట్టణ ప్రధాన వీధులగుండా సాగిపోయింది.

ప్రదర్శన అనంతరం సబర్మతి నది ఒడ్డున బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. సభలో సమన్వయ కమిటీ నాయకులు శ్రీయుతులు సి.డి. గాంధీ, దినకర్ మెహతా, నట్వర్‌లాల్ షా, మహేంద్ర మెహతా, సుబోద్ మెహతా, రజాక్, రాటిలాల్ షా వందనాయ్ షాలు ప్రసంగించారు.

ఈసభలో జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్‌కు చెందిన అంతర్జాతీయ వృత్తిసంఘ అధ్యయన కేంద్రం డైరెక్టరు హ్యారీబట్లు ఫిరిష్కి ప్రసంగిస్తూ జి.డి.ఆర్. కార్మికుల తరపున శుభాకాంక్షలు అందజేశారు.

కనీసం ఎనిమిది శాతం బోనస్ వుండేట్లు బోనస్ చట్టాన్ని సవరించాలని సభ ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఆగ్నేయ రైల్వేలో 234 సార్లు గొలుసును లాగిన ఘటనలు

కలకత్తా, డిసెంబరు 15

ఆగ్నేయ రైల్వేలోని వాల్తేరు డివిజనులో ఈ సంవత్సరం అక్టోబరు నెలలో గొలుసును లాగి రైళ్ళను ఆపివేసిన ఘటనలు 234 జరిగినవి. ఇందులో 215 సార్లు ఎవరు లాగినది కనుగొనబడ లేదు.

గొలుసులను లాగటంవల్ల మొత్తంమీద రైళ్ళు 30 గంటలు ఆలస్యంగా చేరినవి.

వాల్తేరు డివిజనులోని ఒరిస్సా, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో ఇవి జరిగినవి. ఒరిస్సాలో 141 సార్లు, ఆంధ్రప్రదేశ్‌లో 76 సార్లు, మధ్యప్రదేశ్‌లో 17 సార్లు ఇవి జరిగినవి.

ప్రయాణీకుల షెడ్డుకు శంకుస్థాపన

గుడ్లవల్లేరు, డిసెంబరు 16

కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు లాకు వెంటయున్న బస్సు ప్రయాణీకులకు షెడ్డు లేదు. ప్రయాణీకుల అవస్థలు గమనించి గుడివాడ లయన్స్ క్లబ్ వారు ప్రయాణీకులకు విశ్రాంతి షెడ్డు కట్టించుటకు పూనుకున్నారు.

ఈ షెడ్డుకు ఈనెల 13 వ తేదీన శంకుస్థాపన జరిగింది.

నర్మదా లోయ భూగర్భ జలాల సర్వే

భోపాల్, డిసెంబరు 14

నర్మదా లోయలో భూగర్భ జలాలపై అమెరికా నిపుణులతో సర్వే జరిపించాలని కేంద్రం, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు భావిస్తున్నాయి.

దేశంలో ఇట్టి సర్వే జరపడం ఇదే ప్రథమం. ఈ సర్వేకు రు. 1.2 కోట్లు వెచ్చించడానికి కేంద్రం అంగీకరించింది. గుజరాత్ కూడా దీనికి సహకరిస్తుందని తెలుస్తూంది. ఇటీవల కొంతమంది అమెరికా నిపుణులు ఇక్కడ ప్రాథమిక సర్వే జరిపారు.

రైల్వేలలో దొంగతనాలు తగ్గుదల

న్యూఢిల్లీ, డిసెంబరు 15

దేశంలోని కొన్ని ప్రాంతాలలో ప్రారంభించిన పథకం వల్ల రైల్వే పరికరాల దొంగతనాలు గణనీయంగా తగ్గిపోయాయని రైల్వే మంత్రి శ్రీ జి. యల్. నందా నేడు లోక్‌సభలో తెలియజేశారు.

లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన జోక్యం చేసుకుంటూ ఇతర ప్రాంతాలకు కూడా ఈ పథకాన్ని విస్తరింపచేయటం జరుగుతుందని చెప్పారు.

విశాఖ జిల్లా, నర్సీపట్నం పంచాయితీ సమితికి చెందిన గుర్రంపరసాలెంలోయాటీపల 89 పూరిళ్ళు, 10 పశువుల పాకలు అగ్నికి ఆహుతయ్యాయి. రు. 30 వేల ఆస్తినష్టం సంభవించింది.

పెద్దాపురం చేనేత సొసైటీ పాలకవర్గం అవినీతి

పెద్దాపురం, డిసెంబరు 16

పెద్దాపురం చేనేత సహకారసంఘం పాలకవర్గం చేస్తున్న మోసపు చర్యలు రోజుకొకటి బైటపడుతున్నవి. ద్వారపూడిలో సుమారు రు. 1800 నూలుకొన్నట్లు ఒక బిల్లు సృష్టించినారు.

ఆ డబ్బుతో నూలుకొన్నట్లు క్యాష్ బుక్కులో రాశారు. మరికొన్ని రోజులు గడిచినతర్వాత రు. 1800 జమకట్టినట్లు క్యాష్‌బుక్కులో వ్రాశారు.

సొసైటీ సీనియర్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఆర్. వీరన్న తనిఖీలో యీ వ్యవహారం బయట పడినట్లు, యీ విషయం చేనేత అసిస్టెంటు డైరెక్టరుకు రిపోర్టు వ్రాసినట్లు తెలుస్తూంది.

అదిగాక సొసైటీ కామన్ గుడ్‌ఫండు నుండి సుమారు రు. 2500 సంఘ సభ్యులకు సహాయం చేయకుండా ఆ డబ్బు సొసైటీ డైరెక్టర్లు, వారిబంధువులు దాదాపు 30 మంది ఎవరికి వారు పంచుకున్నారు.

సంఘ సభ్యులు శ్రీ గొర్రి సత్యారావు తన కుమారుని చదువుకు పుస్తకాల వగైరాలకు కామన్ గుడ్ ఫండ్ నుండి సహాయం అడుగగా, ఆ డబ్బు యివ్వకుండా అధ్యక్షులు శ్రీ ముప్పన వీర్రాజు అప్పుగా రు. 12 యిచ్చినాడట.

అందు మీదట డైరెక్టర్లు, బంధువులు పంచుకొన్న ప్రైకం విషయమై విచారణ జరపవలసినదిగా సి. యస్. ఆర్.కు రిపోర్టు చేయుట్కం జరిగింది.

అందుపై గత నెల 25 ఈ నెల 5 వ తేదీలలో సి. యస్. ఆర్. వచ్చి విచారణ చేశారు. సొసైటీ ఆ తరవాత పాలకవర్గంపై విచారణ సాగింపు, ఈ సొసైటీ సెక్షన్ 51 పై విచారణలో పడింది.

అదీగాక సొసైటీ అధ్యక్షులతోసహా 6 గురు డైరెక్టర్లు బకాయిదారులు డిఫాల్టర్లు అయినందున సి. యస్. ఆర్. వీరికి నోటీసులు జారీచేసినారు.

సహకార చట్టం 24 ప్రకారం డైరెక్టర్లు డిఫాల్టర్లు అయి అధికారంలో వుండుటకు అర్హత లేకపోయినా, సొసైటీ అప్పులు రోజు రోజుకు పెరిగిపోతున్నా అసిస్టెంట్ డైరెక్టర్ ఈ దోషులను ఎందుకు తొలగించకుండా కాలయాపన చేస్తున్నారో అర్థంకావటంలేదని సంఘ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకోవాలని వారు కోరుతున్నారు.

తెనాలిలో నటునికి సన్మానం

తెనాలి, డిసెంబరు 17

తెనాలిలోని తాలూకా హైస్కూలు ఆవరణలో కళాక్షేత్రం వారిచే నటుడు శ్రీ ధీరాజు కృష్ణశాస్త్రికి ఇటీవల సన్మానం జరిగింది. శ్రీ రావినూతి ఆంజనేయులు సన్మాన సభకు అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ దొప్పలపూడి సాంబశివరావు, శ్రీ నాగూరు రామకృష్ణమూర్తి ప్రభృతులు శ్రీ రామకృష్ణశాస్త్రి కళాసేవను గురించి ప్రసంగించారు.

ఈ సందర్భంలో ప్రదర్శింపబడిన 'మైరావణ' నాటకం ప్రేక్షకులను బాగా ఆకట్టుకొంది.

పెద్దాపురంలో బాలవిద్యాకేంద్రం ప్రారంభోత్సవం

పెద్దాపురం, డిసెంబరు 16

తూర్పు గోదావరి జిల్లా పెద్దాపురం రామారావు పేటలో సిస్టర్ నివేదిత బాలవిద్యా కేంద్రాన్ని స్వామి నగేషానంద యీ నెల 12 వ తేదీ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ యస్. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ విద్యా కేంద్రం అభివృద్ధి చెందాలని సభలో ప్రసంగించినవారు ఆశాభావం వెలిబుచ్చారు.

స్టాంపుల ప్రదర్శనలో తంతి తపాలాశాఖకు రజితపతకం

న్యూఢిల్లీ, డిసెంబరు 16

1970 లండన్ అంతర్జాతీయ స్టాంపుల ప్రదర్శనలో భారత తంతి తపాలాశాఖకు రజిత పతకం లభించింది.

ఒలంపియా ఎంపైర్ హాలులో పది సంవత్సరాల అనంతరం సెప్టెంబరులో స్టాంపుల ప్రదర్శన జరిగింది.

ఇంత వరకు జరిగిన అంతర్జాతీయ ప్రదర్శనలలో కెల్లా యిదే పెద్దది.

పొదిలిలో అష్టావధానం

పొదిలి, డిసెంబరు 16

ఒంగోలు జిల్లా పొదిలిలో మధురకవి బాపు అష్టావధానం జరిగింది. శ్రీ సింగరయ్య అధ్యక్షత వహించారు. అవధాని నేటి అభ్యుదయ కవుల వారి రచనలను గూర్చి ముచ్చటించారు.

పెద్దాపురంలో ఉచిత న్యాయ సలహా కమిటీ

పెద్దాపురం, డిసెంబరు 16

పెద్దాపురంలో పేదలకు ఉచితంగా న్యాయ సహాయం అందచేయుటకు గత నెల 11 వ తేదీ కమిటీ ఏర్పాటు చేయబడింది.

ఈ కమిటీకి పెద్దాపురం తహసిల్‌దారు అధ్యక్షులుగా మరినలుగురు సభ్యులుగా వున్నారు.

పెద్దాపురం ఆల్డర్‌మెన్ రాజీనామా ఉపసంహరణ

పెద్దాపురం, డిసెంబరు 16

పెద్దాపురంలో మున్సిపల్ ఉపాధ్యాయులకు 3 నెలలనుండి జీతాలు అందటంలేదు. ఇందుకు నిరసనగా ఆల్డర్‌మెన్ పదవికి శ్రీ గోపిశెట్టి చంద్రరావు రాజీనామా లేఖ ఇచ్చారు. అయితే కొందరు టీచర్లు వత్తిడి వలన ఆయన రాజీనామాను ఉపసంహరించుకున్నారు.

రేడియో

శుక్రవారం డిశంబరు 18

శక 1892 * అగ్రహాయన 27

విజయవాడ

457.1 మీ (840 కిలో సై.)

ఉదయం: 6.00 వందేమాతరం, తిరుప్పావై పఠనం; 6.10 భక్తిరంజని - దేవస్తుతి, నాట - ఇ - నవి; 6.40 ఆం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలంపనులు; 7.00 తె. వా: 7.15 గాంధీ మార్గం: 7.40 సరస వినోదిని - సమస్యాపూరణం; 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 హై. వలే: 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు: 12.05 చిత్ర తరంగిణి; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 తరుణీ మండలి - స్త్రీల కార్యక్రమం; 1.30 ఆం. వా: 1.40 పసిడి పంటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 విరామ సంగీతం; 2.10 ఉన్నత పాఠశాలలకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 మధుర మణి అయ్యర్: 5.55 స్థానిక ప్రకటనలు: 6.00 ఆం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పద్య పఠనము: 6.20 వ్యవసాయదారులకు వార్తా ప్రసారం: 6.30 చిత్రతరంగిణి: 7.00 తె. వా: 7.15 సంటసీమలు: 7.40 యువవాణి: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 మునిపల్లె సూర్యనారాయణమూర్తి - క్లారినెట్: 10.30 ఆం. వా: 10.35 జనగణమన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ (ఎ)

405.4 మీ. (740 కిలో సై.)

ఉదయం: 6.25 వందేమాతరం మంగళధ్వని; 6.30 భక్తిరంజని; 7.00 తె. వా. 7.10 వి. భారతి; 7.40 సూక్తిముక్తావళి; 7.50 స్తుతిమాల; 8.00 హిం. వా: 8.10 ఆం. వా: 8.30 రామ్నాడ్ కృష్ణన్; 9.00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 వి. భారతి; 12.05 చిత్రసీమ: 12.20 హిందీ పాఠము; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 తరుణీ మండలి స్త్రీల కార్యక్రమం; 1.30 ఆం. వా: 1.40 చిత్రసీమ: 1.50 తె. వా. 2.00 వాతావరణసూచన, లలితసంగీతం: 2.10 ఉన్నత పాఠశాలలకు: 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.58 ప్రసార విశేషాలు 6.00 ఆం. వా: 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ఉ. వా (హైదరాబాద్, కడపలు మాత్రమే): 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి: 7.00 తె. వా: 7.15 వ్యవసాయము - గృహపరిశ్రమలు 7.30 లలిత సంగీతం; 7.45 సమైక్యభారత 8.00 ఆంగ్ల ప్రసంగం; 8.15 ప్రేమ కోటీర నాటకం: 8.45 హిం. వా: (కడప - విశాఖ పట్టణాలు మాత్రం); 9.00 ఆం. వా: 9.15 వి. భారతి: 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన, జనగణమన - సమాప్తి.

హైదరాబాద్ (బి)

217.4 మీ. (1380 కిలో సై.)

ఉదయం: 6.30 వందేమాతరం; 6.40 ఆం. వా: 6.45 సుగమ సంగీత్: 7.00 డి. కె. దత్తార్ - వయొలిన్: 7.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 2.00 శంకరరావు - సితార్; 2.10 ఉ. వా: 2.20 శంకరరావు - సితార్; 2.30 రామ్నాడ్ కృష్ణన్: 3.00 సమాప్తి.

రాత్రి: 7.00 ప్రసంగం: 8.00 మరాఠీ కార్యక్రమం: 8.30 విరామ సంగీతం: 8.35 ఈరోజు పార్లమెంటులో: 8.45 హిం. వా: 9.00 చిత్రపట్ పే: 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం: 10.30 జనగణమన, ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

411.3 మీ. (1420 కిలో సై.)

ఉదయం: 6.55 వందేమాతరం, మంగళధ్వని: 7.00 తె. వా: 7.15 అంజలిగీతం: 7.30 ఇశై కోవై: 8.00 హిం. వా: 8.15 ఆం. వా: 8.30 ప్రసార సమాప్తి.

411.3 (1420 కిలో సై.)

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం: 1.30 ఆం. వా: 1.40 వాద్య గోష్ఠి: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

411.3 మీ. (1420 కిలో సై.)

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీతం 6.00 ఆం. వా: 6.05 మాపిల రేడియోగ్: 6.30 పద్య పఠనము: 7.00 తె. వా: 7.15 యువజనులకు పలుకు: 8.15 అంజలి: 8.30 విరామ సంగీతం; 8.35 ఈ రోజు పార్లమెంటు: 8.45 హిం. వా: 9.00 ఆం. వా: 9.15 స్పాట్ లైట్: 9.30 పాశ్చాత్య సంగీతం 10.30 ఆం. వా: 10.35 వాతావరణ సూచన, జనగణమన - ప్రసార సమాప్తి.

వాతావరణంయొక్క కాలుష్యం

— ఎ. లియాంతియేవ్

గాలి కలుషితం కావడం వల్ల మానవునికి ఎంతో హాని సంభవిస్తోంది. గాలి కలుషితం కావడం వల్ల తీవ్ర అస్వస్థతకు గురికావడం, పదవీ విరమణ వయస్సుకు ముందే శక్తి కోల్పోవడం, కొత్త సిబ్బంది శిక్షణ నిమిత్తం ఎంతో అదనంగా ఖర్చు పెట్టవలసి రావడం, వైద్య చికిత్సలు మొదలైన వెన్నో సంభవిస్తాయి.

గాలి కలుషితం కావడం వల్ల, ఒక్క అమెరికాకే ఏటా 1000 మిలియన్ డాలర్ల నష్టం వస్తోంది. దీనికి కారణం లోహాలు దుమ్ములు, తారు, కార్బన్, రబ్బరు, పెయింట్లు మొదలైనవి చెడిపోవడమే. మోటారు వాహనాల పొగగొట్టాల నుండి వచ్చే పొగలోని ధూళి, వాతావరణాన్ని కప్పేసి, దట్టమైన పొగమంచుగా ఏర్పడుతుంది. దీనివల్ల పరిసరాలు స్పష్టంగా కనిపించవు. దీనిమూలంగా ట్రాఫిక్‌కు, ముఖ్యంగా విమానాల రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. గాలి కలుషితం కావడంవల్ల పొగమంచు ఏర్పడడం, ఎన్నో విమానయానాల్ని రద్దు చేయడం జరుగుతూ వుంటుంది. అదేవిధంగా నగరాలలో ట్రాఫిక్ కూడా. ఈ మలిన వాయువుల ప్రభావం పంటమీద, మొక్కలమీద, జంతువుల మీద వుంటుంది. పరిశ్రమలు విస్తృతమై, కాలుష్యం పెరుగుతున్న కొద్దీ వీటి పరిస్థితి క్షీణించిపోతూ వుంటుంది. అమెరికా ఆరోగ్యశాఖ నివేదిక ప్రకారం 1914 నుండి 1950 మధ్యలో వూపిరితిత్తుల కాన్సరు వ్యాధి 19 రెట్లు పెరిగింది. ఇదేకాలంలో గ్యాసోలిన్ వాడకం కూడా 19 రెట్లు పెరిగింది.

కలుషితమైన గాలి ప్రాణాల్ని ఏ విధంగా కబళిస్తుందో ఈ క్రింది వివరాలనుబట్టి చూస్తే తెలుస్తుంది. 1952 లో సంభవించిన అతిపెద్ద లండన్ పొగమంచువల్ల 4 వేల మంది మరణించారు. అదే సమయంలో లండన్‌లో పెద్ద పశు ప్రదర్శన జరుగుతోంది. ప్రదర్శనలో పాల్గొన్న 351 మేలి రకపు పశువులలో 52 అస్వస్థతకు గురి అయ్యాయి. 14 చనిపోయాయి. లండన్‌లోని ఒక జంతు ప్రదర్శనశాలలో అనేక కోతులకు ఊపిరితిత్తుల జబ్బు వచ్చింది.

కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన వాతావరణ పరిశోధకవేత్త ఎస్. స్మిజెన్ దీనిపై వ్యాఖ్యానిస్తూ ఆసియా ఉపఖండంలో గాసోలిన్ వాడే కార్లు ఎక్కువైనప్పుడు పసిఫిక్ సముద్రంనుంచి వచ్చే గాలి ప్రాణాంతక కలుషితంతో, దుమ్ము ధూళితో నిండిన గాలి, భూమిని ఒక పొరలా కప్పేసి, మొత్తం ప్రాణికోటిని అంతా నశింపచేసే ప్రమాదం వుందని అన్నారు.

సోవియట్ యూనియన్‌లో నివారణ చర్యలు

సోవియట్ ప్రజలకు కూడా గాలి కలుషితం కాకుండా నివారించడం చిన్నసమస్య ఏమీ కాదు. దీనిని నివారించడానికిగాను సోవియట్‌లో పెద్ద ఎత్తున కృషి జరిగింది. లెనిన్, కెమిరోవ్, మాస్కో, లెనిన్‌గ్రాడ్, ఇంకా అనేక ఇతర నగరాలలో అభివృద్ధికిలోనైంది. 1967 మేలో మాస్కోలో గాలిని ప్రత్యేక సాధనాలద్వారా బయట వాయు శుద్ధం చేయడం జరిగింది. ప్రస్తుతం మాస్కోలో గాలి చాలా పరిశుభ్రంగా వుందని ఇజ్వెస్తియా వ్రాసింది.

ఫ్యాక్టరీ గొట్టాలనుండి వచ్చే పొగ కాలుష్యం నుంచి వచ్చే పొగద్వారా గాలి కలుషితం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని సుప్రీం సోవియట్ ఒక ప్రత్యేక నిర్ణయాన్ని ఆమోదించింది.

నగరాలు బాగా పెరిగిపోవడం ప్రస్తుత ప్రధాన సమస్యల్లో ఒకటి. వీటిని నూతన పద్ధతుల ద్వారా పరిష్కరించాలి. సాంకేతిక రంగంలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పుల సహాయంతో పరిష్కరించాలి.

నగరాలపై ఆకాశంలోవున్న గాలిని పరిశుభ్రంగా వుంచవలసిన ఆవశ్యకత ఏమిటి? దానిపై ఎందుకన్ని తర్జనభర్జనలు?

మొత్తం యూరప్‌లోవలే, సోవియట్‌లో కూడా, పట్టణాలు బాగా అభివృద్ధి చెందనారంభించాయి. నగరాలు బాగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రస్తుతం ప్రపంచంలో పది లక్షల జనాభా మించిన నగరం లేదు. కాని 1960 లో పది లక్షల జనాభా మించిన నగరాలు 113 మాత్రమే వున్నాయి. నగరాలు పెరుగుతున్నాయి - అంటే ఎక్కువ పరిశ్రమలు కేంద్రీకరించ బడుతున్నాయి - అని అర్థం. ఎక్కువ ఫ్యాక్టరీలవుంటే, ఎక్కువ పొగ బయటకు వచ్చి గాలి కలుషితమౌతుంది. అందుచేత నగరాల్లో గాలి కలుషితం కాకుండా శాస్త్రీయ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో అవసరం.

గాలి కలుషితం కాకుండా, పొగరానటువంటి కార్లను రూపొందించవలసివుంది. కాని ఇంజనులను ఒక్క సాంకేతిక దృష్ట్యానేకాక, ఆరోగ్య సూత్రాల దృష్ట్యా కూడా రూపొందించవలసి వుంటుంది.

ఎలక్ట్రికల్ ఇంజన్లతో, ఎలక్ట్రిక్ బ్యాటరీలతో నడిచే కార్లను తయారు చేయవలసిన తరుణం ఆసన్నమైంది. ఇటువంటి కార్లను తయారుచేయడంతో గాలి కలుషితం కాదు. పైగా ఈ శతాబ్దంలో 90 దశకం నాటికి ఎలక్ట్రిక్ ఇంజన్లుగల కార్లు ఎక్కువగా వాడబడతాయి.

గాలి కలుషితంకాకుండా నివారించడానికి జరిగే అంతర్జాతీయ సదస్సులో సోవియట్ శాస్త్రజ్ఞులు, అర్థిక వేత్తలు పాల్గొంటారు. అటువంటి సమస్యలతో సంబంధాలు పెట్టుకుంటారు. శాస్త్రజ్ఞులు తమ పరిశోధనల ద్వారా, మనం పుట్టిన క్షణంనుండి, చనిపోయే క్షణంవరకూ మనం లోపలికి పీల్చే గాలిలో పరిశుభ్రత ఎంత అవసరమో మనం దానికి తెలియజేయాలి.

ముఖ్య ప్రకటన

కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం రసాయనాల మంత్రిత్వశాఖ జారీచేసిన 1970 మందుల (ధరల కంట్రోలు) ఆర్డరు ననుసరించి మందుల [illegible] వద్ద లభ్యమయ్యే ఏ మందునైనా అమ్మకదారు, ధరలపట్టీలో ధర మరియు స్థానిక పన్నులకంటే అధికంగా చిల్లరధరకు మందును అమ్మకూడదు. వినియోగదారులు సంప్రదించటానికి వీలుగా వ్యాపారస్తులు ధరల పట్టీలను ఉంచాలి.

1970 మందుల ధరల కంట్రోలు ఆర్డరును పకడ్బందీగా అమలు పరచాలంటే ప్రజా సహకారం అవసరం. ఎక్కడైనా వ్యాపారులు మందులను సరఫరా చేయటానికిగాని లేదా ధరల పట్టికలో నిర్ణయించిన ధరకంటే అధికంగా అమ్మితేగాని అలాంటి సంఘటనలను ఈ క్రిందివారికి తెలియజేయాలి.

వినియోగదారులు వ్యాపారస్తులనుండి నగదు రసీదులు తప్పక తీసుకోవాలి.

	టెలిఫోన్ నెంబర్లు
1. శ్రీ పి. యస్. రామచంద్రన్, డ్రగ్స్ కంట్రోలర్ (ఇండియా) డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, నిర్మాణ్ భవన్, న్యూఢిల్లీ-11.	375106 (ఆఫీసు) 76973 (రెసిడెన్సు)
2. డా॥ పి. కె. మిశ్రా, డ్రగ్స్ కంట్రోలర్, ఢిల్లీ, అడ్మినిస్ట్రేషన్, 15 అలీపూర్‌రోడ్, ఢిల్లీ.	223975 (ఆఫీసు) 386473 (రెసిడెన్సు)
3. డా॥ యస్. యస్. గొర్తోన్కర్ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ (ఇండియా) డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్, నిర్మాణ్ భవన్, న్యూఢిల్లీ-11.	375479 (ఆఫీసు) 76764 (రెసిడెన్సు)
4. డా॥ ఎ. ఎ. మోగే, అసిస్టెంట్ డ్రగ్స్ కంట్రోలర్ (ఇండియా) నార్త్ జోన్, నవయుగ్ మార్కెట్ ఘాజియాబాద్	85:763 (ఆఫీసుఘాజియాబాద్) 537554 (రెసిడెన్సు)
5. డా॥ యస్. సి. సేత్ అసిస్టెంట్ డ్రగ్స్ కంట్రోలర్ ఢిల్లీ అడ్మినిస్ట్రేషన్, 15, అలీపూర్‌రోడ్, ఢిల్లీ.	226018 (ఆఫీసు) 270244 (రెసిడెన్సు)

davp 70/542


వరి పండించే వ్యవసాయదారులు
చీడలు తెగుళ్లవలన వచ్చే నష్టాన్ని ఆపుటకు వాడబడు
BAYER
నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు
4/162 (760)

వరికి వచ్చే అన్ని చీడలను తక్కువ ఖర్చుతో బాగా నివారించడానికి వాడండి.
ఫాలిడాల్

వరి పంట అగ్గి తెగులు వలన నాశనం కాకుండా వాడండి.
హినోసాన్

తెల్లరంకి తెగులు ఇతర అన్ని చీడల నివారణకు స్ప్రేయర్‌తో లేక మిస్టు బ్లోయర్‌తో చల్లండి.
లెబేసిడ్

ఎల్లప్పుడూ ఫాలిడాల్, హినోసాన్, లెబేసిడ్‌లను వాటి ప్రతీ ప్యాక్‌తో వున్న కరపత్రాన్ని బాగా చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి.

వరికివచ్చే అన్ని చీడలు తెగుళ్ల నివారణకు మీరు బాగా నమ్మదగిన ఫాలిడాల్, హినోసాన్, లెబేసిడ్ మందులను స్ప్రే చేయండి.

విశాలాంధ్ర

1970 డిసెంబరు 17 గురువారం

రాజభరణాల రద్దు-సుప్రీంకోర్టు తీర్పు

రాజభరణాలను రద్దుచేస్తూ రాష్ట్రపతి జారీ చేసిన ఆర్డినెన్సు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు యివ్వటంతో రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక విషయాలే ముందుకు వచ్చాయి.

శ్రీ భూపేష్‌గుప్తా అన్నట్లు "చట్టానికి భాష్యం చెప్పటం సుప్రీంకోర్టు హక్కు. దేశ ప్రజలకు అత్యంత ఆశాభంగం కలిగించే విధంగా సుప్రీంకోర్టు తన ధర్మాన్ని నిర్వర్తించింది".

రాజభరణాల రద్దుకు ఉద్దేశించిన రాజ్యాంగసవరణ బిల్లుకు లోగడ లోకసభలో అవసరమైన మెజారిటీ వచ్చింది. రాజ్యసభలో గూడా భిన్నాంశం ఓటు మాత్రమే తక్కువయింది. విమాన సర్వీసులో సమ్మెవల్ల సభ్యులు హాజరుకాలేని కారణంగానే ఇది జరిగిందని అందరికి తెలిసిన విషయమే.

ఈ పరిస్థితుల్లో రాష్ట్రపతి ఆర్డినెన్సు అవసరమయింది. భరణాల రూపంలో గాని, ప్రత్యేక సౌకర్యాలు హక్కుల రూపంలో గాని వేల కోట్ల రూపాయలను ప్రభుత్వ బొక్కసంనుండి కొల్లగొట్టి ప్రజాధనాన్ని పైలాపచ్చీసుగా ఖర్చుపెట్టే ఒక దుర్నీతిని ఈ ఆర్డినెన్సు అడ్డుకొట్టింది.

మన జాతీయ లక్ష్యాలకు నాడూ - నేడూ ఈ సంస్థానాధీశులు బద్ధ శత్రువులే. బ్రిటిష్ పాలకులకు వారున్నంతకాలమూ వందిమాగధులై వ్యవహరించారు. తీరా ప్రజా వెల్లువకు పరపాలకులతోపాటు తామూ కొట్టుకుపోయే ప్రమాదం వచ్చేసరికి ఆనాడు స్వతంత్ర భారత ప్రభుత్వంతో రాజీపడి ఈ భరణాలూ ప్రత్యేక సౌకర్యాలూ పొందారు.

స్వతంత్ర భారతంలో ఇంతకాలమూ భోగలాలసులై పరాన్నభుక్కులుగా బ్రతుకుతూ దేశానికి గుదిబండగా, జాతికే కళంకంగా తయారయ్యారు.

పైపెచ్చు తమ హోదాలతో, అధికార దర్పంతో పదవుల కెగబాకి ప్రజాతంత్ర[illegible] ప్రగతికే ప్రమాదంగా పరిణమించారు. [illegible]లకు లైన ఈ దుష్టగ్రహాలకు

న్యాయ సూత్రాలపట్ల, రాజ్యాంగ సాంప్రదాయాలపట్ల విశ్వాసం పేరుతో జాతికే అవమానకరమైన వీరి ఉనికిని కొందరు సమర్థించటం కడు శోచనీయమైన విషయం. వింటేనే వొళ్లు గగుర్పొడిచే సంస్థాన ప్రజల హృదయ విదారక గాథలను మరుగుపరిచి, లోగడ సంస్థానాధీశులు తమ సర్వసత్తాక ప్రతిపత్తిని స్వచ్ఛందంగానే పరిత్యజించినట్లు చిత్రించటానికి కొందరు పూనుకోవడం మరీదారుణమైన విషయం.

రాజభరణాలరద్దు జరగకుండా అడ్డుకునేందుకు చేస్తున్న తంతునూ, కపటనాటకాన్నీ ఒకవైపు చూస్తూనే, ఈ విషయంలో వారి సమ్మతిని సంపాదించటం ఇప్పుడైనా అసాధ్యం కానక్కరలేదని సలహాలిచ్చే ప్రబుద్ధులు లేకపోలేదు.

ఒకనాడు సంస్థానాధీశులదురాగతాలనుతూర్పారబట్టిగూడా ఈనాడు వారి సమర్థనే తమకు పరమార్థమనుకునే పత్రికాధిపతులనూ, రాజభరణాల రద్దు వెనువెంటనే జరగాలని బల్లగుద్ది వాదిస్తూ తీరా తీర్మానం వచ్చేసరికి వోటు వ్యతిరేకంగా చేసిన దగాకోరు రాజకీయవేత్తలనూ ప్రజ లొక కంట కనిపెట్టివుండటం అవసరం.

ఎవరేమన్నా ఈ తీర్పు మాత్రం రాజ్యాంగంయొక్క స్వరూప స్వభావాలనేగాక రాజ్యాంగ యంత్రంలో ఉపాంగమైన న్యాయస్థానాల స్వరూప స్వభావాలనుగూడా నగ్నంగా బయటపెట్టింది.

ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వటం యిది మొదటి దఫాకాదు. గోలక్‌నాథ్ కేసులో యిదే జరిగింది. బ్యాంకుల జాతీయకరణపై యిచ్చిన తీర్పు యిలాంటిదే. తిరిగి ఈనాడు రాజభరణాల రద్దు సమస్య మీద గూడా న్యాయస్థానాలు తమ వర్గనైజాన్ని బయటపెట్టుకున్నాయి. సామాజిక ప్రగతికి వ్యతిరేకంగా తీర్పు ఇవ్వటం సుప్రీంకోర్టుకు పరిపాటి కావటం చూస్తున్నాం.

ప్రతివానికీ పనీ, జీవనభృతి, విద్యా, వైద్య సౌకర్యాల విషయంలో ఆదుకోలేని రాజ్యాంగ సూత్రాలు, ఉన్నత న్యాయస్థానాలు గుత్తసంస్థల, సంస్థానాధిపతుల ఆస్తిపాస్తులను కాపాడటంలో ముందుకువస్తున్నాయి. అందుకే రాజ్యాంగాన్ని సవరించవలసిన అగత్యాన్ని గురించి ఎందరో నొక్కి చెబుతున్నారు.

జాతీయ పురోభివృద్ధికి, ప్రజల ప్రయోజనాలకూ అవసరమైన అభ్యుదయకర చర్యలు తీసుకోవటంతో అడుగడుగునా అడ్డు తగులుతున్న రాజ్యాంగ సూత్రాలను సవరించవలసిన అవసరం ఎంతవుందో ఈ తీర్పువల్ల వ్యక్తమౌతుంది. తీర్పుపై వ్యాఖ్యానిస్తూ రాజభరణాలరద్దుకు ప్రభుత్వం కృతనిశ్చయంగా వుందని ప్రధాని పార్లమెంటుకు హామీ యివ్వటం హర్షనీయం.

ఈ విషయంలో నిర్దిష్ట చర్యలను రూపొందించేందుకు రాజభరణాల రద్దును సమర్థించేవారంతా సంప్రదించి సమిష్టి నిర్ణయానికి రావటం అవసరం. అలాంటి నిర్ణయానికి అత్యధిక ప్రజానీకం అండదండ లుంటాయనటంలో సందేహంలేదు.

బ్యాంకులు - వ్యవసాయ పరపతి - 3

వ్యవసాయంపై పెట్టుబడి అవసరాల పెరుగుదల

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ

అఖిలభారత గ్రామీణ పరపతి పరిశీలనాసంఘం అంచనాల ప్రకారం నాల్గవ ప్రణాళికాంతానికి వ్యవసాయ పరపతి అవసరాలు రు. 4000 కోట్లకు పెరుగుతాయని చెప్పింది. ఇందులో స్వల్పకాలిక రుణాలు రు. 2000 కోట్లు, మధ్యస్థంగా వుండేవి రు. 500 కోట్లు, దీర్ఘకాల రుణాలు రు. 1500 కోట్లు అవసరమని చెప్పింది.

ఈ అవసరాలను గూడ సహకార పరపతి సంఘాల ద్వారానూ, అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారానూ వినహాయిస్తేగాక మిగతా మొత్తం వాణిజ్య బ్యాంకుల ద్వారానే అందించవలసి వుంటుంది. మొదటి రెండు సంస్థల వల్లా నాల్గవ ప్రణాళికాకాలంలో సమకూర్చబడే పరపతి మొత్తం రు. 1075 కోట్లవరకూ వుంటుంది. దీనిని దృష్టిలో వుంచుకొన్నప్పుడు రైతులను వడ్డీవ్యాపారి బారినుంచి కాపాడాలంటే జాతీయం చేయబడిన బ్యాంకుల బాధ్యత ఎంతవుందో అర్థమవుతుంది.

బ్యాంకులు రైతులకు అప్పులివ్వటమేగాక వ్యవసాయాభివృద్ధికి అవసరమైన పథకాలకు సహాయపడటంలో గూడా ముందుకు రావలసి వుంటుంది. నీటి వనరుల పెంపుదల, విద్యుచ్ఛక్తి సప్లయి పెంపుదల, వ్యవసాయ పద్ధతులలో అభివృద్ధి, ఆధునిక వ్యవసాయ పరికరాల సప్లయి వగైరా బాధ్యతలు తీసుకోవలసి వుంటుంది. అలాగే గ్రామీణ ప్రాంతాలలో విద్యావసతులు అభివృద్ధి చేయటం, సాంఘికాభివృద్ధికి దోహదంచేసే కార్యక్రమాలలోగూడా బాధ్యతలు స్వీకరించవచ్చు. గృహ నిర్మాణ పథకాలు చేపట్టవచ్చు. వ్యవసాయానికి అనుబంధంగా వుండే అనేక కార్యకలాపాలను ప్రోత్సహించవచ్చు. గిడ్డంగుల నిర్మాణం, అమ్మకం యేర్పాట్లు, [illegible] కోళ్ళ పెంపకం, చేపల పెంపకం, తేనె పరిశ్రమ లాంటి పథకాలు ప్రోత్సహించవచ్చు.

దేశ ఆర్థిక పునరుజ్జీవనంలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ఆర్థిక సాంఘిక పురోభివృద్ధిలో కృషికి పూనుకోవటం ద్వారా గ్రామీణ ప్రజలకు బ్యాంకుల యెడ దృక్పథంలో మార్పు రావటమేగాక, బ్యాంకులను ఉపయోగించే అలవాట్లు పెరగటం, డిపాజిట్లు చేసే అలవాట్లు పెరగటం జరుగుతుంది. వడ్డీవ్యాపారుల ప్రైవేటు [illegible] ఎప్పుడైతే అడ్డు తొలగుతుందో, ఆ క్రమంలో [illegible] అవకాశం [illegible] బ్యాంకుల [illegible] అవకాశం వుండే.

అందువల్లనే గ్రామీణ ప్రాంతాల్లో బ్రాంచీలను ప్రారంభించటంవల్ల మొదట కొంతకాలం ఖర్చులు అధికం కావచ్చు. లాభాలు రాకపోవచ్చు. కానీ క్రమేణా పై కార్యకలాపాలు చురుకుగా చేపట్టటంతో వాటి ద్వారా రావాల్సిన పెరుగుదలతో పాటు, జాతీయార్థిక రంగంలో ఒక ముఖ్యపాత్ర నిర్వహించగలవు.

వ్యవసాయరంగం నుండి పెట్టుబడుల సమీకరణ అధికంగా చేసే అవకాశం గూడా ఏర్పడుతుంది.

బ్యాంకులను నిర్వహించేవారు వ్యవసాయ రుణాలివ్వటానికి కొత్తగావటంవల్ల వాటికి సంబంధించిన అనుభవం తక్కువ. జాతీయం చేయబడిన కొత్తలో భూవసతి వున్న రైతాంగానికి అప్పులివ్వటం ప్రారంభించారు. అప్పట్లో గ్రామాలలో వడ్డీరేట్లుగూడా వచ్చి పోయాయి. కొద్దిపాటి భూవసతి వున్నవారికిగాని, కవులు భూములు చేసేవారికిగాని అప్పటికీ, యిప్పటికీ గూడా అప్పులివ్వటానికి జంకుతున్నారు. వాస్తవంగా అప్పులు తీసుకోవలసిన అవసరం వీరికే ఎక్కువ.

జాతీయం చేయబడిన బ్యాంకులు సాంఘిక లక్ష్యాలు నెరవేర్చటంతో పాటు యిచ్చే అప్పులు తిరిగి రాబట్టుకోవలసిన బాధ్యత వున్న విషయం కాదనలేము. అందువల్ల అప్పులిచ్చే పద్ధతి, యోగ్యతా యోగ్యతలు గూడా ఆలోచించవలసిన అవసరం వుంటుంది. ఈ విషయాలపై ప్రభుత్వం ఒక నిర్దిష్ట విధానాన్ని రూపొందించి వాటికి ఆదేశాలివ్వవలసి వుంటుంది. ఇంతవరకూ ఆ పని చేయక పోవటంతో బ్యాంకుల నిర్వహణవల్ల ప్రయోజనం పొందవలసిన రంగాలు, వర్గాలు ప్రయోజనం పొందలేక పోతున్నాయి.

ఇంతవరకు భూములకు పట్టాలు పొందినవారు, కొద్దిపాటి స్వంతభూమి వున్నవారు, కవులుదారులు, వ్యవసాయ కార్మికులు జాతీయం చేయబడిన బ్యాంకుల నుండి పరపతి సౌకర్యం పొందగలిగేందుకు వీలుగా ఒక పథకాన్ని రూపొందించటం అవసరం. అదే విధంగా గ్రామీణ ప్రాంతంలోనూ, పట్టణాలలోనూ వృత్తిదారులకుగూడా ఉపయోగపడేలాగా వుండాలి. టాక్సీలూ రిక్షాలూ వాటిని నడిపే వారికే వుండేలాగా సహాయపడే పథకాలను తయారు చేయాలి.

సహకార సంస్థల ద్వారా ఈ పని ప్రయోజనకరంగా నిర్వహించవచ్చు.

రైతులకు వ్యవసాయంమీదగాని, దాని అనుబంధ పరిశ్రమలమీదగాని అప్పులిచ్చేటప్పుడు అతనికున్న సత్ఫలితాలనిచ్చేందుకు అవసరమైన సాంకేతిక సహాయం, సలహాలు ఎప్పటికప్పుడు యిస్తూ కనిపెట్టుకుని వుండే యేర్పాట్లు చేయవలసివుంది. ఉత్పత్తి చేసిన సరుకుకు సరైన ధర రాబట్టే సదుపాయం గూడా చూడవలసి వుంటుంది. పంట విడుదలైన మీదట వచ్చిన డబ్బునుండి అప్పులు జమ చేసుకునే యేర్పాట్లు బ్యాంకులు చేసుకోవచ్చు.

ఆహారధాన్యాల విషయంలో ఫుడ్ కార్పొరేషన్‌తో బ్యాంకులకూ సమన్వయం వుండాలి, అదేవిధంగా పత్తి పండించే ప్రాంతాలలో కాటన్ కార్పొరేషన్‌తో సమన్వయం వుండవచ్చు. ఇలాంటి వివిధ వ్యాపార పంటలకు సంబంధించి వివిధ ఏజెన్సీలకు అవసరమైన సంస్థల యేర్పాటుకు ప్రభుత్వం బాధ్యత వహించాలి దీనివల్ల రైతు తక్కువ ధరకు సరుకును అమ్ముకునే దుస్థితి తప్పుతుంది. వడ్డీ వ్యాపారి కబంధ హస్తాలనుండి విముక్తిచేయగలిగేది బ్యాంకులిచ్చే అప్పుల వసూలుగూడా సకాలంలో సక్రమంగా జరుగుతుంది.

వ్యవసాయ, తదితర అనుబంధ పథకాలు అమలు జరగటం కావటానికి వ్యవసాయశాఖ, ఇతర ప్రభుత్వ శాఖలతో సమన్వయం వుండాలి. ఇవన్నీ జరగాలంటే మానవ దృక్పథంతో వ్యవహరించగల బ్యాంకు మేనేజర్లు అవసరం. వారికి శిక్షణ, నిర్దిష్టమైన ఆదేశాలు యివ్వటం అవసరం.

అప్పు లివ్వటంలో వున్న గతిరీతుల ఎంత తగ్గితే అంతమంచిది. వ్యయప్రయాసలు తక్కువచేసి అనవసరమైన పేచీలకు తావు యివ్వకుండా చూడాలి

బ్యాంకులిచ్చే రుణాలలో 50 శాతం వ్యవసాయరంగానికి కేటాయించాలి. ఈ కేటాయింపునుండి అప్పులు భూస్వామ్య వర్గాలకు, ధనిక వ్యాపారులకు, వడ్డీ వ్యాపారులకు చేరకుండా జాగ్రత్త వహించాలి. సహకార సంఘాల పరపతిని వాటికి పెత్తనం చేస్తున్న పెద్దలంతా ఎలా దిగమింగుతున్నదీ అందరికి తెలుసు, పైగా రైతు [illegible] సిఫారసుల్ని ఉపయోగించుకుని, అతని పేరుతో రాబట్టిన పరపతిని స్వార్థపరులు వినియోగించుకోవటమూ సర్వసాధారణంగా జరుగుతున్న విషయమే. ఈ లొసుగులను సరిచేయవలసి వుంటుంది.

జాతీయం చేయబడిన బ్యాంకులు తమ కార్యకలాపాలు సమన్వయపరచుకోవాలి. ఒకచోట అనేక బ్యాంకుల బ్రాంచీలు యెవ్వరికి వారే పనిచేయటం కంటే యేరియాల కేటాయింపు పద్ధతి మంచిది. ఆయా బ్యాంకుల ద్వారా అవసరాలకు తగిన విధంగా ఈ కేటాయింపు జరగాలి.

ఎంత ఎక్కువగా వీలైతే అంతగా గ్రామీణ ప్రాంతాలలో బ్రాంచీలను పెట్టాలి.

అఖిలభారత గ్రామీణ పరపతి పరిశీలన సాధారణ వివేచన వ్యవసాయ రుణ విధానం విషయంలో కొన్ని నియమాలను పేర్కొన్నది.

అప్పు ఏ అవసరం కోసం తీసుకొంటున్నదో దానికి అనుగుణ్యంగా అప్పు తీర్చవలసిన గడువును నిర్ణయించి నిర్ణయించాలి. అప్పులు వడ్డీ రేటుతో యివ్వాలి. అప్పు యిచ్చేముందు అప్పులను పరిశీలించవచ్చుగాని, ఆ అర్హత హామీ పెట్టాల్సిన [illegible] దానిని వినియోగించే పని విజ్ఞత, రైతుసత్తువగాని విస్తీర్ణం, విధానాల ప్రాధాన్యత వహించాలి. ఈ అప్పును ఉపయోగించిన దానివల్ల అవసరమైన [illegible] వుండబోయేదే [illegible] అందరూ పెరగాలి. ప్రకృతి అనాహుతాలను గూడా పరిగణనలోకి తీసుకోవాలి. ప్రత్యేక నైపుణ్యం గల సంస్థల ద్వారా ఈ అప్పులివ్వ [illegible] పరిశీలించి చేయవచ్చు.

ఈ సూత్రాలమీద ఆయా ప్రాంతాలకు తగిన విధంగా అప్పులిచ్చే ఏర్పాట్లు చేయటం కష్టమైన పనికాదు. అయితే ప్రభుత్వం ఇంతవరకూ ఈ విషయంలో తగినట్లు ఆలోచించినట్లులేదు. ఒక విధానాన్ని నిర్ణయించుకోవలసిన అవసరం గుర్తించి పట్టుదలగాని కనిపించదు.

వార్సా రాజ్యాల శాంతి కృషి

యూరప్‌లో సత్పరిణామాలు కలిగిస్తున్నదని తూర్పు జర్మన్ కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఉల్‌బ్రిక్ట్ వివరణ

బెర్లిన్, డిసెంబరు 15

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ 14వ విస్తృత సమావేశం డిసెంబరు 11న ముగిసింది. నాలుగు రోజుల జరిగిన యీ సమావేశంలో గడచిన సంవత్సరంలో తూర్పు జర్మనీ సాధించిన అభివృద్ధిని సమీక్షించారు. 1971 లో అభివృద్ధి అనుకున్నంత వేగంగా. దేశ ఆర్థిక పరిస్థితిగురించి చర్చించి కొన్ని అంచనాలు వచ్చారు.

పార్టీ నిర్మాణం, సైన్యం పటిష్ఠత వగైరా అంశాలపై సమీక్ష జరిగింది. యూరప్‌లో శాంతిసాధనకు జరుగుతున్న కృషిలో తూర్పుజర్మనీ పాత్రగురించి కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు.

ఇటీవల జరిగిన వార్సాసంధి రాజ్యాల సమావేశంలో నిర్ణయాలను పార్టీ ప్రథమ కార్యదర్శి వాల్టర్ ఉల్‌బ్రిక్ట్ వివరిస్తూ వార్సా సమావేశ నిర్ణయాల ప్రాధాన్యాన్ని గురించి వివరించారు.

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి పరస్పర వైరుధ్యంగల ధోరణులతో కూడివున్నదని, ఉల్‌బ్రిక్ట్ చెప్పారు. ఒకప్రక్క యూరప్‌లో ఉద్రిక్తత తగ్గుతోంది. [illegible], మరొకవంక అమెరికా దురాక్రమణ చర్యలు, ఆగ్నేయాసియాలో, ఆఫ్రికాలో, ఉద్రిక్తత పెంచటానికి సామ్రాజ్యవాదుల యత్నాలు తప్పిస్తున్నవని అన్నారు.

పైకి శాంతి వచనాలు వలుకుతూ ఆచరణలో అమెరికా అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని అన్నారు.

నాటో దేశాలు [illegible] కొనసాగుతూ యూరప్‌లో [illegible] అవకాశాలను [illegible] కాకుండా విరోధించటం ఉన్నదని చెప్పారు.

విభిన్న సాంఘిక వ్యవస్థలున్న దేశాల మధ్య సహజీవనం సాధ్యం కాకుండా చేయటానికి అమెరికాలోని అభివృద్ధి నిరోధక వర్గాలు ప్రయత్నిస్తున్నాయి.

యూరప్‌లో హర్షణీయమైన కొన్ని పరిణామాలు సంభవించటానికి కారణం వార్సా దేశాల శాంతియత్నాలే కారణమని స్పష్టంచేశారు, సహాయపడే దోహదం. వాస్తవ పరిస్థితులను గుర్తించాలనే కృషి పశ్చిమ జర్మనీలో గూడా వాస్తవికంగా శాంతి యత్నాలకు అనుకూల పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

మాస్కో, వార్సా ఒప్పందాలు

మాస్కో, వార్సా ఒప్పందాలను పశ్చిమ జర్మనీ ప్రభుత్వం అంగీకరించిందంటే, పశ్చిమ జర్మనీ ప్రభుత్వం, దాని అనుచర వర్గాలకే కాక, నాటో దేశాల కొన్ని గుత్త వర్గాల ప్రయోజనాలకూ అనుకూలం కావటమే కారణమని ఉల్‌బ్రిక్ట్ చెప్పారు.

ఇంతవరకు బాన్ ప్రభుత్వం అవలంబించిన విధానంలోని కొన్ని అంశాలు భరించరానివి కావటంతో వాటిని వదులుకోవటానికి బ్రాంట్ ప్రభుత్వం అంగీకరించింది. అయితే అందుకు ప్రతిఫలం కోరుతున్నది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిలో ఎవరూ అలాంటి ప్రతిఫలం ముట్టచెప్పేందుకు సిద్ధంగా లేరని ఉల్‌బ్రిక్ట్ స్పష్టం చేశారు.

బ్రాంట్ - షీల్ ప్రభుత్వం ఉభయ జర్మనీల మధ్య సంబంధాల గురించిచేస్తున్న [illegible] ప్రకటనలను ఉల్‌బ్రిక్ట్ విమర్శిస్తూ అంతర్జాతీయ న్యాయ సూత్రాల ప్రాతిపదికంగా తూర్పుజర్మనీతో సమాన ప్రతిపత్తి ఎత్తిపై సంబంధాలు ఏర్పాటుచేసుకో[illegible] వత్తిడి, ఐ.రా.స.లో తూర్పు జర్మనీకి స్థానం యివ్వటానికి వీలు కల్పించటానికి బాన్ పాలకులు అభ్యంతరం లేదనటమే ఆ ప్రకటనల సారాంశమని చెప్పారు.

అయితే 'ఉభయ జర్మనీల ప్రత్యేక సంబంధాలుండాలంటూ, బ్రాంట్ చేస్తున్న ప్రతిపాదన తూర్పుజర్మనీని అవిభాజ్యం [illegible] తూర్పు జర్మనీ [illegible] ప్రాంతంకానవటం అసంభవమని అన్నారు.

అవమానకరమూ, అర్థరహితమూ అయిన ఏ షరతులను తూర్పుజర్మనీ అంగీకరించదని స్పష్టం చేశారు.

పశ్చిమ జర్మనీ - పోలెండ్ దేశాల మధ్య కుదిరిన ఒప్పందం ధ్రువీకరణ పూర్తయినతర్వాత ఆ రెండుదేశాలమధ్య దౌత్యసంబంధాలను తూర్పుజర్మనీకి అభ్యంతరంలేదని ఉల్‌బ్రిక్ట్ చెప్పారు.

బాన్ - వార్సాల మధ్య సంబంధాలు మెరుగుపడటానికి తూర్పుజర్మనీ బాన్‌ను గుర్తించటం చాలా అవసరమని స్పష్టం చేశారు.

పశ్చిమబెర్లిన్ సమస్య గురించి ప్రస్తావించి ఉల్‌బ్రిక్ట్ ఇలా అన్నారు:

"పశ్చిమబెర్లిన్ విషయంలో బాన్ పాలకులు పట్ల వ్యతిరేకంగా వ్యవహరించటం మానితే రవాణా - వాణిజ్యం విషయంలో ఉభయ జర్మనీలమధ్య అంగీకారం సాధ్యం అవుతుంది. నాలుగు దేశాల మధ్య రాయబారుల స్థాయిలో జరుగుతున్న చర్చలు మరింత ముందుకు సాగటానికి వీలవుతుంది. యూరప్ శాంతికి దోహదకారి అవుతుంది.

రవాణా - వాణిజ్యం విషయంలో ఒప్పందం ఉభయ జర్మనీలకు ప్రయోజనం. కాని బాన్ దర్పం ప్రదర్శించటం కాకుండా వారిపేర వైఖరి ప్రదర్శించుకున్నది. సమానత్వం, అంతర్జాతీయ న్యాయసూత్రాల ఆధారంగా ఏదో ఒక నాటికి ఒప్పందం ప్రారంభం అవుతుంది" అని తెలిపారు.

సూర్యాపేట పట్టణ [illegible] సమావేశం

సూర్యాపేట, డిసెంబరు 16

నల్లగొండజిల్లా సూర్యాపేట పట్టణ విద్యార్థి ఫెడరేషన్ కార్యకర్తల సమావేశం ఇటీవల జరిగింది. సమావేశానికి శ్రీ గోవర్ధన అధ్యక్షత వహించారు.

విద్యార్థి నాయకుడు శ్రీ జి. ప్రభాకర్ ప్రసంగిస్తూ విద్యార్థి సమస్య నానాటికీ తీవ్రమౌతున్నదని చెప్పారు. ప్రస్తుత విద్యా విధానం విద్యార్థులపై అధికభారాన్ని మోపుతున్నదని విమర్శించారు.

నవంబరు 26 హైదరాబాదులో విద్యార్థులపై పోలీసుల అమానుష దాడిని ఖండిస్తూ ఆ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలనీ, బనాయించిన కేసులు రద్దు చేయాలనీ సమావేశం డిమాండ్ చేసింది.

నారాయణరెడ్డికి సన్మానం

మార్కాపురం, డిసెంబరు 16

ఒంగోలు జిల్లా మార్కాపురం కన్యకా పరమేశ్వరీ కాలేజీ విద్యార్థి యూనియన్ సి. నారాయణరెడ్డికి సన్మానం చేసింది. సన్మాన సభకు శ్రీ జి. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ నారాయణరెడ్డి కవితా రీతులను గురించి అధ్యక్షులు వివరించారు. డాక్టర్ నారాయణరెడ్డికి విద్యార్థి సంఘం తరపున రు. 116 లు కానుక బహూకరించబడింది.

విద్యార్థులు ఇచ్చిన డబ్బును కాలేజీలో పేదవిద్యార్థికి ఇవ్వవలసినదిగా కళాశాల ప్రిన్సిపాల్‌కు డాక్టర్ నారాయణరెడ్డి ఇచ్చారు. కవిత్వాన్ని గురించి చెబుతూ కాలానుగుణముగా, ప్రజాసమస్యలకు ప్రతిస్పందించినది కవిత్వం అని డాక్టర్ నారాయణరెడ్డి చెప్పారు. తనను సన్మానించినందుకు కృతజ్ఞత చెప్పారు.

పెద్దాపురంలో సిల్కు మిల్లు ప్రారంభం

పెద్దాపురం, డిసెంబరు 13

పెద్దాపురం పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కాండ్రేకట్ల గుర్నాథం నిర్మించిన శివపార్వతీ సిల్కు మిల్లును ఈనెల 10వ తేదీ ప్రారంభోత్సవం జరిగింది. ఇండస్ట్రీస్ డిప్యూటీ డైరెక్టర్ (కాకినాడ) ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు మున్సిపల్ చైర్మన్ శ్రీ ముప్పన రామారావు అధ్యక్షత వహించారు. ఇండస్ట్రీస్ శాఖ యీ మిల్లు నిర్మాణానికి రు. 40 వేలు అప్పు ఇవ్వడం జరిగింది.

ఈ మిల్లు నిర్మాణానికి రు. 80 వేలు ఖర్చయింది. ఈ మిల్లులో రోజూ 120 [illegible] తయారౌతాయి.

భూస్వాముల ఆధీనంలో గల బంజరు ఆక్రమణ

రామన్నపేట తాలూకా తుర్కలరాపాక గ్రామంలో

రామన్నపేట, డిసెంబరు 16

నల్లగొండజిల్లా రామన్నపేట తాలూకా తుర్కలరాపాక గ్రామంలో స్థానిక భూస్వామి శ్రీ యాస లింగారెడ్డి అక్రమ స్వాధీనంలోగల 4 ఎకరాల బంజరుభూమిని పేదలు ఇటీవల ఆక్రమించడం జరిగింది.

ఈ భూ ఆక్రమణకు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ టి. యాదగిరి, జిల్లా యువజన నాయకులు శ్రీ బోమ్మ [illegible] తదితరులు నాయకత్వం వహించారు. ఈ ఆక్రమణలో 50 మంది పాల్గొన్నారు. ఈ భూమిలో 12 కుటుంబాలు సాగుకు పూనుకున్నారు.

బంజరుభూమి ఆక్రమించండి

శ్రీ కె. రామచంద్రారెడ్డి ఉద్బోధన

రామన్నపేట, డిసెంబరు 16

సేద్యానికి యోగ్యమైన బంజరును, భూస్వాముల ఆధీనంలో గల బంజరును పేదలు ఆక్రమించాలని రామన్నపేట తాలూకా దుప్పెల్లిలో జరిగిన బహిరంగ సభలో జిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ కె. రామచంద్రారెడ్డి ఉద్బోధించారు.

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకా దుప్పెల్లి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన డిసెంబరు 8వ తేదీ బహిరంగ సభ జరిగింది. సభకు శ్రీ ఉయ్యాల నర్సయ్య అధ్యక్షత వహించారు.

ఈ సభలో శ్రీ రామచంద్రారెడ్డి ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"సమూలమైన భూసంస్కరణల కొరకు ఆందోళనచేసి, సాధించి, భూమిపై వున్న గుత్తాధిపత్యాన్ని బద్దలుకొట్టాలి. ఇందుకు బలోపేతమైన ప్రజాఉద్యమాన్ని నిర్మించాల్సి వుంది".

ఈ సభలో జిల్లా యువజన సమాఖ్య కన్వీనర్ శ్రీ వి. సోమయ్యకూడా ప్రసంగించారు.

జనరల్ బాడీ సమావేశం

శ్రీ పి. లింగారెడ్డి అధ్యక్షతన కమ్యూనిస్టు పార్టీ ప్రాంతీయ జనరల్‌బాడీ సమావేశం జరిగింది. దాదాపు 10 గ్రామాలనుండి 120 మంది సభ్యులు హాజరైనారు. సమావేశంలో శ్రీ కె. రామచంద్రారెడ్డి రాజకీయ రిపోర్టు యిచ్చారు.

లింగంపల్లి వ్యవసాయ కార్మిక సంఘ సమావేశం

జనగాం, డిసెంబరు 16

వరంగల్ జిల్లా జనగాం తాలూకా లింగంపల్లి గ్రామంలో ఇటీవల వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తల సమావేశం జరిగింది, శ్రీ దావ కొమురయ్య అధ్యక్షత వహించారు.

సమావేశ ప్రారంభంలో శ్రీ యస్. [illegible] మృతికి సమావేశం సంతాపం ప్రకటించింది.

గ్రామంలో 200 వ్యవసాయ కార్మిక సంఘ సభ్యత్వం చేర్పించటానికి, వ్యవసాయ కార్మిక సంఘ పత్రికకు రు. 400 లు వసూలు చేయటానికి నిర్ణయం తీసుకున్నారు.

గీత కార్మికుల కనీస వేతనాల కమిటీ కార్యక్రమం

సూర్యాపేట, డిసెంబరు 16

గీత కార్మికులకు కనీస వేతనాలు నిర్ణయించటానికై నియమించబడిన కమిటీ క్రింది కార్యక్రమం ప్రకారం పర్యటన చేస్తుంది.

ఆయా స్థలాల్లో కార్మిక సంఘాల ప్రతినిధులు, అధికారులు, అనధికారులు తమ సాక్ష్యాలు యివ్వవచ్చును.

కార్యక్రమం

డిసెంబరు 18వ తేదీ ఉదయం హైదరాబాదులో బయలుదేరి రాత్రి కర్నూలులో క్యాంపు వుంటారు.

డిసెంబరు 19వ తేదీ మధ్యాహ్నం 12 గంటలవరకు కర్నూలులోవుండి అప్పుడు బయలుదేరి 4 గంటలకు శ్రీశైలం చేరుతారు. రాత్రి అక్కడనే క్యాంపువుంటారు.

డిసెంబరు 20వ తేదీ 10 గంటలకు శ్రీశైలంలో బయలుదేరి నంద్యాల మీదుగా మధ్యాహ్నం 3 గంటలకు అనంతపురం చేరుతారు. రాత్రి అక్కడనే వుంటారు.

21వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతపురంనుండి బయలుదేరి హిందూపురం 12 గంటలకు చేరుతారు.

హిందూపురంలో 3 గంటలకు బయలుదేరి [illegible], పుట్టపర్తి మీదుగా రాత్రి ధర్మవరంచేరుతారు. రాత్రి అక్కడవుంటారు.

22వ తేదీ ఉదయం 10 గంటలకు ధర్మవరంనుండి కదిరి, ఒంటిగంటకు చేరుతారు. 4 గంటలకు తిరిగి బయలుదేరి మదనపల్లి మీదుగా సాయంత్రం తిరుపతి చేరి అక్కడ క్యాంపు వుంటారు.

23వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు తిరుపతినుండి బయలుదేరి కాళహస్తి 4 గంటలకు చేరుతారు. 6 గంటలకు కాళహస్తి బయలుదేరి రాత్రి 8 గంటలకు నెల్లూరు చేరతారు. రాత్రి అక్కడ వుంటారు.

24వ తేదీ ఉదయం 10 గంటలకు నెల్లూరులో బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు గుంటూరు చేర్తారు. 3 గంటలకు గుంటూరులో బయలుదేరి రాత్రికి నాగార్జునసాగర్ చేర్తారు. రాత్రి అక్కడ వుండి 25వ తేదీ ఉదయం సాగర్‌నుండి బయలుదేరి హైదరాబాదు చేరుతారు.

ఆ యా సమయాల్లో గీత వేతనాల కమిటీకి సాక్ష్యాలు యిచ్చేవారు అవకాశం తీసుకోవచ్చును.

ఈ కమిటీలో అధ్యక్షులుగా రిటైర్డు కలెక్టర్ శ్రీ సత్యనారాయణ సభ్యులుగా శ్రీయుతులు ధర్మలింగం, గోవిందాచారి, రాఘవులు, రాములు, రామస్వామి, నారాయణ, రామారెడ్డి మొదలగువారు సభ్యులుగావున్నారు.

పెద్దాపురంలో టీచర్ల రిలే నిరాహారదీక్షలు

పెద్దాపురం, డిసెంబరు 16

పెద్దాపురంలో 3 నెలలనుండి ఉపాధ్యాయులకు జీతాలు యివ్వనందున మున్సిపల్ ఉపాధ్యాయులు ఈ నెల 6వ తేదీనుండి టీచర్లు రిలే నిరాహారదీక్షలు సాగిస్తున్నారు.

ఈ సంవత్సరంలో మున్సిపల్ కార్యవర్గం మూసుకోవటం పట్టణంలో తిరిగి కొంతమంది వద్ద రావలసిన పన్నులు రు. 3 వేలు వసూలు చేసినారు.

కాని ఒక దినపత్రికలో పెద్దాపురం మున్సిపల్ చైర్మన్ ఉపాధ్యాయులు కోరిన విధి వసూలు చేస్తున్నట్లు ఎడిటర్‌వార్తను స్థానిక ప్రజలు చూచి ఆశ్చర్యపోతున్నారు.

విద్యుత్ అధికార్ల అక్రమ చర్య

కరెంటు సప్లయి చేయకనే పైకం కట్టమని నోటీసు

కళ్యాణదుర్గం, డిసెంబరు 16

అనంతపురంజిల్లా కళ్యాణదుర్గం తాలూకా కంబదూరులో శ్రీ జె. నారాయణప్ప అనే రైతుకు సేద్యపుబావికి కరెంటు యివ్వకుండానే యిచ్చినట్లు రాజలాచేసుకొని కనీస చార్జీ చెల్లించే కట్టాలని డిపాజిట్ మొత్తంనుండి జమవేసుకొని మిగతా మొత్తం కొంత కట్టాలని అధికారులు నోటీసు ఇచ్చారు.

కరెంటు సప్లయి చేయకనే డబ్బులు వసూలు చేస్తామనడం, బెదిరించడం జరుగుతున్నదని పై అధికారులకు తెలియజేసినప్పటికీ ఇంతవరకు ఎట్టిచర్యా గైకొనటంలేదు.

భూపోరాటంలో జైలు శిక్షలు

కనిగిరిలో

కనిగిరి, డిసెంబరు 16

ఒంగోలుజిల్లా కనిగిరి తాలూకా తుమ్మగుంట గ్రామంలో భూపోరాటం సందర్భంలో తాలూకా కమ్యూనిస్టు పార్టీ నాయకుడు శ్రీ సయ్యద్ హనీఫ్, పట్టణ పార్టీ కార్యదర్శి శ్రీ యస్. అమీద్ గార్లు సహా 14 మందికి కనిగిరి మునిసిఫ్ మేజిస్ట్రేట్ 15 - [illegible] శిక్షవిధించారు.

స్వర్గీయ రాజు వర్ధంత్యుత్సవం

విజయవాడ, డిసెంబరు 16

విజయవాడలోని ఆంధ్ర సిమెంటు కంపెనీ వ్యవస్థాపకుడు డి. యస్. రాజు వర్ధంత్యుత్సవం యీ నెల 11వ తేదీన సిమెంటు కంపెనీ ఆవరణలో జరిగింది.

ఆరోజున పేదలకు అన్నదానం చేయబడింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. ఎంప్లాయీస్ యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ వై. సుబ్బారావు, కంపెనీ పెద్ద ఆఫీసు శ్రీ కె. యస్. యస్. భాస్కరరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ కె. వి. రావుగారి కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆటలపోటీలలో గెలుపొందిన వారికి వ్యక్తిగా రాజుగారి కుమారుడు శ్రీ సూర్యనారాయణరాజు బహుమతులు పంచారు.

తరువాత సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వబడ్డాయి.

కాలేజీలలో బోధనా భాషగా తెలుగు

యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు అంగీకరించినట్లు శాసనమండలిలో వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 15

కళాశాలల్లో తెలుగు బోధనా భాషగా వుండేందుకు రాష్ట్రంలోని మూడు యూనివర్సిటీల వైస్-ఛాన్సలర్లు అంగీకరించారు.

జూనియర్ కాలేజీలలో ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి ప్రస్తుతం మాస్టర్స్ డిగ్రీ ఫైనల్ పరీక్షకు కూర్చున్నవారిని నియమించటం జరుగుతుందని శాసన మండలిలో విద్యా మంత్రి తెలియ చేశారు.

ఉద్యోగాలలో నియమించిన వారిలో డిగ్రీ పూర్తిచేసిన తరువాతనే ప్రభుత్వం చేత గుర్తింపబడిన వేతనాలు లభిస్తాయి. అప్పటివరకు ఆ యస్ స్కేలు ఇవ్వబడతాయని ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బిల్లు 1970 పై జరిగిన చర్చకు సమాధానమిస్తూ శ్రీ నరసింహారావు అన్నారు.

బిల్లును శాసన మండలి ఆమోదించింది.

జూనియర్ కాలేజీల విద్యావిధానంపై ఈ బిల్లు అంతిమమయినదికాదని అన్నారు. ముందుముందు అవసరమయితే మార్పులు చేయకొనవచ్చును. జూనియర్ కాలేజీలు విశ్వవిద్యాలయాధికారం క్రింద వుండకుండా ప్రత్యేకబోర్డు క్రింద వుంటాయి. విశ్వవిద్యాలయాలకు వెళ్ళడానికి విద్యార్థులకు మధ్యలో ముఖ్యమైన మజిలీగా వున్నది. కనుక యీ బోర్డులో అన్ని రంగాలలోని అధికారులు బోర్డు సభ్యులుగా వుంటారు. తద్వారా విద్యల ఏ సబ్జెక్టును యేవిధంగా బోధించితే బాగుంటుందో ఆ రంగంలోని అధికారులు ఎప్పటికప్పుడు తమ అభిప్రాయాలను వెలిబుచ్చ గలిగి, విద్యను సరియైన దోవలో తీసుకు వెళ్ళేందుకు వీలవుతుందని మంత్రి పేర్కొన్నారు.

ప్రస్తుతం జూనియర్ కాలేజీలో సైన్సు లేబరేటరీలలో వస్తువులు తక్కువగా వున్నమాట నిజమేనని అంగీకరించారు. సాధ్యమయినంత త్వరలో వస్తువులన్ని తెప్పించడానికి ప్రయత్నిస్తామని విద్యామంత్రి అన్నారు.

అంతకు ముందు చర్చను ప్రారంభిస్తూ డిగ్రీ తరగతుల నుండి ఇంటర్మీడియట్ తరగతులు వేరు చేయాలని శ్రీ ముత్యాలరెడ్డి అన్నారు. ఈ కాలేజీలకు ప్రత్యేక ప్రతిపత్తి ఇవ్వాలనికూడా కోరారు.

బోర్డు ఛైర్మన్‌గా విద్యావేత్తను నియమించాలి. జూనియర్ కాలేజీల పై డి. ఇ. ఓ. లకు అధికారాలను తొలగించాలని ఆయన అన్నారు.

శ్రీ రాఘవాచారి ప్రసంగిస్తూ బోర్డు [illegible] ఉపాధ్యాయుడు [illegible] దగ్గరగా వున్న వ్యక్తి వుండాలని అన్నారు.

శ్రీ సింగరాజు రామకృష్ణయ్య ప్రసంగిస్తూ జూనియర్ కాలేజీలు యు. జి. సి. క్రింద రావాలని కోరారు. ఉపాధ్యాయులకు యు. జి. సి. వేతనాలివ్వాలన్నారు.

శ్రీయుతులు యస్. బి. పి. పట్టాభిరామారావు, రాజగోపాలనాయుడు, గిరిధరరావు, కూర్మాచార్యులు, కోటేశ్వరరావు, రామచంద్రారెడ్డి, డాక్టర్ దేవరాజ్ (నామినేటెడ్), ఎ. భుజంగరావు, డి. యస్. సుబ్రహ్మణ్యం, జాపూడి యజ్ఞనారాయణ ప్రభృతులు కూడ ప్రసంగించారు.

తుదకు బిల్లు శాసనమండలి ఆమోదాన్ని పొందింది.

మంత్రుల పర్యటనపై శాసనమండలి అధ్యక్షుని సలహా

హైదరాబాద్, డిసెంబరు 15

శాసన సమావేశం జరుగుతున్న సమయంలో మంత్రులు పర్యటనలకు వెళ్ళే అలవాటును విరమించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి శాసనమండలి అధ్యక్షుడు నేడు సూచించారు.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం శ్రీ రాజారావు (జనసంఘ్) యీ సమస్యను లేవనెత్తిన సందర్భంగా అధ్యక్షులు యీ సలహా యిచ్చారు. శాసన మండలి సమావేశం జరుగుతున్న సమయంలో మంత్రులు హాజరుకాక పోవటం వలన సభ్యులకు యిబ్బంది కలుగుతున్నదన్నారు శ్రీ రాజారావు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ లెజిస్లేచర్ సమావేశాలు జరుగుతున్న సమయంలో బయటకు వెళ్ళకుండా వుండటానికి మంత్రులు ప్రయత్నిస్తున్నారన్నారు. అయితే అధికార వ్యవహారాల వల్ల కొన్ని సందర్భాల్లో తప్పనిసరిగా హైదరాబాద్ నుండి వెళ్ళవలసి వస్తున్నదన్నారు.

హిమాచల ప్రదేశ్‌కు రాష్ట్ర ప్రతిపత్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

హిమాచల్ ప్రదేశ్‌కు పూర్తి రాష్ట్రప్రతిపత్తి నిచ్చే బిల్లును లోక్‌సభ నేడు ఆమోదించింది.

సభ్యుల హర్షధ్వానాల మధ్య బిల్లు ఆమోదింపబడినట్లు హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ అన్నారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజలు యీ రోజును జీవితాంతం గుర్తుంచుకోగలరని అన్నారు.

హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై. యస్. పార్మర్, ఆయన మంత్రివర్గ సహచరులు ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చుని కార్యక్రమాలను చూశారు.

చిట్‌ఫండ్ బిల్లుకు ఆమోదం

హైదరాబాద్, డిసెంబర్ 15

ఆంధ్రప్రదేశ్ చిట్‌ఫండ్ బిల్లును రాష్ట్ర శాసన మండలి నేడు ఆమోదించింది.

ప్రజలు చిట్‌ఫండ్ వ్యాపారం వలన మోసపోకుండా, వ్యాపారాన్ని క్రమబద్ధం చేస్తూ బిల్లును రూపొందించటం జరిగిందని హోంమంత్రి శ్రీ వెంగళరావు బిల్లును ప్రవేశ పెడుతూ చెప్పారు. ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నించేవారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకొనగలదన్నారు.

పి. డి. చట్టం రద్దు తీర్మానం త్రోసివేత

న్యూఢిల్లీ, డిసెంబరు 15

పశ్చిమ బెంగాల్ పి. డి. చట్టం, 'శాంతి భద్రతల' చట్టాన్ని తొలగించేందుకై మార్క్సిస్టు గ్రూపు సభ్యులు ప్రవేశపెట్టిన రెండు తీర్మానాలను లోక్‌సభ నేడు తిరస్కరించింది.

శ్రీ జ్యోతిర్మయిబసు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని 179-33 ఓట్లతోను, శ్రీ గణేష్ ఘోష్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని 176-31 ఓట్లతోను సభ తిరస్కరించింది.

చర్చలో హోంమంత్రి శ్రీ కె. సి. పంత్ జోక్యం చేసుకుంటూ, పశ్చిమబెంగాల్‌లో తలఎత్తిన "అసాధారణ పరిస్థితి" దృష్ట్యా యీ చట్టాలు అవసరమని సమర్థించుకున్నారు.

4½ కోట్ల బెంగాల్ ప్రజల హక్కులను యీ రెండు చట్టాలు హరించాయని శ్రీ జ్యోతిర్మయిబసు విమర్శించారు. రాష్ట్రంలో పోలీసుల చర్యలకు అంతులేకుండా వున్నదన్నారు.

దుర్గాపూర్‌లో సైనికులు స్త్రీలను మానభంగం చేస్తున్నారని శ్రీ గణేషఘోష్ విమర్శించారు.

మార్క్సిస్టు పార్టీ సభ్యుల తీర్మానానికి అనుకూలంగా ఓటుచేస్తూ సిండికేట్, జన. సంఘ తదితరులు వ్యతిరేకంగా ఓటుచేశారు.

ఓటింగ్ జరుగుతున్న సమయంలో మార్క్సిస్టుపార్టీ సభ్యులు "ఫాసిజం నశించాలి" అని నినాదాలిచ్చారు. అధికార కాంగ్రెస్ సభ్యులు "[illegible] నశించాలి" అని [illegible] నినాదాలిచ్చారు.

మద్రాసు రేవు కార్మికుల సమ్మె

మద్రాసు, డిసెంబరు 15

రాజభరణాల రద్దు ఉత్తర్వును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పుకు నిరసనగా మద్రాసు రేవులో పనిచేస్తున్న 3 వేల మంది కార్మికులు సమ్మె చేశారు.

సమ్మెవలన హార్బర్‌లో లోడింగ్ అన్‌లోడింగ్ కార్యక్రమాలు పూర్తిగా నిలిచిపోయాయి. రెండవ షిఫ్టులో పనిచేస్తున్న కార్మికులు సుప్రీంకోర్టు తీర్పువిని ఈ సమ్మెను ప్రారంభించారు. సమ్మెకు ఎ. ఐ. టి. యు. సి. అనుబంధ యూనియన్ పిలుపునిచ్చింది.

సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా నగరంలో వున్న నిషేధాజ్ఞలను ధిక్కరించి 150 మంది కమ్యూనిస్టులు, కాంగ్రెసు పార్టీ కార్యకర్తలు ప్రదర్శన చేశారు.

నిషేధాజ్ఞల ధిక్కారణ నేరం క్రింద ప్రదర్శకులను పోలీసులు అరెస్టు చేశారు.

శ్రీ గిరికి సుప్రీంకోర్టు తప్పు నొత్త

కోజికోడ్, డిసెంబరు 15

మాజీరాజుల గుర్తింపును రద్దుచేస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఉత్తర్వును కొట్టివేస్తూ నేడు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఇక్కడ ఆయుర్వేద చికిత్స పొందుతున్న రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి తెలియజేశారు.

మార్క్సిస్టు పార్టీ ప్రకటన

కొత్త చట్టం అమలులో వుండకుండా రాజభరణాలు రద్దుచేస్తూ వెంటనే నూతన శాసనాన్ని చేయాలని మార్క్సిస్టుపార్టీ ప్రభుత్వాన్ని కోరింది.

మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో కలకత్తాలో నేడొక ప్రకటన విడుదల చేస్తూ సుప్రీం కోర్టును పునర్వ్యవస్థీకరించాలని డిమాండ్ చేసింది.

శశిభూషణ్

రాజ్యాంగాన్ని మార్చవలసిన అవశ్యకతను సుప్రీంకోర్టు తీర్పు తెల్పిందని కాంగ్రెసు పార్లమెంట్ సభ్యుడు శ్రీ శశిభూషణ్ అన్నారు.

కరుణానిధి

రాజభరణాలను రద్దు చేసేందుకై రాజ్యాంగ పద్ధతుల ద్వారా చర్యలు తీసుకోవాలని డి. యం. కె. [illegible] పార్టీ అధ్యక్షుడు శ్రీ కరుణానిధి నేడు మద్రాసులో చెప్పారు.

సోషలిజం సిద్ధాంతం పట్ల విశ్వాసం వున్న వారెవరూ యీ వార్త పట్ల సంతోషించరని. సంతోషించే వారిపట్ల సానుభూతి చూపదని ఆయన అన్నారు.

రాజాజీ

సుప్రీంకోర్టు తన తీర్పు ద్వారా భారతదేశ గౌరవాన్ని కాపాడిందని శ్రీ సి. రాజగోపాలాచారి మద్రాసులో వ్యాఖ్యానించారు.

చరణ్ సింగ్

సుప్రీంకోర్టు తీర్పుదృష్ట్యా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాజీనామా యివ్వాలని బి. కె. డి. అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ లక్నోలో డిమాండ్ చేశారు.

సుప్రీంకోర్టు కొట్టివేసిన ప్రభుత్వ నిర్ణయం సామాన్యమైనదిగాదని, రాజ్యాంగ రీత్యా శ్రీమతి ఇందిరాగాంధీ రాజీనామా చేయాలని ఆయన అన్నారు.

గైక్వాడ్

ఈ రోజు మాజీ రాజులు సంతోషించవలసిన దినమని మాజీరాజుల కన్వీనర్ శ్రీ ఫతేసింగ్‌రావు గైక్వాడ్ నేడు అహమ్మదాబాద్‌లో అన్నారు.

జోకిమ్ ఆల్వా

"సుప్రీం కోర్టు తన తీర్పును యివ్వలేదు. తుది తీర్పు యిచ్చేది ప్రజలే. ప్రజల నుండి [illegible] ధనాన్ని కొద్దిమంది తీసుకోవటానికి అధికారం లేదు" అని పార్లమెంటు సభ్యుడు శ్రీ జోకిమ్ ఆల్వా అన్నారు.

యస్. కె. పాటిల్

ప్రభుత్వానికి ఇది మరొక గుణపాఠమని సిండికేట్ నాయకుడు శ్రీ యస్. కె. పాటిల్ బొంబాయిలో అన్నారు.

చర్చలకు మాజీ రాజుల సంసిద్ధత

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

మాజీరాజులు రాజభరణాలు, ప్రత్యేక సౌకర్యాలపై సంప్రతింపుల ద్వారా అంగీకారానికి వచ్చేందుకు తాము సంసిద్ధమేనని మాజీ రాజులు నేడు ప్రకటించారు.

ఢిల్లీలో వున్న అనేకమంది మాజీరాజులు సుప్రీంకోర్టు తీర్పు ప్రభావంపై చర్చించినట్లు తెలుస్తున్నది.

న్యాయ వేత్తల పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబర్ 15

రాజభరణాల రద్దుపై సుప్రీంకోర్టు న్యాయమూర్తులిచ్చిన [illegible] న్యాయశాస్త్రవేత్తలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు.

తీర్పు పర్యవసానంపై న్యాయవేత్తల అభిప్రాయాలు భిన్నంగా వున్నాయి.

రాజభరణాలు ఆస్తిహక్కుగా ప్రధాన న్యాయమూర్తి హిదయతుల్లా మరో న్యాయమూర్తి కె. యల్. హెగ్డేలు పేర్కొన్నారు. అయితే ఈ సమస్యపై యితర న్యాయమూర్తులు ఎటువంటి వ్యాఖ్యానాన్ని చేయలేదు. ఆస్తిహక్కుగా రాజభరణాలు వున్నట్లయితే గత పార్లమెంటు సమావేశంలో ప్రయత్నించిన విధంగా ఆర్టికల్ 291 ని రాజ్యాంగం నుండి తొలగించినంత మాత్రాన ఉపయోగం లేదని న్యాయశాస్త్ర పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. తీర్పు దృష్ట్యా ప్రాథమిక హక్కుల క్రింద రాజభరణాలు రాగలవని మరి కొంతమంది వాదిస్తున్నారు.

అటువంటి పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులతోపాటు రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్‌నైనా సవరించేందుకు పార్లమెంటుకు అధికారం వుండాలనే ఎ. ఎస్. పి. నాయకుడు శ్రీ నాథ్‌పాయ్ బిల్లును మొదట ఆమోదించవలసి వుంటుంది. గోలక్‌నాథ్ కేసుపై సుప్రీంకోర్టు తన తీర్పునిచ్చిన అనంతరం శ్రీ నాథ్‌పాయ్ తన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు.

తీర్పును న్యాయమంత్రిత్వ శాఖ పరిశీలించిన తరువాత చర్య విషయమై ప్రభుత్వం ఉన్నత స్థాయిలో నిర్ణయం చేస్తుందని భావిస్తున్నారు. తీర్పు ప్రభావాన్ని పరిశీలించేందుకు మంత్రివర్గ రాజకీయ ఉపసంఘం గురువారం సమావేశమవుతుందని తెలుస్తున్నది.

డిసెంబరు 18వ తేదీతో ముగియనున్న లోక్‌సభ సమావేశాన్ని పొడిగించకపోవచ్చునని విశ్వసనీయ వర్గాలు భావిస్తున్నాయి.

రాజభరణాల రద్దుకు కొత్త శాసనాన్ని ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయిస్తే జనవరిలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే అవకాశం లేక పోలేదని వీరు అంటున్నారు.

"బీహారులో అణువిద్యుత్ కేంద్రం అవసరం లేదు"

న్యూఢిల్లీ, డిసెంబరు 16

బీహార్‌లో బొగ్గు ఎక్కువగా లభిస్తున్న దృష్ట్యా అక్కడ అణువిద్యుత్ కేంద్రం నెలకొల్పవలసిన అవసరం లేదని స్టేట్ మంత్రి శ్రీమతి నందినీ శతపథి నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ రామ్ అవతార్ శాస్త్రి ప్రశ్నకు సమాధానంగా తెలియజేశారు.

రాష్ట్రంలో అణువిద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పవలసిందిగా ముఖ్యమంత్రి కేంద్రానికి విజ్ఞప్తి చేయలేదని అన్నారు. అయితే రాష్ట్రంలో అణువిద్యుత్ కేంద్రాన్ని నెలకొల్పాలని బీహార్‌కు చెందిన పలువురు పార్లమెంటు సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

విచారణలో ఉన్న నక్సలైట్లకు సౌకర్యాలు

జైళ్ళలో కల్పించాలని శ్రీ రాజేశ్వరరావు డిమాండ్

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 16

రాష్ట్రంలోని పలు జైళ్ళలో ప్రస్తుతం విచారణ సందర్భంగా వుంచబడిన ఉగ్రవాదులు, నక్సలైట్లకు అత్యధిక సౌకర్యాలు కల్పించేట్లుగా చూసేందుకు జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్‌తో చర్చించగలనని నేడు శాసనసభలో హోంమంత్రి శ్రీ వెంగళరావు హామీ యిచ్చారు.

శాసనసభలో కమ్యూనిస్టు నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, కమ్యూనిస్టు సభ్యులు మరి ముగ్గురు తెచ్చిన సావధాన తీర్మానానికి సమాధానంగా మంత్రి పై హామీ యిచ్చారు.

సావధాన తీర్మానంపై శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ప్రసంగిస్తూ, ప్రస్తుతం కేసుల విచారణలో వున్న ఈ ఉగ్రవాదులకు వారు కోరే వార్తాపత్రికలు, యితర సాహిత్యం అందజేయటం లేదని చెప్పారు.

ఈ కేసులలో ప్రస్తుతం విచారణ జరుగుతున్న వెయ్యి మందిలో [illegible] వందల మంది గిరిజనులని, వారి ఆహార అలవాట్లు తదితరాలు భిన్నంగా వుంటాయని శ్రీ రాజేశ్వరరావు చెప్పారు.

నక్సలైట్ల ఉద్యమాన్ని అణచివేయటం పేరుతో రాష్ట్రంలో పోలీసులు జరుపుతున్న దౌర్జన్యాలను శ్రీ రాజేశ్వరరావు ఖండించారు.

ఈ సమస్యను శాంతిభద్రతల సమస్యగా పరిగణించి పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లయితే, అది తీవ్రమైన తప్పు అవుతుందని ఆయన హెచ్చరించారు.

ప్రస్తుతం విచారణలో జైళ్ళలో ఉన్న వారందర్ని "మనుషులుగా" చూడాలని ఆయన డిమాండ్ చేశారు. వారు దోషులు కారు. వారు ప్రస్తుతం విచారణలో ఉన్నారు. వారికి ఆహారం, ఇతర సౌకర్యాలు కల్గచేయటంలో ప్రభుత్వం ఉదారంగా ఉండాలని శ్రీ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.

నక్సలైట్లు, ఉగ్రవాదుల కార్యకలాపాల [illegible] ఆ యా ప్రాంతాల నుండి కేంద్ర రిజర్వు పోలీసు బలగాలను ఉపసంహరించాలని, ఆ ప్రాంతాలను కల్లోల ప్రాంతాలుగా ప్రకటిస్తూ చేసిన ఉత్తర్వును ఉపసంహరించాలని శ్రీ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు.

నక్సలైట్ల చర్యలు శ్రీ పంత్ వివరణ

న్యూఢిల్లీ, డిసెంబరు 16

ప్రజాస్వామ్యంపై నమ్మకమున్న అన్ని పార్టీలు పశ్చిమబెంగాల్‌లో నక్సలైట్లను ఎదుర్కోవటంలో కలిసి రావలసిందిగా హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు లోక్‌సభలో విజ్ఞప్తి చేశారు.

శ్రీ యస్. యం. జోషి ప్రశ్నకు సమాధానమిస్తూ, శ్రీ పంత్, ప్రభుత్వం కేవలం చట్టాలచేత పరిస్థితిని ఎదుర్కొనలేదని అన్నారు.

గత కొంది రోజులుగా నక్సలైట్ల విధానాలను వ్యతిరేకిస్తూ ముందుకొస్తున్నారని, ఇది సంతృప్తికరమైన విషయమని శ్రీ పంత్ చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ అజయ్ ముఖర్జీ కూడా నక్సలైట్ల వ్యతిరేకత తెలిపారని ఆయన తెలియచేశారు.

కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఇంటింటికి తిరిగి నక్సలైట్ల వ్యతిరేకంగా ప్రజలను సమీకరిస్తున్నారు. మనము ఐక్యంగా నక్సలైట్ల వ్యతిరేకంగా నిలబడినట్లయితే పశ్చిమ బెంగాల్ ప్రజలు కూడా నక్సలైట్లను ఎదుర్కొంటారని శ్రీ పంత్ అన్నారు.

"మధ్యంతర ఎన్నికల సంగతి ఆ దేవునికే తెలియాలి"

న్యూఢిల్లీ డిసెంబరు 16

"మధ్యంతర ఎన్నికలు ఎప్పుడొస్తాయో ఆ దేవునికే తెలియాలి". నేడు కాంగ్రెస్ పార్లమెంటు సంప్రదింపుల సంఘం సమావేశంలో ప్రధాని శ్రీమతి గాంధీ అన్నట్లు తెలుస్తూంది. సమావేశం అణుశక్తి శాఖ కార్యాలయంలో జరిగింది.

"వచ్చే సంవత్సరం ప్రథమార్థంలో ఇక్కడి అణుశక్తి సంస్థలను చూడటానికి పార్లమెంటు సభ్యులు రారు. ఎందుకంటే ఆ సమయాన వారంతా తమ నియోజక వర్గాల్లో మధ్యంతర ఎన్నికల ప్రచారంలో మునిగి తేలుతుంటారు" అని ఒక సభ్యుడు వ్యాఖ్యానించారు.

"మధ్యంతర ఎన్నికలు ఎప్పుడొస్తాయో ఆ దేవుడు, మన ప్రధాని శ్రీమతి గాంధీలే చెప్పగలరు" అని మరొక సభ్యుడన్నారు.

వెంటనే ప్రధాని అందుకుని "ఈ విషయం ఆ దేవుడొక్కడికే తెలియాలి" అని [illegible].

ఆందోళనకరంగా వున్న శ్రీ దీప్తిఘోష్ పరిస్థితి

కలకత్తా డిసెంబరు 16

కేంద్ర గృహనిర్మాణశాఖ ఉప మంత్రి శ్రీ పరిమళ ఘోష్ కుమారుడు శ్రీ దీప్తిఘోష్ పరిస్థితి ఇంకా ప్రమాదకరంగానే వున్నది.

కుటుంబ నియంత్రణ లక్ష్యాల తగ్గింపు

ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 16

భవిష్యత్తులో కుటుంబ నియంత్రణ లక్ష్యాలను తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. కె. షా నేడు రాజ్యసభలో తెలియ చేశారు.

సుశిక్షితులైన సిబ్బంది, అవసరమైన యితర ఏర్పాట్లు లేకుండా అధిక లక్ష్యాలను నిర్ణయించటం మంచిదికాదని శ్రీ అర్జున్ అరోరా అభిప్రాయంతో శ్రీ షా ఏకీభవించారు. ఈ విషయాలన్నిటిని పరిశీలించిన అనంతరం లక్ష్యాలను తగ్గించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకున్నదని చెప్పారు.

జనాభా పెరుగుదల సమస్యను ఒకే సవాలుగా తీసుకొని యుద్ధ ప్రాతిపదికపై దాన్ని పరిష్కరించడానికి బదులు ప్రభుత్వం తేలిక భావం వహిస్తున్నదని శ్రీ మోహన్ ధారియా అన్నారు.

సభ్యుని అభిప్రాయం సరైనది కాదని మంత్రి తెలియచేశారు. అర్హులైన దంపతుల కుటుంబ నియంత్రణ కయ్యే వ్యయం రు. 115 దాకా అవుతుందని అంచనా వేయటం జరిగిందని చెప్పారు. దేశంలో 191 లక్షల అర్హత గల దంపతులున్నారని అన్నారు. కుటుంబ నియంత్రణకు మొత్తం రు. 1,350 కోట్లు అవసరం కాగా 4వ ప్రణాళికలో రు. 315 కోట్లు మాత్రమే కేటాయించటం జరిగిందని అన్నారు.

ఎగుమతుల అభివృద్ధికి బృహత్పథకం

లోక్‌సభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 16

నాల్గవ ప్రణాళికలో ఎగుమతుల ధ్యేయాన్ని సాధించేందుకు అన్నివిధాలా కృషి చేయటం జరుగుతుందనీ, అయితే ధ్యేయాన్ని చేరుకోవటం జరుగుతుందని నిక్కచ్చిగా చెప్పటం సాధ్యంకాదని విదేశీ వ్యాపార మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో చెప్పారు.

ప్రశ్నోత్తరాల సమయంలో జవాబిస్తూ నాల్గవ ప్రణాళికలో ఎగుమతుల వార్షిక అభివృద్ధి 7 శాతం పెంచాలనే ధ్యేయంగా పెట్టుకోవటం జరిగిందని చెప్పారు.

ఎగుమతుల అభివృద్ధికై బృహత్పథకం ఒకదానికి కొద్ది వారాలలో తుదిరూపం ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ ఏడు ఎగుమతులు పడిపోవడానికి ఆయన రెండు కారణాలు చెప్పారు.

కలకత్తాలో రేవు కార్మిక సమ్మెవల్ల ఎగుమతి ఆదాయంలో 49 కోట్ల రూపాయల నష్టం వచ్చిందనీ, ఉక్కువంటి ముడి పదార్థాలు కొరవడినందువల్ల సాంప్రదాయేతర వస్తువుల ఉత్పత్తి దెబ్బతిందని శ్రీమిశ్రా చెప్పారు.

సాంప్రదాయ ఎగుమతులైన జూట్, తేయాకు వంటి వాటికి ఇతర దేశాల పోటీ హెచ్చుగా వున్నందున ఎగుమతులు దెబ్బతిన్నాయన్న, దేశంలో ఉత్పత్తి ఖర్చు పెరగడంవల్ల కాదని మంత్రి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో పొగాకు

ఆంధ్రప్రదేశ్ అంతటా ప్రభుత్వ వ్యాపార కార్పొరేషన్ (ఎస్. టి. సి.) పర్యటించి గత మూడు సంవత్సరాలుగా పొగాకు ఉత్పత్తిదార్లవద్ద ఉన్న నిల్వలను విడిపించటం సాధ్యమవుతుందేమో పరిశీలించారని మంత్రి చెప్పారు. ఆ పొగాకు అమ్మటానికి పనికిరాదనే అభిప్రాయంతో వారు తిరిగి వచ్చారని, అయితే పొగాకు ఎగుమతి మార్కెట్‌లోకి ప్రభుత్వ వ్యాపార కార్పొరేషన్ ప్రవేశిస్తుందని, ప్రైవేటు ఎగుమతిదార్లు కూడా పొగాకు ఎగుమతులు కొనసాగిస్తారని శ్రీ రంగా ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.

శుక్రగ్రహానికి వీనస్-7 చేరిక

మాస్కో, డిసెంబరు 15

మానవ రహిత సోవియట్ అంతరిక్ష నౌక వీనస్-7 యీ రోజు శుక్రగ్రహానికి చేరుకున్నట్లు టాస్ ప్రకటించింది.

120 రోజుల ప్రయాణం అనంతరం వీనస్-7 తన గమ్యాన్ని చేరుకోగలిగింది.

శుక్రగ్రహం వాతావరణంలోకి అంతరిక్ష నౌక ప్రవేశించిన అనంతరం ప్రధాన నౌకను వేరు చేసి ప్యారాషూట్‌లను తెరిచారు.

ప్రధాన నౌక నుండి 35 నిమిషాల వరకు సిగ్నల్సు వచ్చాయి. ఈసిగ్నల్సుసంకేతాలను అధ్యయనం చేయటం జరుగుతున్నదని టాస్ తెలియ చేసింది.

మగువగా మారిన మగవాడు

టెల్‌అవీవ్, డిసెంబరు 16

తాను ఒకస్త్రీనే అని ఇజ్రాయిల్‌కు చెందిన విక్టోరియా ఎంత చెప్పుకున్నా కూడా ఇజ్రాయిల్ అంతరంగిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ నమ్మడంలేదు.

ఆపరేషన్ చేయించుకోవటం ద్వారా విక్టర్‌గా ఉన్న పురుషుడు, విక్టోరియాగా మారిపోయింది, కానీ ఈ విషయం ప్రభుత్వ రికార్డు కెక్కలేదు.

1948లో విక్టర్ అనే ఈ వ్యక్తి బుఖారెస్టు నుంచి ఇజ్రాయిల్‌కు వచ్చి, అక్కడ కొన్నాళ్ళుండి పశ్చిమ యూరప్‌కు వెళ్ళి, పశ్చిమ జర్మనీలో ఆపరేషన్ చేయించుకుని స్త్రీగా మారిపోయింది. అక్కడ 'ఆమె' ఒక జర్మన్ దేశస్థుని వివాహం కూడా చేసుకుంది.

సభాహక్కుల తీర్మానం అనుమతికి నిరాకరణ

హైదరాబాద్, డిసెంబరు 16

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం తాలూకు వార్షిక ఆడిట్ రిపోర్టు [illegible] ప్రభుత్వం వైఫల్యం చెందినందుకుగాను నేడు శాసనమండలిలో ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన సభాహక్కుల తీర్మానాన్ని అనుమతించడానికి శాసన మండలి చైర్మన్ శ్రీ రంగారెడ్డి నిరాకరించారు.

శ్రీ సుధాకర్, రామారావు, రాఘవాచారి, రాజగోపాల్‌నాయుడు, బాపనయ్య ప్రభృతులు ఆ తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రయత్నించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిట్ రిపోర్టును సభకు సమర్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిదని, ప్రభుత్వం అలా చేయలేక పోయింది. కాబట్టి ఆ విషయాన్ని సభాహక్కుల కమిటీకి నివేదించాలని స్వతంత్ర సభ్యుడు శ్రీ రాజగోపాల్‌నాయుడు వాదించారు.

ఆ ఆడిట్ రిపోర్టును పంపించటంలో జాప్యం జరిగిన విషయం వాస్తవమేనని వ్యవసాయమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ఒప్పుకున్నారు.

ఆడిట్ జరిగిన తర్వాత, కొన్ని అభ్యంతరాలు వచ్చాయని అందువల్ల జాప్యం జరిగిందని ఆయన సమర్థించుకోడానికి ప్రయత్నించగా, ఇలాంటి చిక్కులు ఎదురౌతాయని ప్రభుత్వం ముందుగానే ఊహించి వుండవలసింది అని చైర్మన్ శ్రీ పిడతల రంగారెడ్డి అన్నారు.



టీవియస్ రిట్రెడింగ్
మీ టైరులకు సరిక్రొత్త
సరిక్రొత్త మనుగడ
ఇస్తుంది

టివియస్ రిట్రెడులు బాగా అందంగా వుంటాయి—కాని రిట్రెడింగులో మేము తీసుకొనే శ్రద్ధ జాగ్రత దానిని అందగింప జేయటానికే కాదు, విశిష్టతమమైన పనితనముతో అదనపు మైలేజీనిచ్చి లాభదాయకంగా వుంటుంది.

మీరు మాకు ఇచ్చే ప్రతీ టైరూకూడా ట్రెడ్‌ను వదులుచేసే ఇసుక రేణువులు ఇతర బాహ్య పదార్థాలు లేకుండా జాగ్రత్తగా రెండుసార్లు పరీక్ష చేయబడుతుంది. టివియస్ సంస్థలో మంచి అర్హతలను పొందిన సాంకేతిక నైపుణ్యులు అత్యాధునికమైన మెషినులమీద పనిచేస్తారు. ఇది మీకు తెలుసా? బాగా మన్నటానికి టివియస్ క్యామెల్ బ్యాక్‌ను తమంతట తామే స్వంతంగా తయారుచేసుకుంటారు.

- టివియస్ రిట్రెడ్డులు ఇతరవాటికంటె మీరు వెచ్చించే ప్రతీ ఒక్క రూపాయికి అధికంగా మైలేజీనిస్తాయి.

భారతదేశంలో పెద్ద రిట్రెడ్ వ్యాపారస్థులు.

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
బెంగళూరు-కోయంబత్తూరు-కలమసేరి-మదరాసు-పుదుక్కోట్టై-సేలం-సికిందరాబాదు-తిరునల్వేలి-విజయవాడ.

TVS

ఖమ్మం జిల్లాలో పోలీసుల దమనకాండ

విచారణకై డిమాండ్

హైదరాబాదు, డిసెంబరు 15

ఖమ్మం జిల్లాలో తరచుగా జరుగుతున్న పోలీసు దమనకాండపై విచారణ జరిపేందుకు శాసన సభ్యులతో కూడిన ఒక కమిటీని వేయవలసిందిగా పలువురు శాసన సభలో విపక్ష ప్రతినిధులకు చెందిన పలువురు సభ్యులు స్పీకరుకు విజ్ఞప్తి చేశారు.

ఖమ్మంతాలూకాలో బన్నాస్వరంలో నవంబరు 31 వ తేదీ రాత్రి పోలీసు కాల్పుల్లో 8 మందికి గాయాలు తగిలిన విషయంపై సావధాన తీర్మానంపై చర్చ జరిగింది.

హోంశాఖమంత్రి శ్రీ జె. వెంగళరావు సమాధానమిస్తూ తాను, మార్క్సిస్టుసభ్యులు శ్రీ రజబలీని కలిసి ఆ ప్రాంతానికి వెళ్ళి విచారణ చేస్తామని హామీ యిచ్చారు. హామీ దృష్ట్యా శాసనసభ్యుల కమిటీ అవసరం లేదని అధ్యక్షస్థానంలోని డిప్యూటీ స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ అన్నారు.

సావధాన తీర్మానంపై మాట్లాడుతూ శ్రీ వెంగళరావు వర్గానికి అనుకూలంగా అక్కడి పోలీసులు వ్యవహరిస్తున్నారని, బసాపురం, పమ్మి, అన్నపేట, కలాలన్యరం గ్రామాలకు చెందిన ప్రజలపై కక్షకట్టి హింసాత్మకంగా పోలీసులు ఎదురుతున్నారని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

మంత్రి శ్రీ వెంగళరావు సమాధానమిస్తూ, నవంబరు 31వతేదీ సాయంకాలం సుమారు 300మంది సాయుధులై పోలీసులపై దాడి చేయటానికి వచ్చారని పోలీసులు ముందుగా హెచ్చరిక చేసి ఆత్మరక్షణకు కాల్పులు జరిపారని అన్నారు.

సింగరేణి కాలరీస్ మేనేజ్‌మెంటు మొండివైఖరి

రాజ్‌బహదూర్‌గౌడ్ హెచ్చరిక

హైదరాబాద్, డిసెంబర్ 15

సింగరేణి కాలరీస్ మేనేజ్‌మెంటు మొండివైఖరి మూలంగా వచ్చే జనవరి మొదట్లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఒక రోజు నిరసన సమ్మె చేయవలసి వస్తుందని, ఆ యూనియన్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌బహదూర్ గౌడ్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

ఆయన యింకా యిలా అన్నారు:

"సింగరేణి కాలరీస్ మేనేజిమెంటు, కార్మికుల కోర్కెలపట్ల మొండి వైఖరిని అవలంబిస్తున్నది. ఫలితంగా పారిశ్రామిక సంబంధాలు చెడిపోతున్నాయి. కొన్ని సందర్భాలలో మేనేజిమెంటు రెచ్చగొట్టేధోరణికి పాల్పడుతున్నది. పనిభారం పెంచాలని చూస్తున్నది. ఫలితంగా కార్మికులు ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవలసి వస్తున్నది.

ఈ దృష్ట్యా, పారిశ్రామికశాంతి కావాలనే వారి కోర్కెలు, ఉత్పత్తినిల్ల వారు వెల్లడించే విచారం బూటకమన్న మాటేమీకాదు. అనేక కుంటి సాకులతో ఉద్యోగ విరమణ వయో పరిమితిదాటిన కార్మికులకు ఎరన్డ్ గ్రాట్యుయిటీని చెల్లించడానికి నిరాకరిస్తున్నారు. వేతనబోర్డు అవార్డుక్రింద నిర్ణయించిన వేతనాలలోని అవకతవకలను తొలగించడానికి తిరస్కరిస్తున్నారు.

దీర్ఘకాలంగా వివిధ రకాల కార్మికుల డిమాండ్లు అపరిష్కృతంగా వున్నాయి. సామరస్యపూర్వకమైన పరిష్కారం కనుగొనేందుకు ఢిల్లీనుండి హైదరాబాద్‌కు చీఫ్ లేబర్ కమిషనర్ వచ్చినా మేనేజ్‌మెంటు అందుకు వ్యతిరేకిస్తున్నది.

మందమర్రిలోని కోల్‌కట్టర్సును వారు రెచ్చగొడుతున్నారు. కార్మికులను కోపోద్రిక్తులను చేస్తున్నారు.

ఈ పరిస్థితులలో 1971 జనవరి ప్రారంభంలో ఒక రోజు నిరసనసమ్మె చేయవలసినదిగా యూనియన్‌కు సలహాయిస్తున్నాము.

మేనేజ్‌మెంటు తన వైఖరిని మార్చుకొనకపోతే, దానివలన ఉత్పన్నమయ్యే పరిణామాలకు, ఉత్పత్తి పడిపోవడానికి అదే బాధ్యత వహించాల్సి వుంటుంది.

రూ. 51 లక్షలతో పథకం

నిరుద్యోగ ఇంజనీర్ల సహాయార్థం

కోజికోడ్, డిసెంబరు 15

నిరుద్యోగులైన సాంకేతిక నిపుణులకు ఉద్యోగాలు కల్పించేనిమిత్తం కేరళ రాష్ట్ర ఇంజనీరింగ్, సాంకేతిక నిపుణుల పరిశ్రమల సహకార సొసైటీ 51 లక్షల రూపాయలతో ఒక పథకం రూపొందించిందని సొసైటీ కార్యదర్శి శ్రీ వి. కె. చంద్రశేఖర్ యిక్కడ చెప్పారు.

తిరువనంతపురంలో స్కూటర్ ఫ్యాక్టరీ, త్రిక్కాకరలో ఇంజనీరింగు వర్కుషాపు, మల్లాపురంలో సివిల్ కన్‌స్ట్రక్షన్ యూనిట్, ఒట్టపాలెంలో ఫౌండరీ, ఆలప్పీ ఇంజనీరింగ్ వర్కుషాపులు పని ప్రారంభించాయని ఆయన చెప్పారు.

ఈ సొసైటీ 2½ సంవత్సరాల క్రితం స్థాపించబడిందని ఇంతవరకు 2.5 లక్షల రూపాయలను సేకరించటం జరిగిందని, దీనికి మూడురెట్లు ఇవ్వాలని ప్రభుత్వం వాగ్దానం చేసిందని శ్రీ చంద్రశేఖర్ చెప్పారు. ఆలెప్పీలో నిర్మించనున్న స్కూటర్ ఫ్యాక్టరీకి డిసెంబరు 25 వ తేదీన శంకుస్థాపన జరుగుతుందని ఆయన తెలియచేశారు.

ప్రభుత్వం ఇచ్చే డబ్బుకాక సొసైటీ పథకాలను అమలు జరిపేందుకు మరో 2 లక్షల రూపాయలు అవసరమవుతాయని ఆయన చెప్పారు.

ఆంధ్రా యూనివర్సిటీ

బి. ఇడి. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, డిసెంబరు 15

1970 అక్టోబరులో జరిగిన బి. ఇ. డి. పరీక్షలో ఉత్తీర్ణులైన వారి నంబర్లు యీ క్రింద యిస్తున్నాం.

పార్టు I

ప్రథమ శ్రేణి: లేరు

ద్వితీయశ్రేణి: 8 23 32 38 42 57 58 60 64 71 83 121.

తృతీయ శ్రేణి: 1 6 7 9 10 11 12 13 15 19 20 21 22 24·25 26 27 28 29 30 31 33 34 35 37 38 39 41 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 58 61 62 63 66 67 68 69 70 72 73 74 75 76 77 78 79 80 81 82 84 85 87 నుండి 100 01 నుండి 04 06 నుండి 20 24 నుండి 33 35 36 37 నుండి 41 42 44 45 47 51 నుండి 64

5 వ నెంబరు ఫలితం తర్వాత ప్రకటించబడును.

పార్టు II

ప్రథమశ్రేణి: లేరు

ద్వితీయశ్రేణి: 22 23 24 25 26 27 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 59 60 61 62 63 64 65 66 67 68 69 70 71 72 73 74 75 76 77 78 79 80 81 82 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 97 98 99 100 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31 69

తృతీయశ్రేణి: లేరు.

అగ్ని ప్రమాదంలో 450 ఇళ్ళు దగ్ధం

గుంకలాం గ్రామంలో

విజయనగరం, డిసెంబరు 15

ఇక్కడకు సమీపంలోనున్న గుంకలాం గ్రామంలో ఈ నెల 12 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 450 ఇళ్ళకు పైగా దగ్ధమయ్యాయి.

ఆస్తి నష్టం లక్షరూపాయలకు పైగా వుంటుందని అంచనా వేశారు.

విజయనగరం అగ్నిమాపక దళంవారు మంటలను ఆర్పటకు వెళ్ళగా అక్కడ నీళ్ళు లేకపోయినందువల్ల వీరి శ్రమ ఫలించనట్లు తెలుస్తున్నది.

బత్తిగల్లూరులో 222 ఇళ్ళు దగ్ధం

సోంపేట, డిసెంబరు 15

సోంపేట తాలూకా బత్తిగలూరు గ్రామంలో ఈ నెల 9 వ తేదీన జరిగిన అగ్ని ప్రమాదంలో 222 ఇళ్ళు దగ్ధమైపోయినవి. ఈ ఇళ్ళన్నీ జాలరులకు చెందినవే.

స్థానిక ప్రజలు, ప్రభుత్వాధికారులు మూడురోజులపాటు భోజన వసతులు కల్పించారు. తహసీల్దారు 11 వేల 20 రూపాయలను పంచిపెట్టారు.

టాక్సీ ప్రమాదంలో స్త్రీ మృతి

మాచవరం గ్రామంలో

అంబాజీపేట, డిసెంబరు 15

మాచవరం గ్రామానికి చెందిన శ్రీమతి కుసుమె గుర్వమ్మ పైగా ఎ.పి. 829 నంబరుగల టాక్సీ పోగా అక్కడికక్కడే మరణించింది.

ఈ ప్రమాదం ఈ నెల 13 వ తేదీ ఉదయం జరిగింది. టాక్సీ డ్రైవరు శ్రీగర్లం జాన్‌ను అరెస్టు చేశారు. అంబాజీపేట పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శేషారావు ఐ. పి. సి 304 సెక్షను క్రింద కేసు రిజిష్టరు చేశారు.

అమలాపురం డి. ఎస్. పి. సర్కిల్ ఇన్‌స్పెక్టరు పర్యవేక్షణ క్రింద ఈ కేసును అంబాజీపేట పోలీసులు విచారణ జరుపుతున్నారు.

ఐ. ఎ. ఎస్. అధికార్లపై విచారణ

శాసనమండలిలో ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాదు, డిసెంబరు 15

రాష్ట్రంలో ఐ. ఎ. ఎస్. అధికార్ల అవినీతి, అధికార దుర్వినియోగానికి సంబంధించిన ప్రశ్నల వర్షాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు శాసనమండలిలో ఎదుర్కొనవలసి వచ్చింది.

ఆరోపణలపై దర్యాప్తు జరుగుతున్న అధికార్ల పేర్లు, ఇతర వివరాలను చెప్పటానికి ముఖ్యమంత్రి నిరాకరించారు. ముఖ్యమంత్రి సమాధానంచెప్పిన అనంతరం శాసనమండలి అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ తాను ఈ విషయాన్ని పరిశీలించ గలనని అన్నారు.

అవినీతి, అధికార దుర్వినియోగం ఆరోపణలపై 15 మంది ఐ. ఎ. ఎస్. అధికార్లపై కేసులు పెండింగ్‌గా ఉన్నాయని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి శ్రీ మాన్యాచార్యులు ప్రధాన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ 15 కేసులను ప్రభుత్వం విచారణ జరుపుతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందులో 8 కేసులను అఖిల భారత సర్వీసు క్రమశిక్షణ అప్పీలు రూల్సుక్రింద నియమించబడిన విచారణ అధికార్లకు ఇదివరకే సమర్పించటం జరిగిందని ముఖ్యమంత్రి చెప్పారు.

మరో రెండు కేసులలో ఆరోపణలను పేర్కొనటం జరిగిందని విచారణ అధికార్లను నియమించవల్సి ఉందని చెప్పారు.

మిగిలిన అయిదు కేసులలోను దర్యాప్తు జరుగుతున్నదన్నారు.

అయితే కేంద్ర గూఢచారిశాఖ ఈ దర్యాప్తులో ప్రవేశించలేదని అనుబంధ ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి చెప్పారు.

మద్రాసులో అంతర్జాతీయ యువజన కేంద్రం

వచ్చే సంవత్సరంలో

మద్రాసు, డిసెంబరు 15

మద్రాసులో వచ్చే సంవత్సరంలో అంతర్జాతీయ యువజన కేంద్రాన్ని నిర్మించనున్నారు. ఇందుకు 10 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

గత వారం ఢిల్లీలో జరిగిన జాతీయ యువజన వ్యవహారాల సమాలోచన కమిటీ సమావేశంలో ఇతర దేశాల యువకుల అభిప్రాయాలను మనదేశ యువకులు తెలుసుకునే నిమిత్తం, మద్రాసులో ఈకేంద్రాన్ని నెలకొల్పాలని తమిళనాడు కార్మిక మంత్రి శ్రీ యస్. వి. నటరాజన్ చెప్పారు.

మహిళల స్వయం ఉపాధి కల్పన పథకం

లఘు పరిశ్రమల కార్పొరేషన్ చే

హైదరాబాద్, డిసెంబరు 15

మహిళల గిల్డ్ ద్వారా మహిళలకు, బాలికలకు స్వయంఉపాధిని కల్పించే నిమిత్తం ఒక పథకాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అభివృద్ధి సంస్థ నిర్ణయించింది. ఎగ్జిబిషన్ గ్రౌండ్సులో గాని మల్లేపల్లిలోగాని ఈ మహిళా గిల్డును నెలకొల్పుతారు. మల్లేపల్లి ప్రాంతంలో నెలకొల్పిన "క్రాఫ్ట్స్‌మన్‌గిల్డ్" తరహాలో దీనిని ప్రారంభిస్తుంది.

ఐ. టి. ఐ. క్వాలిఫికేషన్, లేక డిప్లమో లేక డిగ్రీ వున్న మహిళలు, బాలికలు తమ దరఖాస్తులను పంపుకోవచ్చును.

లఘుపరిశ్రమల అభివృద్ధి సంస్థ ప్రతినిధి ఐ. ఎన్. యస్. విలేకరితో మాట్లాడుతూ, మొదటి దఫాగా కనీసం 60 మందిమహిళలు వుండగలరని తెలియచేశారు. డిసెంబరు 25 వ తేదీలోగా మహిళలు తమ దరఖాస్తులు పంపుకోవలసి వుంది.

కార్పొరేషన్ ఛైర్మన్ 1971 జనవరి 2 న దరఖాస్తుదారుల సమావేశాన్ని ఏర్పాటు చేసి పథకం వివరాలను వివరిస్తారు.

కార్పొరేషన్ భవనాలను నిర్మించి యిచ్చిన తరువాత, గిల్డులోని మహిళలు ఉత్పత్తి చేసే వస్తువులను అమ్మటానికి తగిన మార్కెట్ సౌకర్యాలను కల్పిస్తుంది.

ప్రతి దరఖాస్తుదారునికి బ్యాంకు రుణాలను మంజూరు చేస్తుంది. అయితే దరఖాస్తుదారు 10 శాతం డబ్బును సమకూర్చుకోవాలనివుంది.

క్రాఫ్ట్స్‌మన్ గిల్డుకు సంబంధించినంతవరకూ 40 యూనిట్లకు అన్ని సౌకర్యాలను స్టేట్ బ్యాంకు ఏర్పాటుచేసింది. మిగతా 50 యూనిట్లకు అవసరమయ్యే సౌకర్యాలనుకల్పించటానికి ఆంధ్రాబ్యాంకు అంగీకరించింది.

1971 జనవరి మధ్యభాగంలో ఈ గిల్డు పనిని ప్రారంభిస్తుంది. [illegible] ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినట్లయితే క్రాఫ్ట్స్‌మన్ గిల్డుకు ప్రారంభోత్సవం జరపవలసిందిగా ఆమెను కోరడం జరుగుతుంది.

ఏ నోట విన్నా ఒకే మాట!
అపూర్వమైన థియేటర్!!
ఊర్వశి 70mm
అద్భుతమైన చిత్రము
మెకన్నాస్ గోల్డ్
సూపర్ పానావిజన్ 70 యం. యం
స్టీరియోఫోనిక్ సౌండ్
ప్రతి ఆట హౌస్‌ఫుల్ కలెక్షన్స్

పద్మశ్రీ ప్రొడక్షన్స్
అల్లుడే మేనల్లుడు
దర్శకత్వం సి. పుల్లయ్య బి.ఎ.
నిర్మాత వి. వెంకటేశ్వర్లు బి.ఎ.
7 వ వారం
కథ-మాటలు: భమిడిపాటి రాధాకృష్ణ సంగీతం: శంకర్

పేకాటలో బుర్ర బద్దలుకొట్టి జైల్లోపడ్డవాడు
జమిందారు మేనల్లుడుగా ఠీవిగా తేలాడు!
ఈ విచిత్ర వింత ఈ చిత్రంలో చూడండి!
ప్రభా ఫిలింస్ విడుదల
NVKR

వరిని చలమయ్య, ఒకసారి గ్రోమోర్ వాడి అదనపు రొఖ్ఖం సంపాదించి, ప్రతి పైరుకు గ్రోమోర్ వాడటం మొదలు పెట్టాడు.

ఎందుకో తెలుసా?

పోటీగా పైరు పండించడం వలన భూమిలో కరిగే పోషక పదార్థాలు తిరిగి భర్తీ చేయకపోతే దిగుబడి తగ్గుతుంది. గ్రోమోర్ ఎరువులు, అమోనియా రూపంలో అందే నత్రజని, అంతా నీటిలో కరిగే భాస్వరాన్ని, సమానంగా ఎక్కువగా [illegible] పైరుకు పూర్తి [illegible]. గ్రోమోర్ ఎరువులు వరి, చెరకు, పొగాకు, మిరప—అన్ని పైర్లకు తప్పక వాడి ఎక్కువ పండించండి.



గ్రోమోర్ ఎరువులు గుళ్ళ గుళ్ళుగా వుండటం వల్ల, చల్లడానికి, మొక్క మొక్కకు వేయడానికి, గొఱ్ఱుతో వేయడానికి వీలుగా వుంటాయి. గ్రోమోర్ 22-22-11 లోని పొటాషు కూడా నీటిలో పూర్తిగా కరుగుతుంది.

గ్రోమోర్ ఎరువులకయ్యే ప్రతి రూపాయి ఖర్చుకూ కనీసం మూడు రెట్లు లాభం వస్తుంది.

ఇకనుంచీ ఎరువు అని అడక్కండి. గ్రోమోర్ అనే అడగండి.

గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 28-28-0
గ్రోమోర్ అమోనియం ఫాస్ఫేట్ 20-20-0
గ్రోమోర్ [illegible] 22-22-11
గ్రోమోర్ యూరియా 46-0-0
కోరమాండల్ ఫర్టిలైజర్స్

[illegible] రైతుకు రొఖ్ఖం చేకూర్చుటలో పెట్టింది పేరు—
గ్రోమోర్



గ్రోమోర్ ఎరువుల వ్యాపార వివరములకు సంప్రదించండి:
ప్రధాన పంపిణీదారులు ఇ.ఐ.డి. ప్యారీ లిమిటెడ్, 66 రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్

రికార్డు కలెక్షన్లతో నడుస్తున్న
4 వ వారం
బస్తీ కిలాడీ చేతిలో చిక్కుకున్న అమాయక ప్రజలను
గూఢచారి చక్రపాణి ఎలా రక్షించాడు?
చూడండి..... శ్రీచిత్రవారి.....
బస్తీ కిలాడీలు
నిర్మాతలు.. కె. శేషయ్యసెట్టి, జి.వి. రామచంద్రరావు
దర్శకత్వం: జి.వి.ఆర్. శేషగిరిరావు
ఆంధ్ర: శ్రీకుమారస్వామి రిలీజ్
సీడెడ్: బలరామ్ పిక్చర్స్
నైజాం: శ్రీపద్మా పిక్చర్స్

ULKA-TT8-21 TL
ఉచితం!
మూత గల ప్లాస్టిక్ డబ్బా ఉచితం!
బహదూర్
ప్రతి
టీ ప్యాకెట్‌తో
ప్రతి 500 గ్రాముల తృప్తికరమైన, దట్టమైన,
స్ట్రాంగ్ బహదూర్ టీ ప్యాకెట్‌తో మీకొక కానుక:
ఒక చక్కని, ప్లాస్టిక్ డబ్బా.
అందమైన రంగుల్లో వచ్చే యీ ప్లాస్టిక్ డబ్బా,
ఎంతో చాలా ఉపయోగిస్తుంది.
ఇది వంటింట్లో మీకు ఎంతో పనికివచ్చేదే కాకుండా,
అందంగా కూడా ఉంటుంది. బహదూర్ టీ
ప్యాకెట్ కొనండి వెంటనే.
టాటా ఫిన్లే టీ
సోల్ సెల్లింగ్ ఏజంట్స్: ది టాటా ఆయిల్ మిల్స్ కం. లి.
త్వరపడండి! సప్లయి ఉన్నంతవరకూ యీ కానుక లభిస్తుంది.

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ప్రింటర్ అండ్ పబ్లిషర్: టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్: వేమువల్లి శ్రీకృష్ణ, ముద్రణ: స్వతంత్ర ఆర్టుప్రింటర్స్, విజయవాడ-4.